పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 96 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 07-7-2026 పేజీలు 12 వెల 5/-

## హమాలీల సమస్యలు పరిష్కరించడం

# మా బాధ్యత: కేటీఆర్..

**రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా**

**రైతులకు నీరు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శ**

**హమాలీల సంక్షేమానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉంటుందని హామీ**

**హైదరాబాద్, జులై 6 మీడియా టుడే**

హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని మల్లాపూర్‌లో జరిగిన 18వ హమాలీ యూనియన్ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన హమాలీ కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, హమాలీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హమాలీల కూలీ రేట్లను గణనీయంగా పెంచినట్లు గుర్తు చేశారు. గతంలో బస్తాకు రూ.8 మాత్రమే ఉండే రేటును రూ.26కు పెంచామని, ఐదేళ్లకోసారి కాకుండా రెండేళ్లకోసారి కూలీ రేట్ల సవరణ చేపట్టి హమాలీలకు న్యాయం చేశామని అన్నారు. హమాలీలకు ఆరోగ్య భద్రతతో పాటు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం తమ ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద లక్ష క్యూసెక్కుల గోదావరి నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నా ప్రభుత్వం పంపులను ప్రారంభించడం లేదని విమర్శించారు. రెండు పంపులు ప్రారంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా రైతులకు సాగునీరు అందుతుందని తాము పదేపదే కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బీఆర్ఎస్‌ను విమర్శించడంపైనే దృష్టి పెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. రైతులకు నీళ్లు ఇస్తే యూరియా ఇవ్వాలి, పంటలు పండితే మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సాగునీరు విడుదల చేయడం లేదని విమర్శించారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని, కానీ రైతుల ప్రయోజనాలను మాత్రం విస్మరించవద్దని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయం, పారిశ్రామిక రంగం, హమాలీ కార్మికులు, మిల్లు యజమానులు అందరూ సంతృప్తిగా ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరిగిందని, రైతులు అధికంగా వరి పండించడంతో హమాలీలకు కూడా ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. ప్రస్తుతం కరువు పరిస్థితుల్లో రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం వెంటనే సాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇంకా రెండేళ్లలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. హమాలీ కార్మికుల ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత తమదేనని హామీ ఇచ్చారు. ఈ కష్టకాలంలో పార్టీకి అండగా నిలుస్తున్న ప్రతి కార్యకర్తను, ప్రతి కార్మికుడిని కాపాడు



కుంటామని పేర్కొంటూ, హమాలీలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై

# సీఎం రేవంత్ కీలక ఆదేశాలు..



**హైదరాబాద్, జులై 6 మీడియా టుడే**

తెలంగాణ పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కీలక చర్యలు చేపట్టారు. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం క్యాంపస్‌లో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై వారికి కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని పర్యాటక ప్రాంతాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు ముఖ్యమంత్రి. గొల్కొండ సమీపంలోని తారామతి బారాదరిని టూరిజం ప్రాంతంగా మరింత అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుర్గం చెరువును పూర్తి స్థాయి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునికీకరించాలని ఆదేశించారు. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలన్నారు. వికారాబాద్‌లోని వీరభద్రస్వామి దేవాలయాన్ని డెవలప్ చేసి యాదాద్రి తరహాలో ఆలయానికి కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని అటవీ శాఖ భూములను పర్యాటక శాఖతో కలిసి ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో భాగ్యనగరంలో ఎకో పార్కులను తీర్చిదిద్దాలని ఆజ్ఞాపించారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలన్నారు. అర్బన్ ఫారెస్ట్ తరహాలో ఏర్పాట్లు చేయాలని, ఆ ప్రాజెక్టుల కోసం ప్రత్యేక అధికారిని నియమించి పనులను ముమ్మరం చేయాలన్నారు. పురానాపూల్ హెరిటేజ్ బ్రిడ్జిలను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని, బ్రిడ్జిలపై పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవకాశం ఉంటే ట్రాఫిక్‌ను మళ్లించి పర్యాటకులకు అవకాశం కల్పించాలన్నారు ముఖ్యమంత్రి. డిసెంబరులో నిర్వహించే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌పైనా కసరత్తు ప్రారంభించాలని, సమ్మిట్ కోసం శాఖల మధ్య సమన్వయం కోసం కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కాగా, ఈ సమీక్షా సమావేశానికి సీఎం సలహాదారు రామకృష్ణా రావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ ఎండీ గౌతమి హాజరయ్యారు.

## శ్యామా ప్రసాద్‌కు రాజ్‌నాథ్ నివాళి

**125వ జయంతి సందర్భంగా స్మరణ**

**సేవలను కొనియాడిన రక్షణ మంత్రి**

**ఆదర్శాలు స్ఫూర్తిదాయకమన్న వ్యాఖ్య**



**న్యూఢిల్లీ, జులై 6 మీడియా టుడే**

భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు. దేశ సమైక్యత, ప్రజాస్వామ్య బలోపేతం, జాతీయ సమగ్రత కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దూరదృష్టి కలిగిన రాజనీతి జ్ఞుడు, గొప్ప విద్యావేత్త, దేశ నిర్మాణానికి అంకితమైన నాయకుడని కొనియాడారు. భారతదేశ సమైక్యతను కాపాడేందుకు, ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ఆయన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. జాతీయ సమగ్రత సాధనలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన కృషి చిరస్మరణీయమని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశ ప్రయోజనాల కోసం ఆయన అవలంబించిన విలువలు, సేవా భావం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. నిర్భయ నాయకత్వం, అచంచల దేశభక్తి, నిస్వార్థ ప్రజాసేవ అనే ఆయన ఆదర్శాలు తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని రక్షణ మంత్రి పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు దేశాన్ని మరింత బలమైన, ఐక్యమైన, స్వావలంబనతో కూడిన అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దే దిశగా స్ఫూర్తినిస్తాయని రాజ్‌నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు. ఆయన వారసత్వం దేశ నిర్మాణంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని చెప్పారు. 125వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నివాళులర్పించారు. ఆయన సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# పుణెలో కొండచరియలు విరిగిపడి విషాదం

**భారీ వర్షాలతో ఒకరి మృతి.. ఇద్దరు గల్లంతు**

**ముంబై--పుణే రైళ్లకు అంతరాయం.. 16 రైళ్లు రద్దు**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక**

**పుణె, జులై 6 మీడియా టుడే**

మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు రాష్ట్ర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వర్షాల ధాటికి నదులు, వాగులు ఉప్పొంగిపొర్లుతుండగా, పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. పుణె జిల్లాలో కొండచరియలు విరిగి పడిన ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు గల్లంత వడం విషాదాన్ని నింపింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సహాయక చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేసింది. పుణె జిల్లా మావల్ తాలూకాలోని పటాన్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి సమీపంలోని ఇంటిపై పడటంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనలో ఇంట్లో ఉన్న ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్), అగ్నిమాపక సిబ్బంది, స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాలను తొలగిస్తూ గల్లంతైన వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు యుద్ధ ప్రాతిపదికన గాలింపు కొనసాగిస్తున్నాయి. భారీ వర్షాలు, బురద కారణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతున్నప్పటికీ, ఆధునిక పరికరాల సహాయంతో సహాయక సిబ్బంది నిరంతరం పనిచేస్తున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల



ప్రభావం రవాణా వ్యవస్థపై తీవ్రంగా పడింది. కర్జత్-లోనావాలా ఘాట్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో ముంబై--పుణే రైల్వే మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భద్రతా కారణాల దృష్ట్యా 16 రైళ్లను రద్దు చేయగా, మరికొన్ని రైళ్లను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. భారీ వర్షాల కారణంగా ముంబై--పుణే ఎక్స్‌ప్రెస్‌వేతో పాటు పాత ముంబై--పుణే జాతీయ రహదారిపై కూడా తాత్కాలికంగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు ప్రయాణాలు చేయవద్దని అధికారులు సూచించారు. తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరి ంచారు. వాతావరణ శాఖ రానున్న 24 నుంచి 48 గంటల పాటు మహారాష్ట్రలోని పలు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశిం చింది. ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించా లని, వర్షాల సమయంలో నదులు, వాగులు, కొండ ప్రాంతాల కు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తు నిర్వహణ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రపతికి రాయబారుల గుర్తింపు

**- ఆరు దేశాల ప్రతినిధుల భేటీ - రాష్ట్రపతి భవన్‌లో కార్యక్రమం**

**- దౌత్య బంధాలకు మరింత బలం**



**న్యూఢిల్లీ, జులై 6 మీడియా టుడే**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆరు దేశాలకు చెందిన కొత్త రాయబారులు, హైకమిషనర్ల నుంచి అధికారిక గుర్తింపు పత్రాలను స్వీకరించారు. అంతర్జాతీయ దౌత్య సంప్రదాయంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భారత్-విదేశీ దేశాల సంబంధాల బలోపేతానికి మరో ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మొజాంబిక్, నికరాగువా, సురినామ్, గాబోనీస్ రిపబ్లిక్, మంగోలియా, బహామాస్ దేశాలకు చెందిన ప్రతినిధులు రాష్ట్రపతిని మర్యాదపూర్వ కంగా కలుసుకుని తమ గుర్తింపు పత్రాలను సమర్పించారు. అనంతరం రాష్ట్రపతి వారిని అభినందిస్తూ భారత్‌తో ఆయా దేశాల సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. మొజాంబిక్ గణరాజ్య హైకమిషనర్ ఆర్మాండో పెడ్రో ముయువానే జూనియర్, నికరాగువా రాయబారి నడెస్కా ఇమారా కత్‌బర్ట్ కార్ల్సన్, సురినామ్ రాయబారి హనిషా జైరామ్ ఈ సందర్భంగా తమ గుర్తింపు పత్రాలను రాష్ట్రపతికి అందజేశారు. అలాగే గాబోనీస్ రిపబ్లిక్ హైకమిషనర్ ఔరెలియన్ మార్సెల్ మింట్సా న్గమా కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగోలియా రాయబారి ఉల్జిత్ లువ్సంజావ్, కామన్‌వెల్త్ ఆఫ్ బహామాస్ హైకమిషనర్ పీటర్ నికోలస్ సిమోనెట్ కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తమ అధికారిక గుర్తింపు పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి వారితో స్వల్పంగా ముచ్చటించి, వారి పదవీకాలానికి శుభాకాంక్షలు తెలిపారు. విదేశీ రాయబారులు లేదా హైకమిషనర్లు తమ బాధ్యతలను అధికారికంగా ప్రారంభించే ముందు ఆయా దేశాధినేతకు గుర్తింపు పత్రాలను సమర్పించడం అంతర్జాతీయ దౌత్య వ్యవస్థలో తప్పనిసరి ప్రక్రియగా పరిగణిస్తారు. ఈ ప్రక్రియ పూర్తైన అనంతరమే వారు భారత్‌లో తమ అధికారిక విధులను నిర్వహించే అవకాశం ఉంటుంది. ప్రపంచ దేశాలతో స్నేహపూర్వక, పరస్పర సహకార సంబంధాలను మరింత విస్తరించాలనే లక్ష్యంతో భారత్ ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమం వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, విద్య, సాంస్కృతిక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే అవకాశాలను పెంచుతుందని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి.

## మోహన్‌లాల్ ఏనుగు దంతాల

# కేసులో కొత్త మలుపు

**హైకోర్టు ముందుకు ఐటీ శాఖకు సమర్పించిన వివరాలు**

**నాలుగు కాదు.. 10 దంతాలు, 13 కళాఖండాలున్నట్లు వెల్లడి**

**యాజమాన్య ధ్రువీకరణ పత్రమే విచారణలో కీలక అంశం**

**కొచ్చి, జులై 6 మీడియా టుడే**

మలయాళ సూపర్ స్టార్, పద్మభూషణ్ మోహన్‌లాల్‌కు సంబంధించిన ఏనుగు దంతాల అక్రమ నిల్వ కేసు కేరళ హైకోర్టులో కొత్త మలుపు తిరిగింది. గతంలో ఆయన ఆదాయపు పన్ను శాఖకు సమర్పించిన వాలంటరీ డిస్క్లోజర్ పత్రాలు తాజాగా కోర్టు ముందుకు రావడంతో కేసులో కొత్త అంశాలు వెలుగులోకి వచ్చాయి. మోహన్‌లాల్ వద్ద కేవలం నాలుగు ఏనుగు దంతాలు మాత్రమే కాకుండా మొత్తం 10 దంతాలతో పాటు వాటితో తయారు చేసిన 13 కళాఖండాలు ఉన్నట్లు ఆ పత్రాల్లో పేర్కొన్నట్లు వెల్లడైంది. 2011 జూన్‌లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు మోహన్‌లాల్ నివాసం, కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొచ్చిలోని ఆయన నివాసంలో నాలుగు ఏనుగు దంతాలను అధికారులు గుర్తించారు. వన్యప్రాణి సంరక్షణ చట్టాల ప్రకారం అవసరమైన అనుమతులు లేకుండా ఏనుగు దంతాలను కలిగి ఉండటం నేరంగా పరిగణించడంతో కేరళ అటవీ శాఖ ఆయనపై కేసు నమోదు చేసింది. అప్పటి నుంచి ఈ కేసు న్యాయస్థానంలో విచారణలో ఉంది. తాజాగా కోర్టులో సమర్పించిన పత్రాల ప్రకారం మోహన్‌లాల్ తన వద్ద ఉన్న మొత్తం 10 ఏనుగు దంతాలు, వాటితో తయారైన 13 కళాఖండాల వివరాలను స్వచ్ఛందంగా ఆదాయపు పన్ను శాఖకు వెల్లడించినట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఆయన తరఫు న్యాయవాదులు కూడా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కేసు విచారణ మరో కీలక దశకు చేరుకుంది. మోహన్‌లాల్ తరఫు న్యాయవాదులు ఆయన ఎలాంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడలేదని వాదించారు. ప్రభుత్వం గతంలో అమలు చేసిన ప్రత్యేక ఐవరీ అమ్నెస్టీ పథకం కిందే తాము సంబంధిత వివరాలను



అధికారులకు ముందుగానే సమర్పించామని కోర్టుకు వివరించారు. అన్ని వివరాలను దాచకుండా స్వచ్ఛందంగా వెల్లడించడం వల్ల అక్రమ ఉద్దేశం లేదని పేర్కొన్నారు. అయితే ఆదాయపు పన్ను శాఖకు వివరాలు సమర్పించడం ఒక్కటే సరిపోదని, వన్యప్రాణి సంరక్షణ చట్టాల ప్రకారం ఏనుగు దంతాలను కలిగి ఉండేందుకు అవసరమైన అధికారిక యాజమాన్య ధ్రువీకరణ పత్రాన్ని మోహన్‌లాల్ సకాలంలో పొందారా లేదా అన్న అంశంపైనే ప్రస్తుతం హైకోర్టు ప్రధానంగా దృష్టి సారించింది. ఇదే కేసు తుది తీర్పులో కీలకంగా మారే అవకాశం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఈ వ్యవహారంపై కేరళ హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. ఇరు పక్షాల వాదనలు, ప్రభుత్వ రికార్డులు, చట్టపరమైన నిబంధనలను పరిశీలించిన అనంతరం కోర్టు తదుపరి నిర్ణయం వెలువరించనుంది. ఈ కేసు సినీ వర్గాల్లోనే కాకుండా వన్యప్రాణి సంరక్షణ చట్టాల అమలుపైనా విస్తృత చర్చకు దారితీస్తోంది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంచిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , జూలై 06 :**
కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆయన స్వయంగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచేందుకే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గన్నేరువరం మండలానికి 26వ విడతలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు రూ. 18,66,500 మంజూరుకాగా, లబ్ధిదారులకు ఇప్పుడు చెక్కుల రూపంలో అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి వైద్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ ఇప్ప నరేందర్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్, మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, జె. మన్మోహన్ రావు, మాతంగి అనిల్, చింతల శ్రీధర్ రెడ్డి, రాజేశ్వరి, న్యాత జీవన్, మాదరి శ్రీనివాస్, మార్కం మల్లేశ్, మల్ రెడ్డి, తిరుపతి, సంగు వేణు, డి. మల్లేశం, సంతోష్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

**మాదాపూర్ లో రేషన్ షాప్ ప్రారంభం**
గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చౌక ధరల దుకాణాన్ని సోమవారం మానకొండూర్ శాసనసభ్యుడు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించిన అనంతరం లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందుకే కొత్త రేషన్ షాపులను మంజూరు చేసి గ్రామాల్లోనే సరుకులు అందేలా చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. రేషన్ షాపుల ద్వారా అందించే నిత్యవస సరకుల తూకంలో మోసం చేస్తే, సరుకులు పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇప్ప నరేందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్, మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మన్మోహన్ రావు, అలువాల కోటి, మాతంగి అనిల్, రాజేశ్వరి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 68**
**జగిత్యాల మీడియా టుడే- జూలై 6**
ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపైసానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 68 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇదివరకు ప్రజావాణిలో వచ్చిన 197 పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని లేని యెడల సంబంధిత జిల్లా అధికారి బాధ్యునిగా చేస్తూ మెమో జారీ చేయబడునని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ



అధికారి ప్రసాద్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన చికిత్సలో ఫ్లూయిడ్ మెకానిక్స్

**గీతంలో నిర్వహించిన నైపుణ్యోపన్యాసంలో విశదీకరించిన ఎన్ఐటీ ప్రొఫెసర్ ధర్మేంద్ర త్రిపాఠి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 6 :**
బయో మెడికల్ పరిశోధనలో మెకానికల్ ఇంజనీరింగ్ కీలక భూమిక పోషిస్తోందని, అలాగే అధునాతన చికిత్సా విధానాలను అభివృద్ధి చేయడానికి ఫ్లూయిడ్ మెకానిక్స్ ఇతోధికంగా దోహదపడుతోందని ఎన్ఐటీ-ఉత్తరాఖండ్ ప్రొఫెసర్ ధర్మంద్ర త్రిపాఠి అన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'జీవ వ్యవస్థలలో ద్రవ గతిశీలత విశ్లేషణ' అనే అంశంపై సోమవారం ఆయన నైపుణ్యోపన్యాసం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. తన ఉపన్యాసంలో ప్రొఫెసర్ త్రిపాఠి ద్రవ యంత్రశాస్త్రం, జీవ వ్యవస్థలలో దాని వినియోగంపై సమగ్రమైన అవలోకనాన్ని అందించారు. ద్రవ యంత్రశాస్త్రం యొక్క ప్రాథమిక అంశాలైన ద్రవ స్థిరస్థితి, గతిశాస్త్రం, లామినార్, టర్బులెంట్ ప్రవాహాలు, అంతర్గత ప్రవాహాలు, బహుళ దశల ప్రవాహాలు, స్థిరత్వ సమస్యలు, ద్రవ గతిశాస్త్రంలో ఉపయోగించే సంఖ్యాత్మక, గణన పద్ధతులను ఆయన వివరించారు. ఈ సమావేశంలో ద్రవాలు, ప్రవాహాల వర్గీకరణ, నాన్-న్యూటోనియన్ ద్రవాలు, రియోలాజికల్ ద్రవ నమూనాలు, నానోఫ్లూయిడ్స్, హైబ్రిడ్ నానోఫ్లూయిడ్స్, పరిమాణ విశ్లేషణ, ద్రవ్యరాశి, ద్రవ్యవేగం, శక్తి యొక్క ప్రాథమిక నిత్యత్వ నియమాల గురించి కూడా ఆయన చర్చించారు. జీవ వ్యవస్థలలోని సంక్లిష్ట శారీరక ప్రవాహాలను నమూనా చేయడానికి ఈ భావనలను ఎలా వినియోగిస్తారో ఆయన విశదీకరించారు. ప్రసరణ, శ్వాసకోశ, జీర్ణ, మూత్ర, పునరుత్పత్తి వ్యవస్థల పనితీరును అర్థం చేసుకోవడంలో ద్రవ గతిశాస్త్రం యొక్క ప్రాముఖ్యతను ప్రొఫెసర్ త్రిపాఠి వివరించారు. కణిత ప్రేరిత అవరోధాల సమక్షంలో శారీరక ప్రవాహాలను విశ్లేషించడానికి ఉపయోగించే గణిత నమూనాల గురించి ఆయన విపులంగా తెలియజేశారు. అలాగే కణితి వృద్ధి, ప్రసరించే కణితి కణాలు, మెటాస్టాసిస్, క్యాన్సర్ చికిత్సలో ద్రవ యాంత్రిక శాస్త్రం యొక్క పాత్రను చర్చించారు. పెరిస్టాల్టిక్ పంపింగ్, ట్యూమర్ మోడలింగ్, స్ట్రీమ్ లైన్ విశ్లేషణ, నియంత్రణ సమీకరణాలు, జీవ ప్రవాహ ప్రవర్తనను అధ్యయనం చేయడానికి ఉపయోగించే విశ్లేషణాత్మక పద్ధతుల వంటి భావనలను కూడా పరిచయం చేశారు. బయోమెడికల్ పరిశోధనలో మెకానికల్ ఇంజనీరింగ్ యొక్క అంతర్విభాగ అనువర్తనాలపై ఈ ఉపన్యాసం విలువైన అంతర్దృష్టులను అందించింది. అలాగే వ్యాధి యంత్రాంగాలను అర్థం చేసుకోవడానికి, అధునాతన చికిత్సా విధానాలను అభివృద్ధి చేయడానికి ద్రవ గతిశాస్త్రం ఎలా దోహదపడుతుందో విడమరచి చెప్పింది. ఈ కార్యక్రమాన్ని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులు ప్రొఫెసర్ పి. శ్రీనివాస్, ప్రొఫెసర్ చిన్మయ ప్రసాద్ సమన్వయం చేశారు. ఆ విభాగాధిపతి డాక్టర్ జయప్రకాష్ శ్రీవాస్తవ, ప్రొఫెసర్ కె. మారుతి ప్రసాద్, ప్రొఫెసర్ ఎన్. వంశీకృష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థుల సమక్షంలో అతిథిని సత్కరించారు.

# దేశభక్తి నినాదం కాదు త్యాగంలోనే కన్పిస్తోంది

**శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణమే ఇందుకు నిదర్శనం! - కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , జూలై 06 :**
బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ త్యాగం దేశభక్తుల హృదయాల్లో శాశ్వతం అని కొంతమంది పదవుల కోసం రాజకీయాలు చేస్తారని , రాజకీయాలను దేశసేవకు సాధనంగా చేసుకున్న మహనీయుడు ముఖర్జీ అన్నారు. శ్యామ్ ప్రసాద్ ఆశయాలను తూ.చ తప్పక అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా ముఖర్జీ ఆకాంక్షలేదళారీ వ్యవస్థ లేకుండా లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న మోదీ సర్కార్ అని శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఘన నివాళులు అర్పించారు. దేశం కోసం మాట్లాడినవారు ఎందరో ఉన్నారు. దేశం కోసం ప్రాణం ఇచ్చినవారు చాలా కొద్దిమంది ఉంటారు. అందులో శ్యామా ప్రసాద్ ముఖర్జీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. దేశం కోసం బలిదానం చేసిన మహనీయుల త్యాగాన్ని మరచిపోయిన జాతి తన భవిష్యత్తును కూడా కోల్పోతుందనే విషయాన్ని గుర్తు చేశారు. శ్యామా ప్రసాద్ ఆశయాలను, ఆకాంక్షలను నరేంద్రమోదీ ఆధ్వర్యంలో నితిన్ నబిన్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ తూ.చ తప్పకుండా అమలు చేస్తోందని తెలిపారు. భారత్ కు అణ్వస్త్రాలను సమకూర్చడం, 370 ఆర్టికల్ ను రద్దు చేసి కాశ్మీర్ ను భారత్ లో అంతర్భాగం చేయడంతోపాటు మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి పథకాల అమలుతో స్వయం సమృద్ధి దేశంగా భారత్ ను తీర్చిదిద్దుతుండటమే ఇందుకు నిదర్శమని పేర్కొన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



ప్రభుత్వ ఫలాలను నేరుగా లబ్దిదారులకు అందిస్తున్న ప్రభుత్వం కూడా నరేంద్రమోదీదే. శ్యామా ప్రసాద్ ఆశయాలు, ఆకాంక్షలను అమలు చేయడమే ఆయనకు అందించే ఘనమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు.

# ఎల్ఓసి చెక్కును అందజేసిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

**నాగార్జునసాగర్ నియోజకవర్గం నల్లగొండ జిల్లా**
**మీడియా టుడే రిపోర్టర్**
నందికొండ మున్సిపాలిటి హిల్ కాలనీ ఐదో వార్డ్ కి చెందినషేక్ షరీఫ్ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతు చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటున్న విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్సీ గారి దృష్టికి తీసుకురావడంతో వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రెండు లక్షల ఇరవై వేల రూపాయల ఎల్ ఓ సి చెక్కును మంజూరు చేయించటం జరిగింది. ఈ ఎల్.ఓ.సి చెక్కును ఆదివారం రోజున నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ఐదో వార్డ్ లో లబ్ధిదారుడు షేక్ షరీఫ్ నివాసానికి, పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి వెళ్లి పార్టీ నాయకుల సమక్షంలో ఎల్.ఓ.సి చెక్కును అందజేసిననల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గారుఈ కార్యక్రమంలో 8వ వార్డ్ కౌన్సిలర్ నకిరేకంటి రమణమ్మ సైదులు, మాజీ బి.ఆర్.యస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రమేష్ జీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆదాసు



విక్రమ్, మహ్మద్ మక్సుద్, మేరావత్ ముని (ఆస్ట్రేలియా), చంద్రమౌళి, కోడా విజయ్, బత్తుల శేఖర్ బాబు, మహమ్మద్ ఘనీ, మహిళ నాయకురాలు మందా శాంత, కోట్ల సైదులు, ముడావత్ లక్ష్మణ్ నాయక్, రఫీ, శేఖరా చారి, ఆస్గర్, నజీర్, శివ, బంటు పవన్, పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీ యూత్ ఆధ్వర్యంలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు సీలింగ్ ఫ్యాన్ల అందజేత

**- బోడుప్పల్ హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో సేవా కార్యక్రమం**

**- ప్రధానోపాధ్యాయుల విజ్ఞప్తికి స్పందించిన పీఆర్సీ యూత్ సభ్యులు**





**ఉప్పల్, జూలై 6 (మీడియా టుడే ప్రతినిధి):**
బోడుప్పల్ పెంటారెడ్డి కాలనీలోని హరిజ నవాడ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ప్రారంభమైన ప్రీ-ప్రైమరీ తరగతి విద్యార్థుల సౌకర్యార్థం పీఆర్సీ యూత్ ఆధ్వర్యంలో సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి పద్మశ్రీ విజ్ఞప్తి మేరకు స్పందించిన పీఆర్సీ యూత్ సభ్యులు సీలింగ్ ఫ్యాన్లను కొనుగోలు చేసి పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పీఆర్సీ యూత్ సభ్యులు కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి పద్మశ్రీ వారి సేవాభావాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్సీ యూత్ సభ్యులు మధుసురేంద్ర నాయుడు, రామకృష్ణ రాజు, ముత్యమాచారి, సంపత్ రెడ్డి, లింగయ్య, నవీన్, అజయ్, గిరి, రూపేష్, జీవన్, అరుణ్‌తో పాటు ఉపాధ్యాయులు అంజనీ దేవి, సుజాత పాల్గొన్నారు.

# ఆదిత్య నగర్ ఫేస్ 3లో 20 లక్షల 70 వేల రూపాయలతో సాంక్షన్

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 06 న్యూస్,**



GHMC బడంగ్పేట్ సర్కిల్ పరిధిలోని నాదర్గుల్ 57వ డివిజన్ గుర్రం గూడా ఆదిత్య నగర్ ఫేస్ 3లో 20 లక్షల 70 వేల రూపాయలతో సాంక్షన్ అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పందుల వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ మహిళలు శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పనులను కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో మంజూరు కావడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో కుంటుపడిన అభివృద్ధి పనులకు మోక్షం కలిగిందన్నారు. త్వరలోనే సిసి రోడ్లు, వీది దీపాల ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గుర్రం లక్ష్మీనరసమ్మ, గుర్రం విజ్ఞారెడ్డి, గడ్డం లింగారెడ్డి, ఆదిత్య నగర్ ఫేస్ 3 అధ్యక్షుడు నారోజు యాదగిరి చారి, ప్రవీణ్ చారి, నరేష్ గౌడ్, జనరల్ సెక్రెటరీ ఈదయ్య, మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు హేము నాయక్, పురషోతం, బీమా నాయక్, కాశీ రామ్ నాయక్, లచ్చిరాం, కుమార్, జగన్, మణిరం, పాండు, అంజి, రమేష్, జబ్బ రానా, కొండల్, కాలనీ మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50 శాతం రాయితీ కల్పించాలి

**-అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన టీ జె ఏ అధ్యక్షుడు ఎండీ షానూర్**

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి**
**జూలై 6**



తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు కు కలిసి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు 50 శాతం రాయితీ కల్పించాలని వినతి పత్రం అందజేశారు. దానికి వారు సానుకూలంగా స్పందించి రాయితీ కల్పించే విధంగా కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అల్మాస్ గూడ, నాదర్గుల్ డివిజన్ 57, రామిడి కళావతి నగర్ కాలనీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి గారి ఆధ్వర్యంలో




**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 6 న్యూస్**
ఈరోజు రామిడి కళావతి నగర్ కాలనీలో రోడ్ నంబర్ 2 లో డ్రైనేజీసమ స్యపైబ డంగ్పేట్ డిప్యూటీ కమిషనర్ గారిని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ వాస్తవ్యులు గోవిందరాజు, సునీల్ బాబు, సాయి విజయ్ భాస్కర్ రెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొనడం జరిగింది

# విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 6 :**



మన ఊరు మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ ఎస్పై యాసిర్ అరఫాత్ ఆర్మూర్ లోని డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం కాంటాక్ట్ చేయడం జరిగింది. ఇస్సపల్లి గ్రామంలోని జెడ్ పి హెచ్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాలు సైబర్ నేరాలు, కార్యక్రమాలపై సి సి కెమెరాల పై, షీ టీం అవగాహన సదస్సు నిర్వహించినారు. అనంతరం పోలీస్ అధికారిలు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు, ఆన్లైన్ గేమ్లకు, బానిస కావద్ద ని తల్లిదండ్రుల మాట విని చదువులో దృష్టి పెట్టి ఉన్నత స్థాయిలో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ రాజ గంగారం, షి టీం విగ్నేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి

## జిల్లా పోలీసులకు రెయిన్ కోట్స్ పంపిణీ

**. ఎస్పీ మహేష్ బి.గితే**



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 06

జిల్లా పోలీసు సిబ్బందికి మంజూరైన రెయిన్ కోట్స్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్ సోమవారం రోజున పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....వర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండాఉండేలా, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని హైదరాబాదులోని డీజీపీ కార్యాలయం నుండి మంజూరు అయిన రెయిన్ కోట్స్‌ను పోలీస్ సిబ్బందికి అందజేయడం జరిగింది.పోలీసు సిబ్బంది సంక్షేమన్ని దృష్టిలో ఉంచుకొని విధి నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 6:**



యాదాద్రి భువనగిరి జిల్లా పివి నగర్ పట్టణ కేంద్రంలో భారత మాజీ ఉప ప్రధాని,గొప్ప సంఘ సంస్కర్త,అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పసర్పంచ్ గోలీ నర్సింహ రెడ్డి వార్డు సభ్యులు సోమ శివకుమార్,నెల్లుట్ల శ్రీశైలం,బుర్రి సుదర్శన్, ఆకుల రవీందర్, కాసుల మహేశ్ గౌడ్, పాశం మహిపాల్, సోమారం శంకర్ మండల అధ్యక్షులు పొట్ట వెంకటేష్, సుధాకర్,మధు,వెంకటేష్, అమరేందర్, యాదగిరి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులతో పరిశుభ్రం చేపిస్తున్న మున్సిపల్ చైర్మన్

**హాలియా టౌన్ నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్**




రోజువారి పారిశుద్ధ్య పర్యవేక్షణ లో కార్యక్రమాలలో భాగంగా హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రా రెడ్డి గారు. పర్యవేక్షణ చేసి హాలియాలోనీ మెయిన్ రోడ్డు వెంట ఉన్న చెత్తాచెదారం ను శానిటేషన్ సిబ్బందితో పరిసరాలను పరిశుభ్రం చేయించడం జరిగింది. అదేవిధంగా హాలియా మున్సిపాలిటీలోని వ్యాపారస్తులు రోడ్డుపై చెత్త వేయరాదు ప్రతిరోజు సాయంత్రం మున్సిపల్ ట్రాక్టర్ వస్తుంది అందులో వేయండి. రోడ్డుపై చెత్త వేసిన వారికి జరిమానా విధించబడును అని తెలియజేశారు. కాబట్టి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని తెలియజేశారు.

# 6 గ్యారంటీలను మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం

## ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ )**
**జూలై 6 న్యూస్,**





ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు అయినా గ్రామపంచాయతీలకు ఒక్క రూపాయి నిధులు అందలేదు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు అభివృద్ధి పనులు చేయలేని పరిస్థితి.మూడు సంవత్సరాలు గడిచినా కొత్త పెన్షన్లపై స్పష్టత లేదు. అర్హులైన వేలాది మంది ఎదురు చూస్తూనే ఉన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక ఉన్నత విద్య ఇబ్బందుల్లో పడింది. ఫీజులు చెల్లించలేక తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.?? బడంగ్‌పేట్ జల్పల్లి సర్కిల్‌లో పారిశుద్ధ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కాలనీల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు.అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్న అర్జీలు అర్జీలు గాని మిగిలిపోతున్నాయి కానీ అభివృద్ధి మాత్రం కాన రావట్లేదు ప్రజలకు హామీలు కాదు... అమలు కావాలి! అభివృద్ధి మాటల్లో కాదు... చేతల్లో కనిపించాలి! ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం మీ గొంతుకగా నిలుస్తాం. మీ సేవలో... సిల్వేరి సాంబశివ బాలాపూర్ 62వ డివిజన్ భారత రాష్ట్ర సమితి (BRS)

# సింగరేణిని గత పదేళ్లు బీఆర్ఎస్ దోచుకుంటే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోంది

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు 52 వేల కోట్ల రూపాయల బకాయిలు**

**1600 కోట్ల రూపాయల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయం**

**కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ని కలిసిన తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ ప్రతినిధుల బృందం**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 06:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు 52 వేల కోట్ల రూపాయల బకాయిలు ఉండటం మరియు 1600 కోట్ల రూపాయల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమవడంతో పాటు వేల కోట్ల బకాయిలు చెల్లించకపోవడం వల్ల కార్మికులకు కనీస వసతులు నోచుకోక ఇబ్బందులు పడుతున్నారు అని సింగరేణిని గత పదేళ్లు బీఆర్ఎస్ దోచుకుంటే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోంది అని సింగరేణి సంస్థ సంస్థను ఆర్థిక నష్టాలు తీర్చడానికి తాడిచర్ల కోల్ బ్లాక్- ×× ను సింగరేణి సంస్థకు కేటాయించాలని బీజేపీ ప్రతినిధుల బృందం కేంద్ర కేంద్ర బొగ్గుల గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈరోజు మంత్రి జి.కిషన్ రెడ్డి ని కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి వాసుదేవ్, శ్రీధర్ రెడ్డి, 6 జిల్లాల బీజేపీ అధ్యక్షులు, మీూా గా పోటీ చేసిన బీజేపీ అభ్యర్థులు ఉన్నారు.

# వైభవంగా శ్రీ పోచమ్మ తల్లి గుడిలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం




**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 6 :** బీరంగూడలోని లక్ష్మీసాయి మిడోస్ కాలనీలో వెలసిన శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయంలో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ పుణ్యకార్యానికి అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శశిధర్ రెడ్డి సతీమణి లావణ్య లు అన్నదాన కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించి, విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద సేవను అందించారు. ఈ పవిత్ర మహోత్సవంలో భాగస్వాములు కావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే శివాలయం చైర్మన్ సుధాకర్, ప్రముఖ నాయకులు దండు రమేష్, మహేష్ , మున్న తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు మల్లేష్, ఆలయ కమిటీ సభ్యులు, అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు, ముఖ్య అతిథులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన శశిధర్ రెడ్డి దంపతులు, రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించాలని శ్రీ పోచమ్మ అమ్మవారిని ప్రార్థించారు. ఈ మహోత్సవాన్ని విజయవంతం చేసిన ఆలయ కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు, భక్తులకు, అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, శ్రీ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నామన్నారు.

## ప్రజల కష్టాలే తన కష్టాలుగా నిరంతరం జనంలో ఉంటూ

# విద్యార్థినికి అండగా నిలిచిన నాయకుడు భూక్య జంపన్న





**ములుగు జిల్లా ఏటూరునాగారం, జూలై06(మీడియా టుడే)**

రాజకీయాలు అంటే కేవలం పదవులు, ప్రచారాలు కాదని.. ప్రజల కష్టాల్లో తోడుగా నిలబడటమేనని నిరూపిస్తున్నారు బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న. నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా, ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందు వరుసలో నిలబడుతూ ప్రజల మనుగడకు భరోసాగా మారుతున్నారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రజలతో మమేకమవుతూ వారి ఇబ్బందులను తెలుసుకుని తక్షణ పరిష్కారాలు చూపడంలో జంపన్న ముందంజలో ఉన్నారు.చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డుకావొద్దని ముందడుగు:సాధారణంగా నాయకులు ఎన్నికల సమయంలోనే కనిపిస్తారనే విమర్శలను పటాపంచలు చేస్తూ, భూక్య జంపన్న నిత్యం ప్రజల మధ్యే గడుపుతున్నారు. ఇందులో భాగంగానే, ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన అంబటి శ్రీనిధి అనే ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆర్థిక ఇబ్బందుల కారణంగా నోట్‌బుక్స్ కొనుగోలు చేయలేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. "ఏ విద్యార్థి కూడా డబ్బులేక చదువుకు దూరం కాకూడదు" అనే దృఢ సంకల్పంతో జంపన్న దీనిపై తక్షణమే స్పందించారు. విద్యార్థిని చదువుకు ఎలాంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో, ఈరోజు తన మిత్ర బృందాన్ని నేరుగా ఆమె ఇంటికి పంపించి, చదువుకు అవసరమైన నోట్‌బుక్స్‌ను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు .ప్రజల మనుగడ కోసం నిరంతర పోరాటం:ముఖ్యంగా పేద విద్యార్థుల చదువులకు ఆసరాగా నిలవడం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం అందించడం, యువతకు ఉపాధి అవకాశాల కోసం మార్గదర్శకత్వం చేయడం వంటి సామాజిక కార్యక్రమాలతో ఆయన ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలనే సంకల్పంతో జంపన్న అడుగులు వేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని మౌలిక వసతుల కొరత, ప్రజల జీవనోపాధి సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, తన సొంత ఖర్చులతో సైతం అనేకమందికి తక్షణ ఆర్థిక సాయం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.జన హృదయ నేతగా గుర్తింపు:సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న సామాన్యుడికి నేనున్నాననే నమ్మకాన్ని ఇస్తున్న భూక్య జంపన్నపై స్థానిక ప్రజల నుండి విశేషమైన ఆదరణ లభిస్తోంది. "అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పాటుపడే గుణమే జంపన్నను ఒక నిజమైన ప్రజా నాయకుడిగా నిలబెట్టింది" అని స్థానికులు కొనియాడుతున్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల మనుగడ కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం తన సేవా యజ్ఞాన్ని ఇలాగే కొనసాగిస్తానని భూక్య జంపన్న స్పష్టం చేస్తున్నారు

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా ప్రగతికి కార్యాచరణ వేగవంతం - యూరియా సరఫరా పై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి**

**అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలి - మేడారం మాస్టర్ ప్లాన్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**ములుగు జిల్లా జూలై06(మీడియా టుడే)**

మేడారం ఆలయ అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో కొనసాగుతున్న పెండింగ్ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావుతో కలిసి మేడారం ఆలయ అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, ఐడీఓసీ పనుల పురోగతి, రామచంద్రపురం భూసర్వే, పైలాన్ నిర్మాణం, వర్షాల పరిస్థితి, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన సన్నాహక చర్యలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ శాఖ ద్వారా సుమారు రూ.6,000 కోట్ల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ములుగు జిల్లాలో పర్యటించే సందర్భంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. జాతీయ రహదారి పక్కన గట్టమ్మ దేవాలయం సమీపంలో పంచాయతీరాజ్ రోడ్డు పనులకు భూమిపూజ, నూతన కలెక్టరేట్, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, కేంద్రీయ విద్యాలయం, పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్, కరకట్టల నిర్మాణం తదితర కీలక అభివృద్ధి పనుల ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలను ఒకే శిలాఫలకంపై పొందుపరిచి, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.మేడారం సమ్మక్క--సారలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఆలయ పరిసరాల్లో భూసేకరణ, రహదారుల విస్తరణ, క్యూ లైన్ల పునర్వ్యవస్థీకరణ, అతిథి గృహం, ఆసుపత్రి, కాటేజీలు, పార్కింగ్, పారిశుద్ధ్య సదుపాయాలు, జంపన్న వాగు పరిసరాల అభివృద్ధి తదితర అంశాలతో సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. ప్రకృతి అందాలను పరిరక్షిస్తూ పర్యాటక అభివృద్ధికి అనుగుణంగా పనులు చేపట్టాలని, గట్టమ్మ దేవాలయం, పంచాయతీరాజ్ పైలాన్, ట్రైబల్ యూనివర్సిటీ, కలెక్టరేట్ తదితర ప్రాంతాలను అనుసంధానిస్తూ ములుగు జిల్లాను ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధి పనుల్లో పూజారులు, స్థానిక ప్రజలు, అధికారులు పరస్పర సహకారంతో ముందుకు రావాలని కోరారు.యుద్ధ ప్రాతిపదికన జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రామచంద్రపురం పరిధిలోని 10,600 ఎకరాల భూముల రీసర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్, రామప్ప--లక్నవరం పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు చేపట్టాలని, రైతులకు యూరియా కొరత లేకుండా తగిన నిల్వలు, సరఫరా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, పట్వారిపల్లె, సర్వాపురం గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు సర్వేయర్ల ప్రత్యేక బృందాలను సిద్ధం చేయాలని సూచించారు. వర్షాకాలంలో తాగునీరు కలుషితం కాకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, అటవీశాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలను అందుబాటులో ఉంచి విస్తృతంగా మొక్కల నాటకం చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ముందుగా మేడారం ఆలయానికి సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, రైతుబంధు, ఉద్యోగుల జీతాల చెల్లింపులు పూర్తయిన




వెంటనే పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేసే చర్యలు చేపడతామని పేర్కొన్నారు.వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల అవకాశాలను ముందుగానే అంచనా వేసి లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకల పరిసర గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి సరఫరాలో కలుషితం కాకుండా పైప్‌లైన్ లీకేజీలను వెంటనే సరిచేయాలని, నీటి నిల్వ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వాగులు, వంకలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో గర్భిణీలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిని అవసరమైతే ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని వైద్యశాఖ అధికా రులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా పరిపాలన, పోలీసు, ఎండోమెంట్స్, పారిశుద్ధ్య, వైద్య, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

**నడిగూడెం, జూలై 06(మీడియా టుడే)-:** ఈరోజు నడిగూడెం మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఎంఎస్ఎఫ్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ మాదిగ అధ్యక్షతన కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ యం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా .కత్తి వెంకటేశ్వర్లు



మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి అన్నారు. ఈ దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తర్వాత బడుగు బలహీన వర్గాలకు నిమ్న వర్గాలకు, అనగారిన వర్గాలకు అండగా నిలిచి భారత దేశంలోనే దళిత మాజీ ఉప ప్రధానిగా మంచి పేరును సంపాదించిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ . ఎస్సై అజయ్ కుమార్ గురుకుల వైస్ ప్రిన్సిపల్ విజయశ్రీ యం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఏపూరి పర్వతాలు గంటెపంగు నాగరాజు . మరియు దళిత బహుజన సంఘాల నాయకులు దున్న సుధాకర్. పాతకోట్ల శ్రీను. దున్న నాగరాజు. నాగవరపు రాము. గుండు శ్రీను. దినేష్. సందీప్. ఎమ్మార్పీఎస్ నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వంశీ మాదిగ. అమృత్ తదితరులు పాల్గొనడం జరిగింది

మీడియా టుడే
మంగళవారం, జూలై 7 2026

# అంగన్వాడీ టీచర్స్‌కు బిఎల్‌వో డ్యూటీ రద్దు చేయాలి

## లేదా 30000 రూపాయల పారితోషికం ఇవ్వాలి- సిఐటియు కార్యదర్శి మల్లేశం



మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 6

SIR కొనసాగినన్ని రోజులు అంగన్వాడీ పనుల నుండి మినహాయింపు ఇవ్వాలి. అంగన్వాడీ టీచర్స్ కు బి ఎల్ వో డ్యూటీ రద్దు చేయాలని,లేనిచో ాx= పనిలో ప్రత్యేకంగా రూపాయల 30000 పరిస్థోషికం ఇవ్వాలని సీఐటీయూ మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం డిమాండ్ చేసారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా మెదక్ జిల్లా ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు.అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి, అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ.మల్లేశం మాట్లాడుతూ ఇటీవల కాలంలో అంగన్వాడీ టీచర్స్ కు పనిభారం పెరిగిందన్నారు, ఈ పని భారం ఒక వైపు కాగా సర్ విధులు మరింత భారంగా మారిందని అన్నారు.తప్పనిసరి సర్ విధులు నిర్వహించాల్సి వస్తే, సర్ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అంగన్వాడీ రోజువారి విధుల నుండి తప్పించి ఆయా ల చేత టి. హెచ్.ఆర్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.సర్ ఆన్ లైన్ ఎంట్రీ కి గ్రామానికి కంప్యూటర్ ఆపరేట్ ను నియమించాలని, ఆదివారం,పండగ రోజుల్లో సెలవు ఇవ్వాలని, ఓటర్ గుర్తింపు కార్డులో వచ్చే సమస్యలన్నింటికీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, అధికారులు, ప్రజాప్రతినిధుల వేదింపులు ఆపాలని డిమాండ్ చేసారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రమాకరంగా ఉన్న ప్రీ ప్రైమరీ కేంద్రాల అమలు ఆపాలని డిమాండ్ చేసారు. బి ఎల్ ఓ విధులు అంగన్వాడీ లకు అందనపు బారమని, ఐ.సి.డి.ఎస్ అధికారుల ద్వారా ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. బి ఎల్ ఓ వీధుల డబ్బులు ఎన్ని చెల్లిస్తున్నారు అనేది రెవెన్యూ అధికారులు లెక్క కూడా చెప్పడం లేదని దుయ్యబట్టారు. అంగన్వాడీ ల తో అనేక అదనపు పనులు చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి వారి సమస్యలు పరిష్కరించడంలో , వేతనాలు పెంచడంలో ఉండటం లేదన్నారు.కావున అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను తీక్షణమే పరిష్కరించాలని ఏ.మల్లేశం డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యూ జిల్లా సహాయ కార్యదర్శి జె.సంతోష్, ఎన్.పి.ఆర్.డి జిల్లా నాయకురాలు వై.దుర్గా పాల్గొన్నారు.

## పటాన్‌చెరు ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులకు

# ఎంకేవై ఫౌండేషన్ ద్వారా రూ.1,50,000 లక్షల నగదు ప్రోత్సాహకం

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 6 :** పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తన సొంత నిధులతో ఎం కే వై ఫౌండేషన్ పటాన్‌చెరు ద్వారా ప్రతి విద్యార్థికి రూ.5,000 (ఐదు వేల రూపాయలు) చొప్పున మొత్తం రూ.విద్యార్థులకు 1,50,000 (ఒక లక్షా యాభై వేల రూపాయలు) నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 21 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9 మంది సభ్యులు, మొత్తం 30 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎం కే వై ఫౌండేషన్ ద్వారా మెట్టు కుమార్ యాదవ్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమం అభినందనీయమన్నారు. ఇలాంటి ప్రోత్సాహకాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించ చడంతోపాటు ఉన్నత లక్ష్యాలను చేరుకోవ డానికి దోహదపడతాయన్నారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం నుంచి పదో తరగతిలో 550 మార్కులకు పైగా సాధించిన ప్రతి విద్యార్థికి ఈ సందర్భంగా హామీ




ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ స్కూల్ అక్రమాలపై విచారణ జరపాలి

## -ప్రజావాణిలో కలెక్టర్ ఇలా త్రిపాటికి ఫిర్యాదు - తెలంగాణ విద్యార్థి పరిషత్ డిమాండ్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 6 :** నిజామాబాద్ సుభాష్ నగర్ లోని విజ్ఞాన్ స్కూల్‌లో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి తెలంగాణ విద్యార్థి పరిషత్ తెలంగాణ విద్యార్థి పరిషత్ టి.జి.వి.పి ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి, అలాగే జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జెడ్పి సి.ఈ.ఓ కి బెస్ట్ పథకం కింద నిర్వహిస్తున్న విజ్ఞాన్ స్కూల్‌లో జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ టౌన్ ప్రెసిడెంట్ సుంకోజి అఖిల్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని చెప్పి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వం ఉచితంగా అందించాల్సిన షూస్, పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రికి కూడా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే విద్యార్థులు ఉపయోగిం చాల్సిన నోట్‌బుక్స్‌ను స్కూల్ యాజమాన్యమే అధిక ధరలకు విక్రయిస్తూ, వాటికి ఎలాంటి రసీదులు ఇవ్వకుండా విక్రయిస్తున్నారని, వాటినే తప్పనిసరిగా కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ అంశాలపై సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు జరిగినట్లు తేలితే సంబంధిత యాజమాన్యంపై చట్టపరమైన, శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులపై ఎలాంటి అదనపు ఆర్థిక భారం పడకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హేమంత్ అంకుష్, రోహన్ తదితరులు పాల్గొనారు

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించి ఫిర్యాదు దారునికి సమాచార ఇవ్వాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎన్ భీమ్య నాయక్ ఆదేశించారు

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి జూలై 6**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగ అదనపు కలెక్టర్ అధికారు లకు సూచనలు ఇస్తూ, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి అట్టి సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదు దారునికి పంపించటమే కాకుండా ఆన్లైన్ లో పెట్టాలని ఆదేశించారు. ఒకవేళ ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలో లేనిది అయితే సంబంధిత శాఖకు లేఖ రాస్తూ పంపించాలని తెలియజేశారు. పరిష్కరించలేని అంశం ఏదైనా ఉంటే పై అధికారులకు పంపించడం లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కారం చేయలేమో ఫిర్యాదు దారునికి తెలియజేయాలి తప్ప తమ వద్ద పెండింగ్ లో పెట్టుకోవద్దని సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను సైతం సత్వరం పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 44 దరఖాస్తులు వచ్చాయి. ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి



కార్యక్రమానికి 11 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో జెడ్పి సీఈవో యాదయ్య, శిక్షణ ఉప కలెక్టర్లు మేదం శ్రావ్య, రజనీకాంత్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి కంఠారెడ్డి. తిరుపతి రెడ్డి ఆర్థిక సహాయం



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 6**

పాపన్నపేట మండలం పొడిచన్‌పల్లి గ్రామానికి చెందిన జిన్నా శ్రీనివాస్ అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి బాధిత కుటుంబానికి స్థానిక నాయకుల ద్వారా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిన్నా శ్రీనివాస్ మృతి చెందడం పట్ల కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.ఆర్థిక సహాయం అందజేసిన కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, వినయ్ దేవదాస్, గోపాల్, యాదగౌడ్, నవీన్ తదితర స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు. పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్ల నుండి తీసుకొని ఆన్లైన్ లో నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆర్డీఓ సుబ్రమణ్యం బి.ఎల్.ఓ లను ఆదేశించారు. ఓటర్ల నుండి పూరించిన ఫారాలను ఇంటింటికి తిరిగి తీసుకోవాలని, ఫారం నింపడం తెలియని ఓటర్లకు బూత్ లెవల్ ఆఫీసర్లు దగ్గరుండి సహాయం చేయాలని ఆర్డీఓ, ఓటరు నమోదు అధికారి వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 6 సుబ్రమణ్యం బి.ఎల్. ఒ లను ఆదేశించారు. సోమవారం ఆయన పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల్లో పర్యటించి బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్ల పనితీరును, జిల్లాలో ఎస్.ఐ.ఆర్ కొనసాగుతున్న ప్రక్రియను పరిశీలించారు. వనపర్తి శాసన సభ నియోజకవర్గంలో ఓటర్ జాబితా ప్రత్యేక ముమ్మర సవర సర్ చేయు విషయములో పెబ్బేర్ మండలం, రంగాపూర్, కంచిరావుపల్లి మరియు శ్రీరంగాపూర్ మండల ములోని కంబాలాపూర్ గ్రామాలకు సంబందించిన పోలింగ్ స్టేషన్ నెం.222, 223, 225, 252, 253 మరియు 202 పోలింగ్ స్టేషన్ లను సందర్శించి బూత్ లెవల్ అధికారులు ఎన్యూమరేషన్ ( గణన ఫారం ) ఓటర్లు కు పంపిణి చేయుచున్న కార్యక్రమాన్నీ ఆకస్మికంగా చేసినారు

## పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఆన్లైన్ లో నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలి

పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్ల నుండి తీసుకొని ఆన్లైన్ లో నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆర్డీఓ సుబ్రమణ్యం బి.ఎల్.ఓ లను ఆదేశించారు. ఓటర్ల నుండి పూరించిన ఫారాలను ఇంటింటికి తిరిగి తీసుకోవాలని, ఫారం నింపడం తెలియని ఓటర్లకు బూత్ లెవల్ ఆఫీసర్లు దగ్గరుండి సహాయం చేయాలని ఆర్డీఓ, ఓటరు నమోదు అధికారి వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 6 సుబ్రమణ్యం బి.ఎల్. ఒ లను ఆదేశించారు. సోమవారం ఆయన పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల్లో పర్యటించి బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్ల పనితీరును, జిల్లాలో ఎస్.ఐ.ఆర్ కొనసాగుతున్న ప్రక్రియను పరిశీలించారు. వనపర్తి శాసన సభ నియోజక వర్గంలో ఓటర్ జాబితా ప్రత్యేక ముమ్మర సవర సర్ చేయు విషయములో పెబ్బేర్ మండలం,



రంగాపూర్, కంచిరావుపల్లి మరియు శ్రీరంగాపూర్ మండల ములోని కంబాలాపూర్ గ్రామాలకు సంబందించిన పోలింగ్ స్టేషన్ నెం.222, 223, 225, 252, 253 మరియు 202 పోలింగ్ స్టేషన్ లను సందర్శించి బూత్ లెవల్ అధికారులు ఎన్యూమరేషన్ ( గణన ఫారం ) ఓటర్లు కు పంపిణి చేయుచున్న కార్యక్రమాన్నీ ఆకస్మికంగా చేసినారు

# జూలై 10న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

## పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు హరీష్




**గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి జి నాగరాజు (జూలై 06)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ాణాఖ జిల్లా అధ్యక్షులు హరీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి ఫీజులు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలనారు ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇష్ట రాజ్యాంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమ ఫీజు దోపిడీని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి అన్ని ప్రభుత్వ స్కూల్ లో హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించి మౌలిక సదుపాయాలు కల్పించాలనారు ప్రభుత్వ పాఠశాలలో తాగు నీరు మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలనారు ఈ కార్యక్రమంలోాణాఖ, జిల్లా నాయకులు స్వరాజు, రమేష్ జగన్ నాయక్, సురేష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి.

**ములుగు జిల్లా జూలై06 (మీడియా టుడే)**



ప్రజావాణి కార్యక్రమంలో అర్జిదారులు సమర్పించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, వాటిలో పేర్కొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 96 దరఖాస్తులు అందగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 38, పెన్షన్లకు 11, భూ సమస్యలకు సంబంధించి 21, ఇతర శాఖలకు సంబంధించినవి 26 దరఖాస్తులు ఉన్నాయి.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తుకు అధికారులు ప్రాధాన్యతనిస్తూ, నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్ఓ రవికుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలకు బస్సులు లేక విద్యార్థుల ఆవేధన

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూలై 06)**



గద్వాల్ మండలం గోనుపాడు వద్ద ఉన్న పాలిటెక్నిక్ కళాశాలకు సరైన రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల చాలా మంది విద్యార్థులు కళాశాలకు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గద్వాల అర్టీసి బస్టాండ్ నుంచి అదనపు బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గద్వాల ఆర్టీసి బస్టాండ్ నుంచి పాలిటెక్నిక్ కళాశాలకు ప్రత్యేక బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాయంత్రం వేళల్లో కళాశాల వద్ద బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది అని ఆవేధన వ్యక్తం చేశారు. గద్వాల నుంచి అదనపు బస్సు ఏర్పాటు చేయాలని కోరారు.

# ప్రజావాణిలో ధర్నా చేసిన విద్యార్థులు తల్లిదండ్రులు

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 6**



బెస్ట్ అవైలబుల్ స్కూల్లో సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులకు హాస్టల్, స్కూల్లో అనుమతి లేదంటే ప్రైవేట్ యజమాన్యం విద్యార్థులకు అనుమతి ఇవ్వకపోవడంతో జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా బెస్ట్ అవైలబుల్ స్కూల్ జిల్లాలో వంద మంది విద్యార్థులు డ్రా పద్ధతి ద్వారా ఎంపికయ్యారు అందులో తూప్రాన్ గీత హై స్కూల్, మెదక్ గీత హై స్కూల్, సిద్ధార్థ మాడల్ హైస్కూల్లోని యజమాన్యం సెలెక్ట్ అయిన బెస్ట్ అవైలబుల్ విద్యార్థిని విద్యార్థులను. హాస్టల్ పాఠశాలలకు రానివ్వడం లేదు దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి వినతి పత్రం సమర్పించడం జరిగిందని వారు తెలిపారు స్కూల్లో ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న తోటి విద్యార్థులు స్కూలాలకు వెళుతున్న విద్యార్థులు వెళ్లకపోవడంతో మనస్థాపానికి గురవుతున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా కలెక్టర్ చొరవ తీసుకుని బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థులకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# BLA లు అప్రమత్తంగా ఉండి దొంగ ఓట్లు తొలగించాలి

## జూన్ 25 నుంచి కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

**ఈనెల 24 వరకే SIR: KLR***



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 6 న్యూస్,** భవిష్యత్తులో ఓటు హక్కు వినియోగించుకోవాలంటే కచ్చితంగా SIR లో పాల్గొనాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇవాళ కాంగ్రెస్ నాయకులు, BLA లతో మాట్లాడారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని KLR సూచించారు.దీూా లు అడిగిన పత్రాలను చూపించాలని ఓటర్లను కిచ్చెన్నగారు కోరారు.తెలంగాణ వ్యాప్తంగా 3 కోట్ల 38 లక్షల 26 వేల 228 మంది ఓటర్ల డేటాను వడపోసే ప్రక్రియ అధికారులు చేపట్టారని.. కాంగ్రెస్ నేతలు సైతం యంత్రాంగానికి అండగా నిలవాలని లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ఫోటో, పేరు, అడ్రస్ అన్ని ఓటర్ జాబితాలో సక్రమంగా ఉన్నాయో లేదో చెక్ చేసుకోవాలని లక్ష్మారెడ్డి సూచించారు. మిస్ అయితే బీఎల్వో దృష్టికి తెచ్చి సరిచేసుకోవాలని ఖూ= కోరారు.ఎన్నికల సంఘం నెల రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ మహాయజ్ఞం - మెగా ఇంటి ఇంటి సర్వేకు సహకరించి... ఎన్యూమరేటర్ పత్రాలు పూర్తి చేయాలని లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు

# ప్రేమ పేరుతో మైనర్ బాలికపై లైంగిక దాడి

**నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష - బాధితురాలికి రూ.1 లక్ష విక్టిమ్ కాంపెన్సేషన్**

**- ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 6**
మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి మెదక్ జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయస్థానం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.పూర్తి వివరాల్లోకి వెళితే... గత రెండు సంవత్సరాలుగా ఆటో డ్రైవర్ రజాక్ (27) పదవ తరగతి చదువుతున్న మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని వెంటపడుతూ, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెపై పలుమార్లు బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం మరో వివాహం చేసుకున్నప్పటికీ, ఆ విషయమై బాలిక ప్రశ్నించగా "నిన్ను కూడా పెళ్లి చేసుకుంటాను" అంటూ మభ్యపెట్టి, తన గురించి ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పటి చేగుంట ఎస్ఐ . సుభాష్ పోక్సో చట్టం మరియు ఇతర సంబంధిత సెక్షన్ల కింద 2020 అక్టోబర్లో కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి తూప్రాన్ డీఎస్పీ కిరణ్ కుమార్ సమగ్ర దర్యాప్తు నిర్వహించి, నిందితుడిపై పకడ్బందీగా ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య బలమైన వాదనలు వినిపించగా, చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ, భరోసా లీగల్ అడ్వైజర్ శ్వేత కేసు విచారణలో సమన్వయంతో పనిచేసి సహకారం అందించారు. కేసులో సమర్పించిన సాక్ష్యాధారాలు, వైద్య ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలను క్షుణ్ణంగా పరిశీలించిన మెదక్ జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి శ్రీమతి ఆర్.ఎం. శుభవాలి నిందితుడు రజాక్‌కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5,000 జరిమానా విధించారు. అలాగే బాధితురాలికి రూ.1,00,000 విక్టిమ్ కాంపెన్సేషన్ అందజేయాలని ఆదేశించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ, మహిళలు, బాలికలపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపై చట్టం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి కేసును శాస్త్రీయంగా దర్యాప్తు చేసి, నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా మెదక్ జిల్లా పోలీసులు కట్టుబడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని, వారికి పూర్తి రక్షణతో పాటు చట్టపరమైన సహాయం అందిస్తామని ఎస్పీ తెలిపారు.

# ఈనెల 8 ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ లో 50 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవానికి గృహ నిర్మాణ (హౌసింగ్) శాఖ మంత్రివర్యులు రాక

**ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ లోని నిర్మాణమైన ఇందిరమ్మ ఇళ్లు ను పరిశీలించిన ఎమ్మెల్యే**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 06)**
గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలం ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ సెంటర్ భూ నిర్వాసితుల ప్రాంతం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయింది ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ (హౌసింగ్ )శాఖ మంత్రి వర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్నట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా నిర్మాణమైన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించడం జరిగిందన్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ర్యాలంపాడుఆర్‌డఆర్ సెంటర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇప్పటికె 256 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగిందనారు మంజూరైన వాటిలో మొదటి విడతలు 50 ఇండ్లు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి 200 ఇండ్లు నిర్మాణం 80 శాతం వరకు పనులు పూర్తి కావడం జరిగింది. త్వరలోనే పూర్తి స్థాయిలో ఆర్ అండ్ ఆర్ సెంటర్ నందు 100% ఇండ్లు నిర్మాణం కావడం జరుగు తుందని పేర్కొన్నారు. గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు భవిష్యత్తులో ఈ గ్రామాని అభివృద్ధికి చేసి ఆదర్శ వంతమైన గ్రామంగా తీర్చిదిద్దే విధంగా నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అని అన్నారుఈనెల 8వ తేదీ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీద ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం జరుగును ఇట్టి కార్యక్రమంలో ప్రజలు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్ర



మంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ,మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ వెంకట్రామిరెడ్డి నాయకులు మైలగడ్డ చంద్రశేఖం ే,చిట్టెంపురుషోత్తం రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలను సకాలంలో పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ మధుమోహన్ -ప్రజావాణికి 89 ఫిర్యాదులు.**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 06)**
ప్రజావాణి ఆర్జీలను పెండింగ్ లో ఉంచకుండా సంబంధిత అధికారులు సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ మధు మోహన్ అన్నారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మందిరంలో పలువురు జిల్లా ఉన్నతాధికారులతో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈవారం మొత్తం 89 ఫిర్యాదులు వచ్చినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి ఎంతో ప్రాధాన్యత ఉందని, హైదరాబాద్ నుంచి కూడా రాష్ట్ర ఉన్నతాధికారులు వీటిపై సమీక్ష చేస్తారన్నారు. గద్వాల మున్సిపాలిటీకి సంబంధించి వచ్చిన ఆర్జీలు అత్యధికంగా పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చూపిన కొంతమంది అధికారులకు ఇదివరకే మెమోలు ఇవ్వడం జరిగిందన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజావాణికి గైర్హాజరయితే ముందుగానే ఉన్నతాధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి ఎవరైనా జిల్లా అధికారులు రాలేని పరిస్థితి ఉన్నప్పుడు వారి స్థానంలో పాల్గొనేందుకు సంబంధిత శాఖల తర్వాతి స్థాయి అధికారులను పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణకు గ్రామ ప్రజలు సహకరించాలి

**బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మల్లాపురం గ్రామ వార్డు సభ్యులు కర్రే చంద్రశేఖర్**

**మీడియా టుడే, జూలై06/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి మల్లపురం గ్రామపంచాయతీలో వార్డు సభ్యులు కర్రే చంద్రశేఖర్, గోపి ఎల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ బిఎల్ఎ నాయకులు చల్లూరి రామస్వామి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నిర్వహిస్తున్న బిఎల్ఓ అధికారులు ఇంటింటికి ఓటరు వివరాలను సేకరిస్తున్న వారికి ప్రజలందరూ వారికి సహకారం అందించాలని కోరారు.ఓటరు జాబితాలో పేరు నమోదు నిర్వాహన సవరణ చిరునామా మార్పు కొత్త ఓటరు నమోదు వంటి అంశాలు అవసరమైన పత్రలు అధికారులకు అందజేస్తే సర్వే విజయవంతం కావటానికి సహకరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఓటరు జాబితాలో ఏదైనా పొరపాట్లు ఉంటే బిఎల్ఓ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ సహకారంతోనే పారదర్శకమైన ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందటం సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బిఎల్ఎలు గ్రామస్తులు మీనయ్య,గుజరాతివెంకట్,కాలియాలాకు,శంకర్ఉన్నారు.



# ప్రజాప్రభుత్వం మేర(దర్జీ) కులానికి అండగా ఉంటుంది

**- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**నా గెలుపులో కీలకంగా మేర(దర్జీ)కులం ఉంది బీర్ల అయిలయ్య**

**మీడియా టుడే, జూలై06/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో నిర్మించిన మేరు కుల సంక్షేమ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,మేర కార్పొరేషన్ చైర్మన్ వెంకట్ రాజాం,ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన బీర్ల అయిలయ్యకి మేరు కుల సంక్షేమ భవనం ట్రస్ట్ చైర్మన్ పురుషోత్తం ట్రస్ట్ సభ్యుల తో కలసి ఘన స్వాగతం పలికారు.అనంతరం భవనంలో నిర్మించిన బ్యాంకెట్ హాల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మేరకుల సోదరులు ఎంతో కష్టపడి ఈ యొక్క మేర సంక్షేమ భవనం నిర్మాణం చేసుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలో అన్ని కులాలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ ప్రజా పాలనలో మేరకుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ నియమించడం చాలా సంతోషం అన్నారు.గత



ప్రభుత్వాలు మేరకులాన్ని పట్టించుకోలేదని ఈ ప్రజా ప్రభుత్వంలో పెద్ద పీట వేస్తున్నారనీ తెలిపారు.మేరకుల ట్రస్టు సభ్యులు కోరిన విధంగా ఈ భవనం సమీపంలో సిసి రోడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయలు నిధులు ఇస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో మేర కార్పొరేషన్ కు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.మేరు కులం దర్జీ వృత్తి మన సంస్కృతి,సంప్రదాయాలు, వస్త్రధారణను కాపాడుతున్న గొప్ప వృత్తి అన్నారు.ప్రతి పండుగ, పెళ్లి, శుభకార్యంలో దర్జీల సేవలు ఎంతో ముఖ్యమైనవని,ఆధునిక కాలంలో రెడీమేడ్ దుస్తుల వల్ల దర్జీలకు సవాళ్లు పెరిగినా, నాణ్యతతో కూడిన కుట్టు పనికి ఎప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందనన్నారు. యువత ఆధునిక ఫ్యాషన్ డిజైనింగ్, డిజిటల్ టైలరింగ్, బుటిక్ నిర్వహణ వంటి కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు.మహిళలు కూడా కుట్టు శిక్షణ ద్వారా స్వయం ఉపాధి సాధించి కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడవచ్చన్నారు.ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, రుణాలు, కుట్టు మిషన్ల పంపిణీ వంటి పథకాలను వినియోగించు కోవాలన్నారు.మన వృత్తిని గౌరవంగా భావించి, నాణ్యమైన సేవలతో కొత్త తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు.మేరు సమాజ అభివృద్ధికి విద్య, నైపుణ్యం, ఐక్యత, స్వయం ఉపాధి అనే నాలుగు స్తంభాలను బలోపేతం చేయాలన్నారు.

# వృద్ధ తల్లికి అండగా మెదక్ ఎస్పీ

**కుమారుడి వేధింపులపై ఫిర్యాదు**

**ఆటో వద్దకే వెళ్లి సమస్య తెలుసుకున్న జిల్లా ఎస్పీ.శ్రీనివాస రావు**

**మీడియా టుడే ప్రతినిధి మెదక్ జూలై 06:**



కారణ్య నియామకం ద్వారా పెద్ద కుమారుడికి ఉద్యోగం ఇప్పించిన అనంతరం, తన బాగోగులు పట్టించుకోకుండా వేధింపులకు గురిచేస్తున్నాడంటూ క్యాన్సర్‌తో బాధపడుతూ, నడవలేని స్థితిలో ఉన్న ఓ వృద్ధురాలు సోమవారం ప్రజా వాణి జిల్లా పోలీసు కార్యాలయానికి ఆటోలో వచ్చి ఫిర్యాదు చేసింది. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు స్వయంగా ఆటో వద్దకు వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మెదక్ టౌన్ సీఐ మహేష్‌ను జిల్లా పోలీసు కార్యాలయానికి పిలిపించి, వృద్ధురాలి ఫిర్యాదుపై వెంటనే విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వృద్ధుల పట్ల నిర్లక్ష్యం, వేధింపులను పోలీసులు తీవ్రంగా పరిగణిస్తారని, తల్లిదండ్రుల సంక్షేమాన్ని చూడటం ప్రతి సంతానం బాధ్యత అని పేర్కొన్నారు. వృద్ధులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా జిల్లా పోలీసులను ఆశ్రయించాలని, వారికి చట్టపరంగా పూర్తి సహాయం అందిస్తామని తెలిపారు.

# ఏఆర్ హోంగార్డ్ ఆత్మహత్యాయత్నం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 6 :**




నిజామాబాద్ నగరంలోని ఏ.ఆర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఒక మహిళ హోంగార్డ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన స్థానికంగా కలవరం రేపింది. సోమవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి ఏ.ఆర్ విభాగంలో హోంగార్డుగా పని చేస్తున్న సదరు మహిళ కానిస్టేబుల్ వ్యక్తిగత కారణాలతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం గమనించిన తోటి సిబ్బంది. వెంటనే అప్రమత్తమై పోలీసు అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితురాలని హుటాహుటిన నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు అత్యవసర విభాగంలో వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.


# విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కి మాజీ సర్పంచ్ రాజేందర్ వినతి.

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 6**



కౌడిపల్లి మండలం అందుగులపల్లి, లింగంపల్లి, కొట్టాల గ్రామాల నుండి వెల్మకన్న గ్రామానికి పాఠశాల విద్య కోసం వచ్చే విద్యార్థులు, అలాగే కౌడిపల్లి మండల కేంద్రంలోని కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, అదేవిధంగా బూరగడ్డ గ్రామం నుండి వెల్మకన్న మరియు కౌడిపల్లి మండల కేంద్రానికి నిత్యం రాకపోకలు సాగించే విద్యార్థుల సౌకర్యార్థం స్కూలు, కాలేజీ సమయాలకు అనుగుణంగా ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మెదక్ డిపో మేనేజర్ కి వెల్మకన్న మాజీ సర్పంచ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్, బూరగడ్డ సర్పంచ్ శేకులు యాదవ్ వినతిపత్రం అందజేయడం జరిగింది

# ఇటిక్యాలలో ఆధ్యాత్మిక వేడుకలకు మాజీ మంత్రులకు ఆహ్వాన పత్రిక



**జగదేవపూర్: జూలై 06, (మీడియా టుడే)**
జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో జరగనున్న శ్రీ పెద్దమ్మ తల్లి, శ్రీ దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి హాజరుకావాలని గ్రామ సర్పంచ్ దిన రాజలింగం ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీష్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటి రామారావులకు సోమవారం ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ రవికంటి చంద్రశేఖర్ గుప్తా, ఉప సర్పంచ్ నరేష్, గ్రామ పెద్దలు కలిసి మహోత్సవానికి విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. మూడు రోజుల పాటు జరిగే ప్రతిష్ఠా మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సర్పంచ్ దిన రాజలింగం తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అనిల్ భాస్కర్, మౌనిక ప్రకాశ్, బాబు, స్వామి, నాయకులు జానకిరాములు, మల్లేష్, సాయిలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 6:**




భారత రాజకీయాల్లో సామాజిక న్యాయానికి చిరునామా,మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని భువనగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,బాబు జగ్జీవన్ రామ్ తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో రైతులు, కార్మికులు,దళితులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని,పని చేయండి, సంఘటితంగా ఉండండి అనే ఆయన నినాదం నేటికీ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం, ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్,దళిత సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూరెళ్ల గ్రామంలో సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ గడ్డం ముత్తమ్మ

**మీడియా టుడే, జూలై06 /ఆలేరు ఆర్సీ:**



యాదాద్రిభువనగిరిజిల్లా ఆత్మకూరు(ఎం )మండలం కూరెళ్ళ గ్రామంలో సర్(ఎస్ ఐ ఆర్)పై అవగాహన సదస్సు కార్యక్రమం సర్పంచి గడ్డం ముత్తమ్మ నిర్వహించడం జరిగినది. గ్రామ ప్రజలు అందరూ బాధ్యత తీసుకొని గ్రామపంచాయతీ దగ్గర కొత్తది ఒక ఫోటో ఆధార్ కార్డు మరియు ఓటర్ ఐడి తీసుకొని సర్ ఫారంను ఆన్లైన్లో చేపించుకోగలరు లేనియెడల తమ ఓటును కోల్పోవడం జరుగుతున్నది.కాబట్టి దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం ముత్తమ్మ,మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్,ఆర్ ఐ యాదగిరి,జీపీఓ వీరయ్య, పంచాయతీ సెక్రెటరీ విగ్నేష్,తహసీల్దార్ కార్యాలయం ఆపరేటర్ నరేష్,బీఎల్ఓలు, గ్రామ నాయకులు,మోతే యాదిరెడ్డి,ఉప్పల నరసింహ, ఉప్పల మచ్చగిరి,భాషబోయిన రాములు,మర్రి పెల్లి సైదులు, బూరుగు శంకరయ్య,గడ్డం యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.తెలియని వారు ఉంటే మన గ్రామ పంచాయతీ దగ్గరలో సర్పంచ్ ఈ సర్ అప్లికేషన్ ఆన్లైన్ విధానానికి ఏర్పాటు చేయడం జరిగినది. కావున గ్రామ ప్రజలందరూ వినియోగించుకోగలరని కోరుతున్నామని అన్నారు

## ఆలేరు పట్టణ బిజెపి కార్యాలయంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి

**మీడియా టుడే, జూలై06/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో పట్టణ బిజెపి కార్యాలయంలో అఖండ భారతం కోసం ఆవిష్కృత పోరాటం చేసిన భారతీయ జన సంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా సోమవారం రోజు పట్టణ బిజెపి కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం బిజెపి పట్టణం ప్రధాన కార్యదర్శి ఎలగల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 5వార్డ్ కౌన్సిలర్ పాశికంటి సంపత్ జిల్లా కార్యదర్శి కమిటీ కారీకృష్ణ, కౌన్సిల్ మెంబర్ వడ్డమాని నరేందర్, సీనియర్ నాయకులు , చిలుగురి నర్సిరెడ్డి, సముద్రాల శ్రీనివాస్, బందేల విష్ణు, పట్టణ కిసాన మోర్చా అధ్యక్షుడు పూల హనుమంత్, బీజేవైఎం జిల్లా నాయకులు కంతుల శంకర్, ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షుడు ఎగిడి సంపత్, ఐలీ సందీప్, మండల కార్యదర్శి బైరి మహేందర్,బూత్ అధ్యక్షుడు గుర్రం నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రం పార్థివదేహానికీ నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**మీడియా టుడే, జూలై06/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన ప్రజాతంత్ర సీనియర్ రిపోర్టర్ ఎం. చంద్రం అనారోగ్యంతో మృతి చెందడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వీరారెడ్డిపల్లి గ్రామంలోని వారి స్వగృహంలో చంద్రం పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం బాధిత కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సహాయం అందజేసి, ఈ క్లిష్ట సమయంలో తాము కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రిపోర్టర్ చంద్రం మృతి ఎంతో బాధాకరం. ఎక్కడ కలిసినా ఆప్యాయంగా పలకరించి, మంచి మనసుతో సూచనలు చేసే వ్యక్తిగా ఆయన అందరి మన్ననలు పొందారు. జర్నలిజం పట్ల నిబద్ధతతో పనిచేసిన ఆయన మరణం తుర్కపల్లి మండల మీడియా రంగానికి తీరని లోటు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు,అండగా ఉంటామని, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నానని అన్నారు.

## పేద కుటుంబానికి చెందిన షేక్ సుల్తాన కూతురి వివాహానికి ఆర్థిక సహాయం చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**మీడియా టుడే, జూలై06/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం పెద కుటుంబానికి చెందిన షేక్ సుల్తాన కూతురి వివాహానికి ఆర్థిక సాయం చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే డిసిసి ప్రెసిడెంట్ బీర్ల ఐలయ్య.బీద అమ్మాయి పెండ్లి ఉన్నందున బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య సహకారముతో ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభ రాణి మరియు పట్టణ అధ్యక్షులు కట్టేగోముల సాగర్ రెడ్డి ఎక్స్ ఆలేరు అధ్యక్షులు ఎంఎ . ఏజాస్ ఎమ్మెస్ విజయ్ కుమార్ కో ఆప్షన్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి మరియు ఎండి హౌస్ ఎండి సలీం ఎండి జావిద్ బొంతపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం గ్రామంలో సర్ నమోదు ప్రక్రియ వేగవంతం

**మీడియా టుడే, జూలై06/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మం డలం తిమ్మాపురం గ్రామంలో సర్ (ఎస్ఐఆర్)నమోదు ప్రక్రియను ఏర్పాటు చేసి ఓటర్లను నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపిన జీపీఓ సంజీవ. ఓటర్ల నమోదును త్వరత్వరగా చేసుకోవాలని ప్రజలకు అందుబాటులో ఉండి నమోదు చేస్తున్న జీపీఓ సంజీవ,బిఎల్ఓ రజీత,అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి,విబి జీరామ్ జీ క్షేత్ర సహాయకులు ఎన్ రవీందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, బొంత అనిల్ కుమార్,ఈ సందర్భంగా జీపీఓ సంజీవ మాట్లాడుతూ ఓటర్ ఎస్ఐఆర్ నమోదు భారీగానే చేసుకున్నారని అన్నారు.

# భువనగిరి గడ్డపై తెలంగాణ రాజ్యాధికార సమరభేరీ

**దొరల గడీలు బద్దలు కొడతామన్న తీన్మార్ మల్లన్న - ల్యాండ్ సీలింగ్ యాక్ట్ సవరణ చేసి భూములు పంచుతాం**

**సర్జికల్ స్ట్రైక్ 59తో రెడ్లకు,వెలమలకు అల్టిమేటం - ఆకట్టుకున్న బెల్లి లలిత,మరోజు వీరన్న,సాంబశివుడు స్పీచ్**

**ఇక రెడ్లకు,వెలమలకు కౌంట్ డౌన్ స్టార్ట్ - ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీలో చేరిన డాక్టర్ బిక్షపతి**

**మాజీ మావోయిస్టు పిట్టల శంకర్ సైతం చేరిక**




**మీడియా టుడే, జూలై06/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లాలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో ప్రతిష్టాత్మకంగా జరిగిన 'రాజ్యాధికార సమరభేరి' బహిరంగ సభకు లక్షలాదిగా బీసీ,ఎస్సీ,ఎస్టీ ,మైనారిటీ ప్రజలు హాజరయ్యారు.సంస్కృతిక కార్యక్రమాలు,ఒగ్గు కథలు,బీసీల బతుకులపై నాటి సభకు, నృత్యాలు సభకు హాజరైన ప్రజలను ఉత్తేజపరిచాయి.ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న అధికార ఆధిపత్య కులాలపై నిప్పులు చెరిగారు. దశాబ్దాలుగా తెలంగాణను ఏలుతున్న దొరల పరిపాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని ఆయన సమరశంఖం పూరించారు. ఒక జర్నలిస్టు కోణంలో ఈ సభలో మల్లన్న ప్రస్తావించిన సంచలన విషయాలు అక్కడున్న ప్రజలను ఆశ్చర్యానికి గురిచేశాయి. అంతకు ముందు సభకు ముఖ్య అతిథులుగా హాజరైన బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు దేవల్ల సమ్మయ్య, ఎంబిటీ పార్టీ ప్రతినిధి అంజద్ ఉల్లా ఖాన్,ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీలో చేరిన డాక్టర్ బిక్షపతి,సభ కోసం అమెరియా నుండి వచ్చిన వెంకట మారోజు మాట్లాడారు.ఈ సంధర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో బీసీలు వెనకబడి పోవడానికి కారణం రాజ్యాధికారం లేకపోవడమే అని అన్నారు.బీసీ ముఖ్యమంత్రి అయినప్పుడే బీసీల బ్రతుకులు మారుతాయని,యువతకు సరైన ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. అధికారంలోకిచ్చిన వెంటనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఆర్టీసీ కార్మికులను మోసం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అగ్రవర్ణ పార్టీలను ఇక బీసీలు నమ్మకూడదని బీసీలు బీసీ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఎంబిటీ ప్రతినిధి అంజద్ ఉల్లా ఖాన్ మాట్లాడుతూ బీసీల కోసం మల్లన్న ఏర్పాటు చేసిన పార్టీతో ఎంబిటీ పార్టీ కలిసి పని చేస్తుందని,ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. 2028లో బీసీల ప్రతినిధిగా మల్లన్న ముఖ్యమంత్రి అవుతాడని అన్నారు.ప్రభుత్వ డాక్టర్ గా చేస్తూ బీసీల కోసం తన ఉద్యోగానికి రాజీనామా చేసి మల్లన్న వెంట నడవాలని నిర్ణయించుకున్నట్లు డాక్టర్ బిక్షపతి అన్నారు.ఈ సందర్భంగా సభ వేదిక నుండి తన రాజీనామా ప్రకటించి పార్టీలో చేరారు.బీసీల కోసం నిరంతరం కోట్లాడుతున్న మల్లన్నకు తోడుగా బీసీ రాజ్యం స్థాపన చేసే వరకు ఆయన వెంట నా ప్రయాణం కొనసాగుతుందని తెలిపారు.అనంతరం మల్లన్న మాట్లాడుతూ బీసీల జనాభా ఎంత? దొరల సీట్లు ఎన్ని తెలంగాణలో 3 కోట్ల 54 లక్షల బీసీ జనాభా ఉంటే, కేవలం 42 వేలు ఉన్న వెలమలు,17 లక్షలు ఉన్న రెడ్లు ముఖ్యమంత్రిపీఠాలు, మంత్రి పదవులు అనుభవిస్తున్నారని మల్లన్న గణాంకాలతో సహా పిపిటీ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గజ్వేల్లో 481 మంది వెలమలు ఉంటే ఆ కులం వ్యక్తి సీఎం అవుతున్నాడని, సిద్దిపేటలో 403 ఓట్లు, సిర్పూర్ కాగజ్నగర్లో 101 ఓట్లు ఉన్న వెలమలు ఎమ్మెల్యేలు అవుతున్నారని ఆయన మండిపడ్డారు. అదే సమయంలో 30 లక్షల మంది ఉన్న ముదిరాజ్లు మాత్రం మంత్రి పదవి కోసం దశాబ్దాలుగా ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందన్నారు.సర్జికల్ స్ట్రైక్ 59' - కౌంట్డౌన్ షురూ! రాష్ట్రంలో ఉన్న 59 మంది రెడ్డి, వెలమ, కమ్మ ఎమ్మెల్యేలను రాజకీయంగా బొందపెట్టేందుకు భువనగిరి వేదికగా 'సర్జికల్ స్ట్రైక్ 59' అనే బృహత్తర ఆపరేషన్ను మల్లన్న ప్రారంభించారు. సరిగ్గా 884 రోజుల 5 గంటల 2 నిమిషాల 43 సెకండ్లలో తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి కాబోతున్నాడని సభావేదికపై కౌంట్డౌన్ టైమర్ ఆన్ చేశారు. నల్గొండ జిల్లాలోని రెడ్డి ఎమ్మెల్యేలు, మంత్రులను ఇకపై అసెంబ్లీ గేటు కూడా దాటనివ్వబోమని ఆయన మాస్ వార్నింగ్ ఇచ్చారు.బీసీల భూములను రెడ్లు గుంజుకున్నారు!1948లో నిజాం నవాబు తెలంగాణలోని భూములను బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాసిస్తూ ఒక కాగితం ఇచ్చి వెళితే, అప్పటి రెవెన్యూ మంత్రి కొండా వెంకట రంగారెడ్డి (ప్రస్తుత ఎంపీ చేవెళ్ల విశ్వేశ్వర్ రెడ్డి తాత)ఆ కాగితాలను చింపేసి దాచిపెట్టారని, ఆ భూములను దొరల పేర్ల మీదకు మార్చారని మల్లన్న సంచలన ఆరోపణలు చేశారు. పి.వి. నరసింహారావు ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని తెచ్చినప్పుడు రెడ్లు అడ్డుకుంటే, ముదిరాజ్ బిడ్డ జగన్నాథరావు ఆ బిల్లు పాస్ చేయించారని గుర్తుచేశారు. దొరల చేతుల్లో ఉన్న ఆ పురంబోకు, ఇనాం భూములను గుంజుకొని తిరిగి పేదలకు పంచడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యమన్నారు. బీసీ ఉద్యమంలోకి మేధావులు, మాజీ నక్సలైట్లు,మన బిడ్డలకు 42% ఉద్యోగాలు రావాలని మల్లన్న డిమాండ్ చేశారు. బీసీలకు రాజ్యాధికారం సాధించే ఉద్యమం కోసం డాక్టర్ భిక్షపతి తన ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి మల్లన్నతో కలిసి రావడం ఈ సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే, మాజీ మావోయిస్టు నేత పిట్టల శంకరన్న, మంత్రి సీతక్క కంటే సీనియర్ నక్సలైట్ అయిన పటేల్ వనజమ్మ అడవిని వదిలి తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారని, ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రకటించారు. అమరుల స్ఫూర్తి.. ఎన్ఆర్ఐల మద్దతుఈ చారిత్రక సభ కోసం అమెరికా నుంచి వెంకట్ మహారాజ్ లాంటి ఎన్ఆర్ఐలు వచ్చారని, అగ్రవర్ణాల లాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ ఎన్ఆర్ఐలు కూడా ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. భువనగిరిలో 17 ముక్కలుగా దారుణ హత్యకు గురైన బెల్లి లలితక్క, కోనపురి సాంబశివుడు,మారోజు వీరన్న,గద్దరన్న,చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీల పోరాట స్ఫూర్తిని ఈ సభలో మల్లన్న గుర్తుచేస్తూ, వారి గొంతులతో (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సభికులకు సందేశాలను వినిపించారు. రాయగిరి రైతులకు భరోసా.. దొరలకు హెచ్చరికమునుగోడు, భువనగిరి,నల్గొండ, నిర్మల్,కొడంగల్ వంటి పలు నియోజకవర్గాల్లో 59 ఏళ్లుగా రెడ్లే ఎమ్మెల్యేలు అవుతున్నారని, 2028లో ఆయా స్థానాల్లో బీసీ (యాదవ,గౌడ,ముదిరాజ్, పద్మశాలి)బిడ్డలే ఎమ్మెల్యేలు అవుతారని ఆయన స్పష్టం చేశారు. కన్నీళ్లు పెడుతున్న రాయగిరి రైతులకు తమ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.దొరలు మర్యాదగా తప్పుకుంటే సరే,లేదంటే వారిని మెడలు పట్టి బయటికి గెంటుతామని హెచ్చరిస్తూ, రాబోయే ఎన్నికల తర్వాత అసెంబ్లీని బీసీ బిడ్డలతో నింపుతామని స్పష్టం చేశారు.ఈ సభ బీసీల ఆత్మగౌరవ పోరాటానికి నాందిగా నిలిచిందని,రాబోయే రోజుల్లో బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యవర్గ సభ్యులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,జిల్లాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**-ఉట్కూరి అశోక్ గౌడ్ - బిజెపి జిల్లా అధ్యక్షులు**

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 6:**
యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలానికి చెందిన వ్యవసాయదారుడు, బిజెపి నాయకులు, సురకంటి రంగారెడ్డి తండ్రి సురకంటి సాయిరెడ్డి పై జరిగిన దాడీనీ ఖండిస్తూ వారికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ పోచంపల్లి పోలీస్ స్టేషన్ ముందు బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ధర్నా చేసి పెద్దఎత్తున రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ వెంటనే నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నిసార్లు కంప్లైంట్ చేసిన పోలీసులు రంగారెడ్డి కుటుంబ సభ్యులను పట్టించుకోకుండా చులకనగా చూసారని, నిందితులు యదేచ్ఛగా తిరుగుతున్న వారిని అరెస్టు చేయకుండా వారికి పోలీసులు మద్దతు తెలపడం ఏంటని ఆయన ప్రశ్నించారు,రంగారెడ్డికి బెదిరింపులు వచ్చిన పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. గత రెండు మూడు రోజులుగా బిజెపి జిల్లా నాయకులు పలుసార్లు వచ్చిన ఎస్ఐ నిర్లక్ష్య వైఖరి వహించడం సబబు కాదన్నారు,నిందితులకు వత్తాసు పలుకుతున్న ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో కాసం ఫ్యాషన్స్ షాపింగ్ మాల్ ప్రారంభం



**గజ్వెల్ జులై 06(మీడియా టు డే )**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో సోమవారం కాసం ఫ్యాషన్ షాపింగ్ మాల్ ప్రారంభం ఆట పాటలతో సందడి చేసి అభిమానులను అలరించిన అందాల సినీ తార ప్రముఖ యాంకర్ అనసూయ భరద్వాజ్. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కాసం ఫ్యాషన్స్ 28వ స్టోర్ ను అనసూయ భరద్వాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీ లతో కాసంఫ్యాషన్స్ పేరు గాంచిందని అన్నారు.ఈ స్టోర్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా అనసూయ భరద్వాజ్ కాసం ఫ్యాషన్స్ లోని లేడీస్ జెంట్స్ కిడ్స్ వెర్ అంతా కలియతిరిగి సందడి చేసారు. గజ్వేల్ చుట్టు పక్కల ప్రాంత వాసులు షాపింగ్ కాసం ఫ్యాషన్స్ లో చేయాలని అన్నారు. కాసం షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసం నమశ్శివాయ,కాసం మల్లికార్జున్,కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 5 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో 28 స్టోర్స్ ప్రారంభించాం అని అన్నారు.మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. తమ సంస్థ ద్వారా గజ్వేల్ లో స్థానికులకు నిరక్ష్యారాసులవారికి ప్రభుత్వ జాబ్ అవకాశం లేని వారికి 150 మందికి ఉపాధి కల్పిస్తున్నమన్నారు. తమ వద్ద సామాన్య వ్యక్తులకు కూడా ఉపాధి గ్యారంటీ అన్నారు. తొలుత సినీనటి అనసూయ భరద్వాజ్ ను చూడడానికి ఉదయం నుండి అభిమానులు, పరిసర ప్రాంత యువతి యువకులు బారులు తీరారు. యువతి యువకుల కేరింతలతో కాసం షాపింగ్ మాల్ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు రాజమౌళి,గాడిపల్లి భాస్కర్,ఆర్యవైశ్య నాయకులు రుక్మయ్య, కైలాస ప్రభాకర్, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సి. సంతోష్, షాపింగ్ మాల్ నిర్వాహకులు పుల్లూరు అరుణ్ కుమార్,విశాల్, వరుణ్ ,అరుణ్, కార్తీక్, కాసం ఫణిత్, కాసం సాయికృష్ణ,యాంసాని ప్రవీణ్ తో పాటు పట్టణంలోని ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జులై 6 :**
శ్యామ ప్రసాద్ ముఖర్జీ అఖండ భారత నిర్మాణానికి పునాదులు వేసిన గొప్ప దేశభక్తుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అన్నారు. జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆయన జీవితం యువతకు ఆదర్శం మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మారెడ్డి వనిత అధ్యక్షతన జరిగిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దినేష్ కులాచారి మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జీవితం యువతకు ఆదర్శమన్నారు. కేవలం 33 ఏళ్ల అతి చిన్న



వయసులోనే విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ కావడమే ఆయన మేధస్సుకు నిదర్శనమన్నారు. వయసు చిన్నదైనా, ఆలోచన గొప్పగా ఉంటే ఏ శిఖరాన్నైనా అధిరోహించవచ్చని ఆయన మనకు నిరూపించారని తెలిపారు. ఏక్ దేశ్ ఏక్ హీ ప్రధాన్ ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ చలేంగే అని గర్జించిన ధీశాలి ఆయన అని దినేష్ కులచారి అన్నారు. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే ప్రధాని అన్న ఆయన ఆశయం, నేడు ఆర్టికల్ 370 రద్దుతో సాకారమైందన్నారు. ఇది ఆయనకు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అని పేర్కొన్నారు. దేశ విభజనను, పాకిస్తాన్ ఏర్పాటును గట్టిగా వ్యతిరేకించిన ఏకైక గొంతుక ఆయనదని బెంగాల్ విభజన జరిగినప్పుడు, పశ్చిమ బెంగాల్‌ను భారత్‌లో భాగంగా ఉంచడంలో ఆయన చూపిన పట్టుదల, పోరాటపటిమ మరువలేనిదని దినేష్ పేర్కొన్నారు. అలాగే, దేశం మొత్తానికి ఒకే విధమైన పౌర స్మృతి యూనిఫాం సివిల్ కోడ్ ఉండాలని ఆయన బలంగా వాదించారన్నారు. స్త్రీ విద్యపై ఆయనకు అపారమైన నమ్మకం ఉండేదని ఒక మహిళ విద్యావంతురాలైతే, ఆ కుటుంబమే కాదు, సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందని ఆయన నమ్మేవారని జిల్లా అధ్యక్షుడు అన్నారు. ముఖర్జీ చెప్పిన స్వదేశీ స్ఫూర్తిని తీసుకుందామని స్థానిక వనరులను వాడుకుంటూ, కొత్త ఆవిష్కరణలు చేద్దామన్నారు. క్రమశిక్షణ, దేశభక్తి, నిరంతర అభ్యాసం ఇవే మీ ఆయుధాలన్నారు. మీరు కేవలం విద్యార్థులు మాత్రమే కాదు, రేపటి భారతదేశాన్ని నిర్మించే శిల్పులని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గద్దె భూమన్న, పోతన్కర్ లక్ష్మీనారాయణ, నాగోళ్ల లక్ష్మీనారాయణ, ప్రమోద్ కుమార్, నిమ్మల శ్రీనివాస్, రాంచందర్, జ్యోతి, సవిత ఉప్పు, వర లక్ష్మి, వైష్ణవి, బిలోజి నాయక్, బొబ్బిలి వేణు, ఓం సింగ్, పురుషోత్తం, చింత శ్రీనివాస్ రెడ్డి, పుట్ట వీరేందర్, పిల్లి శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు ముట్రాజ్ పల్లి చంద్రం పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఆలేరు మాజీ ఏమ్మెల్యే గొంగిడి సునీత



**మీడియా టుడే, జూలై06/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం ప్రజాతంత్ర విలేకరి వీరరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముట్రజ్ పల్లి చంద్రం అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. మృతుని పార్థివదేహానికి ఆలేరు మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. వీరివెంటా మండల,గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు

**మీడియా టుడే ప్రతినిధి**



**నిజామాబాద్ జిల్లా జూలై 6 :** నిజామాబాద్? కలెక్టరేట్?లో సోమవారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలోకి వెళ్లే ప్రతి వాహనదారుడి లైసెన్స్? ఇతర ధ్రువపత్రాలను పరిశీలించారు. ఉద్యోగులే నంబర్? ప్లేట్? లేకుండా రావడం ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ కలెక్టరేట్?కు వచ్చే ఉద్యోగులు, ఇతరులు వాహనాలకు నంబర్?ప్లేట్లు లేకుండా ప్లేట్?లను కిందికి వంచేసి కనిపించకుండా చేస్తున్నారని ఇది చట్టరీత్యానేరమన్నారు. ఈ సందర్భంగా సోమవారం ప్రత్యేక డ్రైవ్? నిర్వహించినట్లు వారు తెలిపారు. నంబర్?ప్లేట్స్? లేకుండా ఉన్నా వాటిని అడ్డదిడ్డంగా అమర్చిన వాహనాలను ఆపి కౌన్సెలింగ్? ఇచ్చామని మరికొంతమందిపై కేసులు పెట్టామని తెలిపారు. సుమారు 50 మందికి జరిమానాలు విధించినట్లు అధికారులు తెలిపారు.

## పేద కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చేయూత



**మీడియా టుడే న్యూస్,చెన్నారావు పేట,జూలై 6**

ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) అత్యవసర సమయంలో పేదలకు ఎంతో అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ననుమాస కరుణాకర్ అన్నారు.నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని పాత ముగ్ధం పురం గ్రామానికి చెందిన కల్వచర్ల ఉమా కు మంజూరైన రూ. పదహారువేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సర్పంచ్ ననుమాస కరుణాకర్ ఆధ్వర్యంలో నర్సంపేట మండల ఉప సర్పంచుల పోరం అధ్యక్షుడు అల్వాల శ్రీనివాస్,చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ ననుమాస వీరస్వామి అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ధోనికల భార్గవ్,షేక్ హసీనా,యువ నాయకులు మాదాసి రమేష్,సుంకరి రాజు,మేకల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా 'ది స్కౌట్స్' ఆర్గనైజింగ్ కమిషనర్‌గా పొడేటి క్రాంతి కుమార్ నియామకం

**ములుగు జిల్లా జూలై06(మీడియా టుడే)**




ములుగు జిల్లా 'ది స్కౌట్స్' జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్‌గా జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రేగొండ మండలం, రేగొండ గ్రామానికి చెందిన పొడేటి క్రాంతి కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం న్యూఢిల్లీలోని నేషనల్ కమిషనర్ ఆఫ్ ఇండియా (ఎన్సీఓ) కార్యాలయం నుండి అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. తెలంగాణ రాష్ట్ర 'ది స్కౌట్స్' ఆర్గనైజింగ్ కమిషనర్ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన క్రాంతి కుమార్ పొరుగున ఉన్న ములుగు జిల్లాకు ఎన్సీఓ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఆయన నియామకం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, యువజన సంఘాల నాయకులు పొడేటి క్రాంతి కుమార్‌కు ఘనంగా అభినందనలు మరియు శు భాకాంక్షలు తెలియజేశారు

## పిట్లంలో PRTUTS సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

**మీడియా టుడే, కామరెడ్డి జిల్లా పిట్లం:**




మండలంలో ా=ఖూ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పి. బన్సీలాల్‌మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ా=ఖూ సంఘం ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సంఘం బలోపేతానికి సభ్యత్వ నమోదు ఎంతో కీలకమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సి. నారాయణ, రాష్ట్ర సహాధ్యక్షులు సంతోష్ రెడ్డి, రవీందర్ జెట్టి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రమోద్ కుమార్, మండల అసోసియేట్ అధ్యక్షులు సంగమేశ్వర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధర్మారం గ్రామంలో గుంతలు పూడ్చివేత పనులు



**మీడియా టుడే, కామరెడ్డి జిల్లా పిట్లం:** మండలంలోని జీపీ ధర్మారం గ్రామంలో గుంతలు ఏర్పడిన ప్రాంతాల్లో మొరం వేసి పూడ్చివేత పనులు చేపట్టారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రహదారులను మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలు ఈ చర్యను అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల మారుతి, గ్రామ కార్యదర్శి అజ్మీరా బేగం పాల్గొని పనులను పరిశీలించారు. అలాగే గ్రామ ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని సహకారం అందించారు.

# మంత్రాల చెరువు పరిరక్షణకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 06 న్యూస్,**

మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్‌పేట్ సర్కిల్, మీర్‌పేట్ డివిజన్ పరిధిలోని మంత్రాల చెరువులో విస్తారంగా పేరుకుపోయిన గుర్రపు డెక్క (వాటర్ హైసింథ్) కారణంగా దుర్వాసన వెదజల్లుతూ స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, చెరువులో గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి గారు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ, చెరువులో గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించి, భవిష్యత్తులో మురికి నీరు చెరువులోకి చేరకుండా అధికారులు శాశ్వత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువుల పరిరక్షణ ప్రజారోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు.అలాగే ఆమె మాట్లాడుతూ, "మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారి హయాంలో కోట్ల రూపాయలతో అందంగా అభివృద్ధి చేసిన చెరువులు నేడు ప్రభుత్వ నిర్లక్ష్యంతో మురికికూపాలుగా మారుతున్నాయి. కేసీఆర్ గారి పేరు చెరిపివేయాలనే ప్రయత్నాలు ఎంత చేసినా, ఆయన చేసిన అభివృద్ధిని ప్రజలు ఎప్పటికీ మరవరు. కేసీఆర్ గారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అర్కల భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్,అనిల్ యాదవ్, అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, రాజ్ కుమార్, మదారి రమేష్, శీను నాయక్, గోపి యాదవ్, ప్రభాకర్ రెడ్డి, అవినాష్ , వీర రాఘవరెడ్డి, సునీత బాలరాజ్, పంతంగి మాధవి, బిందు, నిర్మలారెడ్డి తదితరులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (SIR)-2026

**- ఒకటి కంటే ఎక్కువ ఓటరు నమోదుల నివారణపై అవగాహన**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 6**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ా×=)-2026 కార్యక్రమం నిర్వహించబడుతున్న సందర్భంగా, ప్రజలు ,రాజకీయ పార్టీలు ఓటరు నమోదుకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్ తెలిపారు.ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950 లోని సెక్షన్లు 17, 18 మరియు 31 ప్రకారం:సెక్షన్ 17: ఏ వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల ఓటరు జాబితాలలో పేరు నమోదు చేసుకోవడానికి అర్హుడు కాదు.సెక్షన్ 18: ఒకే నియోజకవర్గంలోని ఓటరు జాబితాలో ఒకటి కంటే ఎక్కువ సార్లు పేరు నమోదు చేసుకోవడానికి ఏ వ్యక్తికీ అర్హత లేదు.సెక్షన్ 31: ఓటరు జాబితా తయారీ, సవరణ, సరిదిద్దడం, పేరు చేర్పు లేదా తొలగింపుకు సంబంధించి ఎవరైనా కావాలని తప్పుడు సమాచారం లేదా అసత్య ప్రకటన సమర్పించినట్లయితే, వారికి ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడే అవకాశం ఉంది.ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సందర్భంగా ఓటర్లు తమ పేరు ఒకే చోట మాత్రమే నమోదు అయి ఉందో లేదో పరిశీలించు కోవాలని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉంటే సంబంధిత ఎన్నికల నమోదు అధికారిని సంప్రదించి సరిచేసుకోవాలని సూచించారు.రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు ఈ నిబంధనలపై విస్తృత అవగాహన



కలిగి ఉండాలని, స్వచ్ఛమైన మరియు ఖచ్చితమైన ఓటరు జాబితాల తయారీలో సహకరించాలని సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

# ప్రజావాణిలో ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి

**ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం ఉండొద్దు**

**సంబంధిత అధికారులకు ఆదేశించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు, ఐపీఎస్**




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 6**

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదికను సమర్థవంతంగా వినియోగించు కోవాలని, ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు, ఐపీఎస్ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.సోమవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి ఒక్కో అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వ్యక్తిగత, సామాజిక, భూ వివాదాలు, మోసాలు, వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు.ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని, ప్రతి వినతిదారునికి వారి ఫిర్యాదు పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు.ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం ద్వారా పోలీసు వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలోపేతం అవుతుందని ఎస్పీ పేర్కొన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడం, ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకతను పాటించడం మెదక్ జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి భయం లేదా సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు తెలిపారు .

# పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వ భరోసా

**ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో 300 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**లబ్ధిదారులకు రూ. 88 లక్షల మేరకు ఆర్థిక చేయూత - చెక్కుల పంపిణీలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు నూతి**

**మాజీ ఎమ్మెల్సీ బాలసాని, రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి, నగర అధ్యక్షులు దీపక్ చౌదరి**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదల పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనియాడారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులను సోమవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, తదితరులు హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 300 మంది లబ్ధిదారులకు రూ. 88,78,600 మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి విశేష కృషి జరుగుతోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి గారు ఎంతో శ్రద్ధ చూపి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో.. ప్రజలకు ఆరోగ్య లబ్ధి చేకూరేలాగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులకు భోజన సదుపాయం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పొందేందుకు వచ్చిన లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సదుపాయాన్ని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డేబోయిన నర్సింహారావు, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, సత్యనారాయణ రెడ్డి, నాయకులు కోసూరి




శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, ఓబీసీ రాష్ట్ర నేత హారికా నాయుడు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు కొర్లపాటి అన్నపూర్ణ, శ్రీ కళా రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ అనుబంధ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



**భూపాలపల్లి/టేకుమట్ల మీడియా టుడే జూలై 6**

టేకుమట్ల మండలం బూర్నపల్లి గ్రామ పరిధిలోని మానేరు వాగులో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి అందిన సమాచారం మేరకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించారు. కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి పేరుతో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న లారీలను అడ్డుకుని, సంబంధిత అధికారులను ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పేరుతో ఇసుకను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు కమిషన్ల కోసం దారాదత్తం చేస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. వాగులో ఇసుక తవ్వకాలకు ఎవరి అనుమతితో ఈ కార్యకలాపాలు జరుగుతున్నాయో తహసీల్దార్, సీఐలను ప్రశ్నించారు.ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ స్థాయిలో ఇసుక రవాణా జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు.ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇసుక మాఫియా విచ్చలవిడిగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, ఇసుక తరలిస్తున్న లారీలను స్వాధీనం చేసుకుని బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారుప్రజల ఆస్తి అయిన సహజ వనరులను కొల్లగొట్టే అక్రమ ఇసుక దందాను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టాలని, లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టేకుమట్ల, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
మంగళవారం, జూలై 7 2026

# త్రిబుల్ ఐటీ బాసరలో సీటు సాధించిన పెద్ద రాంపూర్ విద్యార్థినీ

మీడియా టుడే, కామారెడ్డి జిల్లా,
పిట్లం, జూలై 4: 6 (మీడియా టుడే):



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్ద రాంపూర్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని మహెక్ బేగం బాసర త్రిబుల్ ఐటీలో సీటు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహెక్ బేగం (తండ్రి: నబీసాబ్, తల్లి: సుహన, స్వగ్రామం: కుర్తి) బాసర త్రిబుల్ ఐటీ విడుదల చేసిన రెండో జాబితాలో సీటు పొందింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద రాంపూర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి శ్రీలత మాట్లాడుతూ, ఇప్పటివరకు పాఠశాల నుంచి త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థులు లేకపోవడంతో, మహెక్ బేగం ఈ ఘనత సాధించడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి త్రిబుల్ ఐటీలో ప్రవేశం పొందడం అభినందనీయమని, ఇతర విద్యార్థులు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మహెక్ బేగంను ఘనంగా అభినందించి, ఆమె ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 6



సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చే దరఖాస్తులను పరిశీలించి తక్షణమే పరిష్కరించలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. మెదక్ కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ లు దరఖాస్తులను స్వీకరించారు. ఈరోజు ప్రజావాణి లో భూ భారతి 24, ఇందిరమ్మ ఇండ్లు 12, పెన్షన్లు 03, ఇతర 27 మొత్తం 66 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి

## సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు

మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 6:



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ యువతకు ఇచ్చిన ఉద్యోగ హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం చౌటుప్పల్ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. కానీ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ పోస్టులను తక్షణమే భర్తీ చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వాలు ఎన్నికల హామీలను తక్షణమే నెరవేర్చి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని, లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని గంగాదేవి సైదులు హెచ్చరించారు.

# ఓటు హక్కు ను కాపాడుకుందాం

## ఎస్ఐఆర్ స్పెషల్ డ్రైవ్ ను ప్రారంభిస్తున్న సర్పంచ్ మమత సతీష్ గౌడ్



జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే జూలై 06:
ఎన్నికల సంఘం చేపడుతూనా ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు అందరూ పాల్గొని ఓటు హక్కు ను కాపాడుకోవాలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ కోరారు. సోమవారం రోజు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఎస్ఐఆర్ కోసం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఎల్ఓ లు ఎస్ఐఆర్ ను విజయవంతం చేయడం కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. స్థానికం గా నివాసం లేకుండా వలస పోయిన వారు బంధు మిత్రుల ద్వారా బిఎల్ఓ కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోల అశోక్, జీపీ కార్యదర్శి ఆంజనేయులు, జిపిఓ రమేష్, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# బషీరుద్దీన్ జీవితం నేటి యువతరానికి ఆదర్శం

జనగామ జిల్లా కొడకండ్ల
మీడియాటుడే జులై 06:



కోడకండ్ల గ్రామానికి చెందిన కవి, రచయిత, విభిన్న కళా ల నిపుణుడు ఎండీ బషీరుద్దీన్ నేటి యువతరానికి ఆదర్శ ప్రాయులు అని కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దరవత సురేష్ నాయక్ అన్నారు. సోమవారం ఉదయం బషీరుద్దీన్ (104)వయస్సు మృతి చెందగా ఆయన పార్థీవ దేహాన్ని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తో కలిసి సందర్శించి నివాళి అర్పించారు. వారు మాట్లాడుతూ కవి గా రచయిత గా ఖాజీ గా ఎన్నో సేవలు చేసిన బషీరుద్దీన్ స్వర్గస్తులు కావడం బాధాకరం అన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు మాజీ ఎంపీటీసీ నసీరుద్దీన్, ఉపసర్పంచ్ ఎండీ షన్నా, జహీరుద్దీన్ ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ధర్నాకు బీసీఎస్సీ జేఏసీ తెలంగాణ విద్యావంతుల వేదిక సంపూర్ణ మద్దతు




భూపాలపల్లి/ మీడియా టుడే జూలై 6
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బొగ్గు గనుల వేలం విధానానికి వ్యతిరేకంగా, అలాగే సింగరేణి ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ చేపట్టిన ధర్నాకు బీసీఎస్సీ జేఏసీ తెలంగాణ విద్యావంతుల వేదిక సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా బీసీఎస్సీ ఎస్టి జేఏసీ జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ మాట్లాడుతూ, సింగరేణి అధికారులు, ఉద్యోగులు చేస్తున్న డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవని పేర్కొన్నారు. వెంటనే జీతాల ఎక్స్‌గ్రేషియా పెంపును అమలు చేయాలని, జీతంలో భాగమైన పీఆర్‌పీని పెంచి చెల్లించాలని, పారదర్శకమైన ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని, సింగరేణికి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థ అని, అలాంటి సంస్థలో పనిచేస్తున్న అధికారుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి అన్ని ప్రజాస్వామ్య శక్తులు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్ సి ఎస్ టి జేఏసీ జిల్లా కో కన్వీనర్ జోగుల సమ్మయ్య కొత్తూరి రవీందర్ జిల్లా కో ఆర్డినేటర్ జిల్లా నాయకులు శిలపాక హరీష్, మేకల ఓంకార్ రేణుకుంట్ల మహేష్ పక్కల రాజేందర్ పాల్గొన్నారు

# బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలుఎప్పటికీగుర్తుండిపోతాయి

**-పదవి విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్**

**-జూన్ నెలలో పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :
ప్రభుత్వ ఉద్యోగం ఒక బాధ్యతతో కూడినదని, బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో జూన్ 30 నాటికి పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెనుబల్లిలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సయ్యద్ యూసుఫ్, రెవెన్యూ శాఖలో తహసీల్దార్‌గా పనిచేసిన ఎస్.వి. నారాయణమూర్తి, హౌసింగ్ శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేసిన పి. సాయిరాం రెడ్డి, పశుసంవర్ధక శాఖ పరిధిలో మధిర ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన ఎస్. చంద్ర భగీరథి దేవి, రెవెన్యూ శాఖలో గిర్దావర్‌గా పనిచేసిన అల్లం రవికుమార్, విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసిన షేక్ మదార్, ఇంటర్మీడియట్ విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన అయూబ్ ఖాన్, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసిన కె. వెంకన్న, గిరిజన సంక్షేమ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన షేక్ హసన్ పాషా, ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసిన తేజావత్ పెంటయ్య, జిల్లా ఉపాధి కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసిన ఎం. సిద్దిక్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగం ఒక బాధ్యతతో కూడినదని, సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో అంకితభావంతో సేవలందించిన ప్రతి ఉద్యోగి అభినందనీయుడని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయని పేర్కొన్నారు. పదవి విరమణ పొందిన



ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని కోరుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వ భరోసా

**ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో**

**300 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ - లబ్ధిదారులకు రూ. 88 లక్షల మేరకు ఆర్థిక చేయూత**



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :
చెక్కుల పంపిణీలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు నూతి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి, నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, తదితరులుప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదల పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనియాడారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులను సోమవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, తదితరులు హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 300 మంది లబ్ధిదారులకు రూ. 88,78,600 మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి విశేష కృషి జరుగుతోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఎంతో శ్రద్ధ చూపి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో. ప్రజలకు ఆరోగ్య లబ్ధి చేకూరేలాగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

**లబ్ధిదారులకు భోజన సదుపాయం**

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పొందేందుకు వచ్చిన లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సదుపాయాన్ని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వద్దేబోయిన నర్సింహారావు, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, సత్యనారాయణ రెడ్డి, నాయకులు కోసూరి శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, ఓబీసీ రాష్ట్ర నేత హారికా నాయుడు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు కొర్లపాటి అన్నపూర్ణ, శ్రీ కళా రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ అనుబంధ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

మణుగూరు, జూలై 6( మీడియా టుడే):
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్వోలు)తో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయాలని సూచించారు. ఫారాల పంపిణీ చేసే అధికారం బీఎల్ఓలకే ఉంటుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు లేదా బీఎల్ఏలకు ఆ అధికారం లేదని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అవసరమైన చోట అదనపు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.

**పినపాకలో 90 శాతం ఫారాల పంపిణీ పూర్తి...**

మణుగూరు తహసీల్దార్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న పినపాక నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ, పినపాక నియోజకవర్గంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 90 శాతం పూర్తయిందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు డిజిటలైజేషన్ పనులను కూడా వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై



రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ నరేష్, ఎన్నికల డీటీ అనూష, ఆర్ఐలు రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనీసవేతనం రూ. 26,000 ఇవ్వాలి.. పెండింగ్ జీతం చెల్లించాలి:

మోష వనపర్తి జిల్లా మీడియా ప్రతినిధి
° రమేష్ రెడ్డి జూలై 6



రాష్ట్రంలో పనిచేస్తున్న 5000 మంది స్కూలు స్వీపర్లకు కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని స్కూలు స్వీపర్స్ యూనియన్ (ఏఐటీయుసి అనుబంధం) రాష్ట్ర అధ్యక్షుడు మోష డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా జడ్పిసిఓ ఆఫీస్ వద్ద నిరసన తెలిపారు. జెడ్పి సీఈవో యాదయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వీపర్లకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించటం లేదని, ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్వీపర్లు గత 30 ఏళ్లుగా అతి తక్కువ వేతనానికి పాఠశాలల్లో పని చేస్తున్నారన్నారు. ప్రస్తుతం నెలకు రూ. 5200 మాత్రమే ఇస్తున్నారని, దానితో వారి బతుకులు గడవడం లేదన్నారు. కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం దారుణం అన్నారు. కేవలం నెలకు రూ. 5200 అతి తక్కువ వేతనంతో స్వీపర్లు పనిచేస్తున్నా, కొన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు టీచర్లు వారిని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. స్వీపర్లు పాఠశాలలకు ముందే స్కూళ్లకు వెళ్లి శుభ్రం చేసి విద్యార్థులకు టీచర్లకు తాగునీరు పెట్టి, సాయంత్రం బడి మూశాక తాళాలు వేసుకొని వెళ్లే విధులు మాత్రమే నిర్వహిస్తారు అన్నారు. ఇటీవల స్కూల్లకు స్కావెంజర్లను ప్రభుత్వం నియమించిందని, స్కావెంజర్లు పాఠశాల తెరిచాక మొక్కలకు నీళ్లు పోసి, మరుగుదొడ్లను శుభ్రం చేసే విధులు నిర్వహిస్తారన్నారు. కొత్తకోట మండలంలో కొందరు హెచ్ఎంలు స్కావెంజర్లను తీసివేస్తామని వారి పనితో పాటు స్వీపర్ల పని చేయాలని ఇబ్బందులు పెడుతున్నారని, స్కావెంజర్లు స్వీపర్లవి విధులు వేరువేరని గుర్తించకపోవడం అవగాహన రాహిత్యమని, వేధింపులు మానాలని లేదంటే యూనియన్ ఆధ్వర్యంలో ఆ పాఠశాలల వద్ద ఆందోళన చేస్తామన్నారు. సమస్యను జెడ్పిసిఓ దృష్టికి తీసుకెళ్లామని చిన్న ఉద్యోగులను వేధించవద్దని హెచ్ఎంలు టీచర్లకు ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. జిల్లా పాఠశాల స్వీపర్ల అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్ గౌడ్, కోశాధికారి అబ్దుల్ ఖయ్యూం, నాయకులు అభిమన్యు, మాలిక్, కురుమన్న, శాంతన్న, శ్రీనివాసులు, హకీమ్, తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
మంగళవారం, జూలై 7 2026

## పాఠశాలల్లో మౌలికవసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ: సర్పంచ్ దున్నా శ్రీనివాస్

నడిగూడెం, జూలై 06 (మీడియా టుడే )-:



తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని పిఎస్ కాలనీ స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన వర్క్ బుక్స్ ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రతి పాఠశాలకు ఆట వస్తువులు పంపిణీ చేస్తుందని మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారము సాయంత్రం స్నాక్స్ అందజేస్తుందని తెలిపారు. మెస్ చార్జీలు పెంచుతూ విద్యకు అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. పాఠశాలలు ప్రారంభం రోజునే విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిందని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు నియోజకవర్గంలో ఉన్న పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పాఠశాలకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోడేటి బాబురావు, ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు దర్యాప్తు.. ఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ

చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూలై 6:



చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామానికి చెందిన తగరం వెంకటస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసిన ఎస్సీ, ఎస్టీ చట్టం కేసు దర్యాప్తులో భాగంగా సోమవారం వనపర్తి డీఎస్పీ జి. గిరిబాబు ఘటన స్థలాన్ని పరిశీలించారు.చిన్నంబావి ఎస్సై రామన్ గౌడ్, పోలీసు సిబ్బందితో కలిసి సంఘటన జరిగిన ప్రాంతాన్నిస ందర్శించిన డీఎస్పీ, ఘటనకు సంబంధించిన పరిస్థితులను పరిశీలించి, అందుబాటులో ఉన్న ఆధారాలను సేకరించారు. అలాగే కేసు దర్యాప్తు పురోగతిపై అధికారులతో బాధితుడు, సంబంధిత వ్యక్తుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. బాధితుడి ఫిర్యాదు ప్రకారం, కొప్పునూర్ గ్రామ శివారులో రోడ్డుపై వెళ్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన అగ్గాన్నగారి సుదర్శన్ రెడ్డి కులం పేరుతో దూషించి,బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు చిన్నంబావి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 57/2026గా కేసు నమోదు చేశారు.కేసు దర్యాప్తుకొనసాగుతోందని, అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నట్లు డీఎస్పీ జి. గిరిబాబు, ఎస్సై రామన్ గౌడ్ తెలిపారు.

## మణుగూరులో నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన డీజీపీ సి.వి. ఆనంద్

**శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం.**

**ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తాం: డీజీపీ సి.వి. ఆనంద్**

మణుగూరు,జూలై 6( మీడియా టుడే):




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరులో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్ ఐపీఎస్ సోమవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, నూతన వసతులతో కూడిన ఈ స్టేషన్ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.సుమారు పదేళ్ల క్రితమే ప్రారంభం కావాల్సిన ఈ పోలీస్ స్టేషన్ భవనం నిధుల కొరత కారణంగా ఆలస్యమైందని, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, సింగరేణి సంస్థ సహకారంతో నిర్మాణం పూర్తై ప్రజలకు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు.పోలీసులు ప్రజల ప్రాణాలు, ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఆధునిక కాలంలో నేరాల నియంత్రణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో పాటు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని పోలీసు అధికారులకు సూచించారు.ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తూ జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని,సమాజంలో అలజడులు సృష్టించే యాంటీ సోషల్ ఎలిమెంట్స్,రౌడీ షీటర్లపై కఠినంగా వ్యవహరించాలన్నారు.

**డ్రగ్స్‌పై యుద్ధం కొనసాగుతుంది..**

రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, మాదకద్రవ్యాల సమస్య తీవ్రమవుతోందని డీజీపీ ఆందోళన వ్యక్తం చేశారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం ప్రతి పోలీసు అధికారికి అత్యంత ప్రాధాన్య బాధ్యత అని పేర్కొన్నారు. హోంగార్డు స్థాయి నుంచి డీజీపీ వరకు అందరూ ఒకే లక్ష్యంతో డ్రగ్స్ నిర్మూలన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.గంజాయి సేవించినా, అక్రమంగా రవాణా చేసినా, విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ పెడ్లర్లు, గంజాయి సాగు చేసే వారిని అత్యంత ప్రమాదకర నేరస్థులుగా పరిగణించి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.భవిష్యత్తు తరాలను కాపాడుకునేందుకు హోంగార్డు స్థాయి నుండి డీజీపీ వరకు అందరూ ఒక యుద్ధంలా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.గత 30 ఏళ్లుగా ఉన్న నక్సలైట్, మావోయిస్ట్ సమస్యలను మనం ఏ విధంగానైతే అదుపు చేయగలిగామో.. అదే పట్టుదలతో ఈ సరికొత్త సవాళ్లను ఎదుర్కోవాలి. డ్రగ్స్ పెడ్లర్లు, గంజాయి సాగు చేసేవారిని ఉగ్రవాదులతో సమానంగా పరిగణించి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.డ్రగ్స్ నియంత్రణ కోసం ఇప్పటికే 'ఈగిల్'అనే ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని, దీనితో పాటు సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ సమస్యలు ,హైవేలపై జరిగే ప్రమాదాల నివారణపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ,ఐటీడీఏ పీవో రాహుల్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, సిఐలు, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావి లో గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యం.

కుల్కచర్ల, (మీడియా టుడే) జులై 06:



వ్యవసాయ బావిలో గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యమైన ఘటన కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యమైన ఘటన కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. కుల్కచర్ల ఎస్ ఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన ఉప్పు సోమలింగం యొక్క వ్యవసాయ బావిలో సోమవారం వ్యక్తి మృతదేహం కనిపించడంతో స్థానికులు విషయాన్ని పోలీసులకు తెలియజేశామన్నారు. విషయం తెలియడంతో ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా వ్యక్తి మృతి చెంది సుమారు నాలుగైదు రోజులు అయి ఉంటుందని అతని వయస్సు సుమారు 30-35, నల్లని రంగు లోదుస్తులు ఎర్రని బనియన్ ఉన్నాయన్నారు. మృతి చెందిన వ్యక్తి చేతికి, కాళ్ళకి చేపల వల ఉందన్నారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం పరిగి ఆసుపత్రికి తరలించామన్నారు.

## మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 40 వ వర్ధంతి వేడుకలు



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 40 వ వర్ధంతిని పురస్కరించుకొని ముందుగాజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు శ్రేణులతో కలిసి స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ,సామాజిక న్యాయానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని ఈరోజు ఆయన వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరిస్తూ నివాళులు అర్పించడం మన బాధ్యత అని ఆయన స్వాతంత్ర్య పోరాటంలో చురుకైన పాత్రను పోషించారని అంటరానితనం నిర్మూలనకు, దళిత హక్కుల పరిరక్షణకు తన తుది శ్వాస వరకు కృషి చేశారని,30 సంవత్సరాలకు పైబడి కేంద్ర మంత్రిగా రికార్డు సృష్టించారని,1971 లో ఇండో పాక్ యుద్ధ సమయంలో భారత రక్షణ మంత్రి గా కీలక బాధ్యతలు నిర్వహించారని, హరిత విప్లవానికి,వ్యవసాయ ఆధునీకరణకు గణనీయంగా దోహద పడ్డారని అనేక సేవలు అందించిన ఆయన చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించటమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, విప్లవ కుమార్,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కిలారు అనిల్ కుమార్, కొట్టే రాజశేఖర్, శ్రీలత, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,గడ్డం వెంకటయ్య, ధోన్ వాన్ వెంకట్రావు, జోగేందర్, ఆజ్గర్,గడ్డికొప్పుల ఆనందరావు, తలారి నాగభూషణం, రజీ భాయ్, రాకేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా నియోజకవర్గంలో ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలు 99.87 శాతం పంపిణీ పూర్తి

**పూరించిన ఫారాలు తీసుకొని డిజిటలైజేషన్ చేసేందుకు ముమ్మర చర్యలు**

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ టి. వినోద్ కుమార్**

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి
రమేష్ రెడ్డి జూలై 6

వనపర్తి జిల్లాలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ టి. వినోద్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీఓ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీక్ష సందర్భంగా సి. ఈ. ఒ మాట్లాడుతూ జిల్లాలలో ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ కార్యక్రమం రేపటి లోగా పూర్తి కావాలని ఆదేశించారు. ఓటర్లకు ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలను సమగ్రంగా పూరించి వాటిని తిరిగి తీసుకొని డిజిటలైజేషన్ చేయాలని ఆదేశించారు. అనంతరం పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ టి. వినోద్ కుమార్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో 275,570 మంది ఓటర్లు ఉండగా ఇప్పటివరకు 275214 ఫారాలు (99.87) శాతం బూత్ లెవల్ అధికారుల ద్వారా ఇంటింటికి వెళ్లి ఓటర్లకు అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం పూరించిన ఫారాలను తిరిగి తీసుకునే ప్రక్రియ కొనసాగుతుందని ఇప్పటి వరకు17,411 దరఖాస్తులు డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు తెలియజేశారు. ఆన్లైన్ ద్వారా బూత్ లెవల్ ఆఫీసర్ల సహాయ నిమిత్తం 291 ఫోన్



కాల్ వచ్చాయని వాటిలో 222 మందితో బి.ఎల్. ఒ లు స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు.ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1200 ఓటర్లకు మించకుండా, 2 కిలో మీటర్ల పరిధి దాటకుండా రేషనలైజేషన్ తయారు చేసే ప్రక్రియ సైతం ప్రారంభించినట్లు తెలియజేశారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఏలక్షన్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత ఐక్యలిభారత ఐక్యత సమగ్రత కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ

**బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ**



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి
రమేష్ రెడ్డి జూలై 6

భారత ఐక్యత, సమగ్రత కోసం తన సర్వస్వాన్ని అర్పించిన మన సిద్ధాంతకర్త, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప విద్యావేత్త డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ఈరోజు నాగవరంలోని బిజెపి జిల్లా పార్టీ నూతన కార్యాలయంలో ఆ మహనేతకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడు రాజనీతిజ్ఞుడు 33 ఏళ్లకే ప్రసిద్ధ కలకత్తా యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ గా సేవలందించిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు మొదటిగా కాంగ్రెస్ పార్టీ ద్వారా బెంగాల్ శాసనసభకు ఎన్నికైనా హిందూ మహాసభ అధ్యక్షుడిగా పనిచేశారని,1947లో నెహ్రూ తొలి మంత్రివర్గంలో పరిశ్రమలు మరియు సరఫరాల శాఖ మంత్రి గా విశేష సేవలందించిన ముఖర్జీ గారు నెహ్రూ లియాఖత్ ఒప్పందానికి నిరసనగా 1950లో మంత్రివర్గం నుంచి రాజీనామా చేసి 1951 అక్టోబర్ 21న కాంగ్రెస్ ఏక ఛత్రాధిపత్యానికి మైనార్టీ సంతుష్టీకరణ రాజకీయాలకు వ్యతిరేకంగా భారతీయ జన సంఘం ప్రారంభించి మొదటగా దీపం గుర్తుతో ఎన్నికల్లో పోటీచేసి తదనంతరం జనతాపార్టీ అనంతరం భారతీయ జనతా పార్టీ గా రూపాంతరం చెందిందని పేర్కొన్నారు.జమ్మూ కాశ్మీర్ కు నెహ్రూ తీసుకొచ్చిన ఆర్టికల్ 370a 35 ఏ ప్రత్యేక చట్టం ద్వారా భారత రాజ్యాంగం భారత జాతీయ పతాకం భారత ప్రధానమంత్రి జమ్ము కాశ్మీర్లో అమల్లో లేకపోవడం జమ్మూ కాశ్మీర్ పర్యటనకు పర్మిట్ విధానాలకు వ్యతిరేకంగా ఏక్ దేశ్ మే దో విధాన్ దో నిదాన్ ఔర్ ద్రో ప్రధాన్ నహీ చలేగా అని గర్జించి పర్మిట్ లేకుండా జమ్ము కాశ్మీర్ లో అడుగుపెట్టిన ముఖర్జీ గారిని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి వైద్య చికిత్సలు అందించకుండా జైలులోనే విష ప్రయోగం ద్వారా చంపించడం జరిగిందని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 2019లో ఆర్టికల్ 370a 35ఎ ప్రత్యేక చట్టాలను రద్దు పరచి డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారికి నివాళులర్పించడం జరిగిందని డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారిని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ వారణాసి కల్పన జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి కార్యదర్శి కాటమొని కృష్ణ గౌడ్ సీనియర్ నాయకులు బచ్చు రాము బోయల రాము అశ్విని రాధ కౌన్సిలర్ విజయసాగర్ జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్ యువమోర్చా జిల్లా అధ్యక్షులు నలబోతుల అరవింద్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ మాజీ కౌన్సిలర్లు గోపాల్ యాదవ్ కంచరవి నాయకులు రాయన్న సాగర్ వెంకటేష్ నాయక్ చిన్న రాయుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.త సమగ్రత కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ భారత ఐక్యత, సమగ్రత కోసం తన సర్వస్వాన్ని అర్పించిన మన సిద్ధాంతకర్త, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప విద్యావేత్త డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ఈరోజు నాగవరంలోని బిజెపి జిల్లా పార్టీ నూతన కార్యాలయంలో ఆ మహనేతకు ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడు రాజనీతిజ్ఞుడు 33 ఏళ్లకే ప్రసిద్ధ కలకత్తా యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ గా సేవలందించిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు మొదటిగా కాంగ్రెస్ పార్టీ ద్వారా బెంగాల్ శాసనసభకు ఎన్నికైనా హిందూ మహాసభ అధ్యక్షుడిగా పనిచేశారని ,1947లో నెహ్రూ తొలి మంత్రివర్గంలో పరిశ్రమలు మరియు సరఫరాల శాఖ మంత్రి గా విశేష సేవలందించిన ముఖర్జీ గారు నెహ్రూ లియాఖత్ ఒప్పందానికి నిరసనగా 1950లో మంత్రివర్గం నుంచి రాజీనామా చేసి 1951 అక్టోబర్ 21న కాంగ్రెస్ ఏక ఛత్రాధిపత్యానికి మైనార్టీ సంతుష్టీకరణ రాజకీయాలకు వ్యతిరేకంగా భారతీయ జన సంఘం ప్రారంభించి మొదటగా దీపం గుర్తుతో ఎన్నికల్లో పోటీచేసి తదనంతరం జనతాపార్టీ అనంతరం భారతీయ జనతా పార్టీ గా రూపాంతరం చెందిందని పేర్కొన్నారు.జమ్మూ కాశ్మీర్ కు నెహ్రూ తీసుకొచ్చిన ఆర్టికల్ 370a 35 ఏ ప్రత్యేక చట్టం ద్వారా భారత రాజ్యాంగం భారత జాతీయ పతాకం భారత ప్రధానమంత్రి జమ్ము కాశ్మీర్లో అమల్లో లేకపోవడం జమ్మూ కాశ్మీర్ పర్యటనకు పర్మిట్ విధానాలకు వ్యతిరేకంగా ఏక్ దేశ్ మే దో విధాన్ దో నిదాన్ ఔర్ ద్రో ప్రధాన్ నహీ చలేగా అని గర్జించి పర్మిట్ లేకుండా జమ్ము కాశ్మీర్ లో అడుగుపెట్టిన ముఖర్జీ గారిని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి వైద్య చికిత్సలు అందించకుండా జైలులోనే విష ప్రయోగం ద్వారా చంపించడం జరిగిందని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 2019లో ఆర్టికల్ 370a 35ఎ ప్రత్యేక చట్టాలను రద్దు పరచి డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారికి నివాళులర్పించడం జరిగిందని డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారిని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ వారణాసి కల్పన జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి కార్యదర్శి కాటమొని కృష్ణ గౌడ్ సీనియర్ నాయకులు బచ్చు రాము బోయల రాము అశ్విని రాధ కౌన్సిలర్ విజయసాగర్ జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్ యువమోర్చా జిల్లా అధ్యక్షులు నలబోతుల అరవింద్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ మాజీ కౌన్సిలర్లు గోపాల్ యాదవ్ కంచరవి నాయకులు రాయన్న సాగర్ వెంకటేష్ నాయక్ చిన్న రాయుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మనుగొండలో మర్రి కొమురయ్యకు ఘన నివాళి

**అమరుల యాదిలో జి యం పి యస్ స్ఫూర్తి యాత్ర**

**హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్,ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్**

మీడియా టుడే న్యూస్,గీసుకొండ,జూలై 06

గొర్రెలు,మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అమరుల యాదిలో స్ఫూర్తి యాత్ర వరంగల్ జిల్లా గీసుకొండ మండలం మనుగొండ గ్రామానికి చేరుకుంది.ఆదివారం రాత్రి 9 గంటలకు గ్రామానికి చేరుకున్న యాత్ర బృందానికి యాదవ్ సొసైటీ నాయకులు, కుల పెద్దలు డోలు వాయిద్యాలు, ఆటపాటలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యాత్ర బృందం మనుగొండ గ్రామానికి చెందిన సంఘం నాయకుడు, అమరుడు మర్రి కొమురయ్య నివాసానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించింది.అనంతరం గ్రామంలో నిర్వహించిన సభలో రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడిగా,గీసుకొండ మండల అధ్యక్షుడిగా మర్రి కొమురయ్య అందించిన సేవలను వారు కొనియాడారు. ఆనాడు



మండలంలోని గ్రామాల్లో గొల్ల కురుమలను ఐక్యం చేసి,సహకార సంఘాల (సొసైటీల) నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. కొమురయ్య ఆశయ సాధనకై, ఆయన ఇచ్చిన స్ఫూర్తితో సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.మనుగొండ గ్రామంలోని యాదవులు మొదటి నుండి జి యం పి యస్ వెంటే ఉన్నారని,భవిష్యత్తులోనూ ఇదే ఐక్యతను కొనసాగించాలని పిలుపు నిచ్చారు. గొర్రెలు,మేకల పెంపకందారుల సమస్యల పరిష్కారం కోసం మరింత ఐక్యంగా పోరాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్,రాష్ట్ర కమిటీ సభ్యులు కడెం లింగయ్య,వరంగల్ జిల్లా అధ్యక్షులు చల్ల మల్లయ్య,జిల్లా కార్యదర్శి పరికి మధుకర్,జిల్లా కమిటీ సభ్యులు రాజులపాటి సూరయ్య,బోయిని నాగరాజు,పేర్ల రాజకుమార్, జక్క రవి, స్థానిక సొసైటీ అధ్యక్షులు పేర్ల రాజ్ కుమార్,ఉపాధ్యక్షులు ముగాల సూరయ్య,కుల పెద్దలు గాదుదుల బుచ్చయ, పేర్ల రవి,మర్రి చేరాలు, మేకల రాజ్ కుమార్, మర్రి క్రాంతి, రాజ్ కుమార్,యాదవ్ సొసైటీ సభ్యులు, అమరుడు కొమురయ్య కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాంనగర్ రామాలయంలో క్షత్రియ అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం

మీడియా టుడే ప్రతినిధి
నిజామాబాద్ జిల్లా జూలై 6 :



ఆర్మూర్ పట్టణంలోని రాంనగర్ కాలనీలోని రామాలయంలో క్షత్రియ సహస్త్రర్జున అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు గటడి ఆనంద్, డీకే రాజేష్ లను పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను అభిమానించి ఘనంగా సన్మానించిన రాంనగర్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. క్షత్రియ సమాజ్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. చుట్టుపక్కల గ్రామాలలో నివసించే క్షత్రియ బంధువులకు సమాజ్ తరపున ఎల్లప్పుడు అండగా ఉంటానని అధ్యక్ష కార్యదర్శులు అన్నారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ కమిటీ అధ్యక్షులు బొచ్కర్ దత్తాద్రి, కార్యదర్శి డీకే శ్రీనివాస్, సభ్యులు డమాంకర్ రవీందర్, జర్నలిస్ట్ బారడ్ గణేష్, థోండి ఈశ్వర్, గంగా మోహన్ చక్రు, జెస్సు వినయ్ కుమార్, వందన లక్ష్మీనారాయణ, సంతని రాజేందర్, డీకే శ్రీహరి, గటడి శ్రీనివాస్, కర్తన్ విజయ్ పాల్, గిరి, పడాల్ భరత్, విజయానంద్, చంద్రకాంత్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావిలో ఉచిత మెగా వైద్య శిబిరం

### 215 మందికి వైద్య పరీక్షలు.. ఉచిత మందుల పంపిణీ

చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జులై 6



చిన్నంబావి: గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో చిన్నంబావి మండల కేంద్రంలోని డా. మనీష రెడ్డి డయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు మొత్తం 215 మందికి సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో షుగర్, బీపీ, ఈసీజీ, పీఎఫ్‌టీ (ఊపిరితిత్తుల పనితీరు) పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఉబ్బసం, శ్వాసకోశ సమస్యలు, దీర్ఘకాలిక దగ్గు, బ్రాంకైటిస్, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు, క్షయవ్యాధి తదితర సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి, తగిన వైద్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా చిన్నంబావి ఎస్సై రామన్ గౌడ్ శిబిరాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం స్వయంగా రక్తపోటు పరీక్ష చేయించుకుని వైద్య బృందాన్ని అభినందించారు. గ్రామీణ పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని, ఇలాంటి శిబిరాలను మరిన్ని నిర్వహించాలని సూచించారు. డా. మనీష రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డా. యశ్వంత్, షేక్ అబ్దుల్లా, ఇక్బాల్, మోహన్, నందిని, దుర్గ, లక్ష్మి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నిజామాబాద్ కలెక్టరేట్ లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు

నిజామాబాదు జులై (మీడియా టుడే ప్రతినిధి) జూలై 06:



నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న వారిపై పోలీసులు కొరడా ఝుళిపించారు. సోమవారం నిజామాబాద్ బైపాస్ రోడ్డులోని కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో పోలీసులు విస్తృత వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా చాలా మంది ద్విచక్ర వాహనదారులు, ముఖ్యంగా ఉద్యోగులు ట్రాఫిక్ నిబంధనలను బేఖాతరు చేస్తూ వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. చాలా వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకపోవడం, మరికొందరు నంబర్ ప్లేట్లను వంచి కనిపించకుండా చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గమనించారు. నిబంధనలు పాటించని వారిని ఆపి, మొదటిసారి కావడంతో వారికి ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సెలింగ్ ఇచ్చారు. పునరావృతం చేయవద్దని హెచ్చరిస్తూ మరికొందరిపై ఈ-పెట్టి కేసులను నమోదు చేశారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న దాదాపు 50 మంది వాహనదారులనుగుర్తించిన అధికారులు,వారికి ట్రాఫిక్ నిబంధనల ప్రకారం జరిమానాలువిధించారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని, నంబర్ ప్లేట్లు స్పష్టంగా ఉండేలా చూసుకోవాలని, తలకి హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు ఎంతో ముఖ్యమని పోలీసులు సూచించారు. భవిష్యత్తులోనూ ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ప్రజావాణి కార్యక్రమం - ప్రజలకు పారదర్శక, వేగవంతమైన సేవలు

**20 ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి తక్షణ చర్యలు**

**ఎస్పీ టి. శ్రీనివాస రావు,**




గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 06)

జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన మొత్తం 20 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, స్వయంగా స్వీకరించి బాధితులతో నేరుగా మాట్లాడారు.ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో తక్షణం సంప్రదించి చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. బాధితులకు ఆలస్యం లేకుండా న్యాయం జరిగేలా పర్యవేక్షణ కొనసాగిస్తామని అన్నారు భూ వివాదాలు ఆస్తి సమస్యలు కుటుంబ కలహాలు వంటి అంశాల్లో చట్టపరమైన పరిష్కారమే తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారమయ్యాయో నిరంతరం సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. భూ వివాదాలకు సంబంధించి-08 పిర్యాదులు చీటింగ్ కు సంబంధించి 01 గొడవలు 06 కుటుంబ వివాదాలు సంబంధించి 01 ఇతర సమస్యలు 04 మొత్తం 20 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**జిల్లాలో సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మధుమోహన్**



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 06)

కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను జిల్లాలో సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మధుమోహన్ అన్నారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై సోమవారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి సంబంధిత అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ ఎన్యుమరేషన్ పత్రాలను ప్రతి ఇంటికి అందజేయడమే కాక పూరించిన పత్రాల వివరాలను నిర్దేశిత యాప్ లో ఎప్పటికప్పుడు బిఎల్వోలు నమోదు చేసేలా మండలాల అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. పత్రాలను పూరించడంలో ఇబ్బందులు పడుతున్న ఓటర్లకు బిఎల్ఎలు, వాలంటీర్లు సహకరించేలా చూడాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ పై ప్రతి బుధవారం సమావేశం నిర్వహించాలన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మధుమోహన్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపుగా ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ పత్రాలను ఇవ్వడం జరిగిందని, వాలంటీర్ల సహకారంతో ఓటర్లు ఆ పత్రాలను ఫిలప్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ నిబంధనల ప్రకారం చేయడం జరుగుతుందని తెలిపారు. వీసీ అనంతరం వివిధ మండలాల తహసిల్దార్లతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. బిఎల్ఓ లకు ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సూపర్వైజర్లు, ఏఈఆర్వోలు వాటిని పరిష్కరించాలన్నారు. ఒకే కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ స్టేషన్లో నమోదయ్యేలా చూడాలన్నారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా పారదర్శకంగా రూపొందించేందుకు నిర్వహిస్తున్న ఓటరు జాబితా సమగ్ర సవరణను జిల్లాలో పచ్చడ బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టరు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారి మంజుల, వివిధ మండలాల తహసిల్దార్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తేజస్విని సోయా నకిలీ విత్తనాలు అమ్మిన శివ్ శంకర్ ఫర్టిలైజర్ దుకాణం

**- వేరే సోయా విత్తనాలు ఇవ్వాలంటూ ఆత్మహత్య చేసుకోవడానికి చెట్టు ఎక్కిన**

**- చోండీ గ్రామానికి చెందిన రైతు దాసరి రాజలింగం.**

**భైంసా జులై 06 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

తేజస్విని సోయా విత్తనాలు కొనుగోలు చేసిన పలువురు రైతులు, విత్తనాలు ఆశించిన విధంగా మొలకెత్తలేదని పలువురు రైతులు ఆరోపించారు.పంట బాగా పండించి అప్పులు తీర్చుకోవాలని ఆశతో రైతులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి భైంసా పట్టణంలో శివ్ శంకర్ ఫర్టిలైజర్ దుకాణం లో పలువురు రైతులు తేజస్విని సోయా విత్తనాలు కొనుగోలు చేసి సోయా విత్తనం ఆశించిన విధంగా మొలకెత్తకపోవడంతో పలువురు రైతులుతీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.అయితే నకిలీ విత్తనాల కారణంగా పంటలు సరిగా మొలకెత్తకపోవడం, పెరుగుదల మందగించడం వంటి సమస్యలతో రైతులు తీవ్రంగా నష్టపోయాము అని అప్పులు తీర్చాలనే ఆశతో సాగు ప్రారంభించిన రైతులు, ఇప్పుడు పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితిని ఎదురైందని రైతులు అంటున్నారు. సోయా విత్తనం మొలకెత్తలేదని కొనుగోలు చేసిన శివ్ శంకర్ ఫర్టిలైజర్ దుకాణంలో లో అడుగుతే కంపెనీ వాళ్ళ మీ పొలం దగ్గర వచ్చి సోయా విత్తనాలు పరీక్షించి కొన్ని సోయా విత్తనాలు పరీక్షించడానికి కంపెనీకి పంపిస్తామని తర్వాత మీకు వేరే సోయా విత్తనం బ్యాగులు ఇస్తామని శివ్ శంకర్ ఫర్టిలైజర్ దుకాణం డీలర్ రైతులకు చెపుతూనే ఉన్నాడు.చెప్పి సుమారు 12 రోజుల అయినా గాని రైతులకు కొత్త సోయా బ్యాగు ఇవ్వడం లేదని పలువురు రైతులు ఆరోపించారు.శివ్ శంకర్ ఫర్టిలైజర్ దుకాణంలో కొనుగోలు చేసిన తేజస్విని సోయా విత్తనాలు వ్యవసాయ అధికారులు పరీక్షిస్తే బూజు పట్టి మొలకెత్తలేదని వారు నిర్ధారించడంతో నకిలీ విత్తనం ఇచ్చారు అని రైతులు ఆరోపిస్తున్నారు.రైతులు చేసేది ఏమి లేక సోమవారం శివ్ శంకర్ ఫర్టిలైజర్ దుకాణం వద్ద వేరే సోయా విత్తనాలు బ్యాగులు ఇవ్వాలంటూ నష్టపోయిన రైతులు శివ్ శంకర్ ఫర్టిలైజర్ దుకాణ వద్ద నిరసన వ్యక్తం చేశారు.కుబీర్ మండలం చోండి గ్రామానికి చెందిన ఓ రైతు దాసరి రాజలింగం ఆత్మయత్య చేసుకుంటా అని చెప్పి వేప చెట్టు ఎక్కడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కిందికి రా అంటూ ఎంతో నచ్చచెప్పిన నాకు సోయా బ్యాగు ఇచ్చేవరకు కిందికి రాను అని చెప్పడంతో రైతులు పోలీసులు మధ్య కొన్ని నిమిషాలు వరకు ఘర్షణ ఏర్పడంతో సోయా విత్తనాలు ఎప్పుడూ ఇస్తారు విత్తనం ఎప్పుడూ పెట్టాలి అని పోలీసులకు రైతులు అడుగుతుంటే సోయా విత్తనాలు మొలకెత్తలేదు అని పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేస్తే ఫర్టిలైజర్ దుకాణం పై చర్యలు తీసుకుంటామని పోలీసులు చెప్పడంతో మార్కెట్ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ పోలీసులు కలసి రైతులకు తీసుకొని శివ్ శంకర్ ఫర్టిలైజర్ దుకాణం డీలర్ తో మాట్లాడించారు. ఎవరికైతే సోయో విత్తనాలు మొలకెత్తలేదో వారికి మంగళవారం నుంచి తిరిగి కంపెనీ నుంచి వేరే బ్యాగులు ఇస్తామని డీలర్ రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. చెట్టుపైకి ఎక్కిన రైతు దాసరి రాజలింగం కిందికి దిగాడు. పలువురు రైతులు మాట్లాడుతూ పంట బాగా పండించి అప్పులు తీర్చుకోవాలనే ఆశతో రైతులు ముందుగా పొలాలను ట్రాక్టర్లతో దున్నించి, విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేస్తే ఒక్కసారి పొలం దున్నించడానికే వేల రూపాయలు ట్రాక్టర్ ఖర్చు అవుతుండగా, విత్తనాలు మొలకెత్తకపోవడంతో మళ్లీ దున్నించి తిరిగి విత్తనాలు వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.దీంతో ట్రాక్టర్ ఖర్చులు, విత్తనాల కొనుగోలు, కూలీల వేతనాలు, ఎరువులు వంటి అన్ని వ్యయాలు రైతులపై అదనపు భారంగా మారాయి అని అన్నారు. శివ్ శంకర్ విత్తనాల దుకాణం నుంచి కొనుగోలు చేసిన విత్తనాలు సరిగా మొలకెత్తలేదని. ఆరోపించారు.మార్కెట్ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీ విత్తనాల విక్రయాలపై వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.




## ఇంటి నుంచి వెళ్లిన డగే ఉత్తం ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల ఎదురుచూపులు

**భైంసా జులై 06 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



తానూర్ మండలం ఝరి (బి ) గ్రామానికి చెందిన డగే ఉత్తం పిబ్రవరి నెల 21 తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి ఇప్పటివరకు తిరిగి రాకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బంధువులు, స్నేహితులు, తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుటుంబ సభ్యులు తానూర్ పోలీస్ స్టేషన్ కు ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు కుటుంబం సభ్యులు తెలిపారు. మిస్సింగ్ వ్యక్తి ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు అని ఆ వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా కుటుంబ సభ్యులకు తెలియజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.తమ కుటుంబ సభ్యుడు క్షేమంగా తిరిగి రావాలని కుటుంబ సభ్యులు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు.

## హైలేరియా నిర్మలనకు ప్రజలు సహకరించాలి.. డాక్టర్ ప్రశాంత్

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



ఫైలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బనిగండ్లపాడులో ఫైలేరియా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈనెల 14వ తేదీ వరకు ట్రాన్స్మిషన్ మెంట్ సర్వే (టి ఏ ఎస్) నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఎర్రుపాలెం బనిగండ్లపాడు జమలపురం గ్రామాలలో జిల్లా అధికారులు గుర్తించిన ఈ గ్రామాలలో సర్వే ఉంటుందని, 20 ఏళ్లు నిండిన వారికి పరీక్షలు చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో 105 మందిని పరీక్షించి ఎవరికైనా ఫైలేరియా నిర్ధారణ అయితే చికిత్స అందిస్తామని తెలిపారు. ఇళ్ల చుట్టూ ప్రాంతాలలో దోమల నిర్మూలన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కాంతమ్మ, హెచ్ ఇ ఓ భాస్కరరావు, ల్యాబ్ టెక్నీషియన్ నస్రత్,హెల్త్ అసిస్టెంట్లు సాయి రెడ్డి, సుధాకర్, గాంధీ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఆశా కార్యకర్తలు సుధా, ధనలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ

మంథని జూలై 06 (మీడియా టుడే)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరిస్తూ నిష్పక్షపాతంగా పరిశీలిస్తున్నట్లు మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సమస్యల పరిష్కారానికి కేంద్ర బిందువుగా నిలిచిందని దరఖాస్తుదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపట్టిన సాదా బైనమా లపై పట్టాదారుల ఫోర్జరీ సంతకాలతో దరఖాస్తులు సమర్పిస్తున్న విషయమై కచ్చితంగా పరిశీలించి పట్టాదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. మంథని మండలం బిట్టుపల్లి, జిల్లెల్లపల్లి గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 56లోని 3 ఎకరాల 3 గుంటల భూమిపై ఫోర్జరీ సంతకాలతో సాదా బైనామ సమర్పించిన దరఖాస్తులను నిలిపివేయాలని కోరుతూ ఆధారాలతో సహా మహావాది సరోజినీ దేవి కుమారుడు సతీష్ కుమార్ ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించారు. అలాగే బిట్టుపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 68/1లోని 5 ఎకరాల 17 గుంటలు, 68/2లోని 4 గుంటల భూమి విషయంలో కూడా అన్ని రకాల ఆధారాలు సమర్పించినట్లు సతీష్ కుమార్ తెలిపారు.

## ఎస్ఐ ఆర్ ప్రక్రియకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో సహకరించాలి

**సర్‌ప్రక్రియకై ప్రతి రెండు డివిజన్ లకు ఒక సూపర్వైజర్ నియామకం,**

**అర్బన్ నియోకజకవర్గ- ఈఆర్ఓ కో ఆర్డినేటర్ నియామకం**

**అర్బన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ**

**నిజామాబాదు జులై 06 (మీడియా టుడే ప్రతినిధి):**




నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో బి ఎల్ ఎ సూపర్వైజర్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న సర్(రా×=) ప్రక్రియ కొరకు కాంగ్రెస్ పార్టీ నుండి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం లోని 301 బూత్ లకు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించడం జరిగిందని,ప్రతి రెండు డివిజన్ లకు ఒక సూపర్వైజర్ ను అంటే సుమారు పది బూత్ ల చొప్పున నియమించమని, నియోజకవర్గ కో ఆర్డినేటర్ నియమించమన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సమగ్ర ఓటర్ సర్వే పేరుతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన ఓట్లను తొలగించే కుట్రకు పాల్పడుతుందని ఎక్కడైతే కాంగ్రెస్ అనుకూలమైన ఓట్లు ఉంటాయో వాటిని తొలగించే ప్రయత్నం చేస్తున్నారని, కావున బూత్ లెవెల్ ఏజెంట్లు ఎక్కడ కూడా ఓట్లు డిలీట్ కాకుండా చూసుకునే బాధ్యత మీ పైన ఉంది అని అన్నారు. ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫామ్ లు అందేలా చూసి వాటిని ఎలా నింపాలో కూడా చెప్పాలని, ఫామ్ నింపే ప్రక్రియలు ఇబ్బందులు ఉన్నవారికి సహాయం చేయాలని ఆయన అన్నారు. బి ఎల్ ఏ లకు ఇన్చార్జిలుగా నియమించిన వారు వారి డివిజన్లోతో పాటు వారికి కేటాయించిన డివిజన్లో పర్యవేక్షించాలని ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ,ఎమ్మెల్సీ అర్బన్ , కో ఆర్డినేటర్ ఆకుల లలిత, కార్పొరేషన్ డీసీసీ ఉపాధ్యక్షులు విజయపాల్ రెడ్డి,సలీం,కోశాధికారి సకినాల శివ,జెండా గుడి చైర్మన్ ప్రమోద్ ,ప్రధాన కార్యదర్శులు ధర్మారం అవీన్, జిల్లెల రమేష్, సర్దార్ నరెంద్ర సింగ్, హర్షద్, అధికార ప్రతినిధి గోవర్ధన్,జియా,సీనియర్ నాయకులు ఉబెద్ బిన్ హందన్, కార్యదర్శులు శోభన్, వెంకటేష్,అబ్దుల్ వహీద్, , బంటు బలరాం, శ్రీశైలం, ముస్తఫా ఆల్కఫ్, చరణ్, అపర్ణ, నవాజ్ , తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుడాదు

### ప్రజావాణికి 131 ఫిర్యాదులు -కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాదు జులై 06 (మీడియా టుడే ప్రతినిధి):**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 131 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్, భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్న, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో 32 ఫిర్యాదులు
### పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**నిజామాబాద్ ( మీడియా టుడే )**
**సోమవారం 06:**
నిజామాబాదు నగరంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.హెచ్.ఒ , సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని , పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని అని తెలియజేశారు.వివిధ ఫిర్యాదు లకు సంబంధించిన 32 ఫిర్యాదు లను స్వీకరించారు.

## కొప్పునూరు పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూలై 6**
చిన్నంబావి:చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఆర్బీఎస్కే వైద్య బృందం పేర్కొంది. మండలంలోని కొప్పునూరు ప్రాథమిక పాఠశాలలో సోమవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బీఎస్కే) ఆధ్వర్యంలో విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ విద్యార్థులను పరీక్షించి దంత సమస్యలు, జ్వరం, దగ్గు, జలుబు తదితర ఆరోగ్య సమస్యలను గుర్తించి తక్షణ చికిత్స అందించారు. అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. పిల్లల శరీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం కీలకమని, పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు, ఉపాధ్యాయుడు జి. మధు, ఫార్మసిస్ట్ ఉమ, ఏఎన్ఎం స్వప్నతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అచ్చంపేట పబ్లిక్ క్లబ్ లో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం



**మీడియా టుడే అచ్చంపేట (జులై 6):**
నేడు మంగళవారం అచ్చంపేట పబ్లిక్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు అంగిరేకుల బిక్షపతి మరియు ప్రధాన కార్యదర్శి మనోహర్ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు.తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని,శ్రీ మహాలక్ష్మి మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ (ఈహెచ్ఎస్) సహకారంతో జూలై 7వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం నిర్వహించనున్నట్లు పబ్లిక్ క్లబ్, అచ్చంపేట అధ్యక్షులు అంగిరేకుల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి మనోహర్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ నేత్ర వైద్యుల బృందం కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సలహాలు అందించనుంది. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ప్రత్యేకంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి కంటి శస్త్రచికిత్స అవసరమైతే పూర్తిగా ఉచితంగా నిర్వహించబడుతుందని తెలిపారు. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన నేత్ర వైద్యం అందుబాటులోకి రానుందని. ఇట్టి ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరంలో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఉచిత సేవలను వినియోగించుకోవాలని పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా జూలై06(మీడియా టుడే)**
నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణానికి సంబంధించిన తుది దశ పనులను వేగవంతంగా పూర్తి చేసి, నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు తుది దశకు చేరుకున్న నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా భవనంలోని వివిధ విభాగాలు, కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, అంతర్గత రహదారులు, పార్కింగ్, పచ్చదనం, డ్రైనేజ్ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.భవన నిర్మాణానికి సంబంధించిన మిగిలిన పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు, అధికారులు, ఉద్యోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.తుది దశ పనులను వేగంగా పూర్తి చేసి నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి, తహసీల్దార్ విజయభాస్కర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూఎస్ ఎఫ్ ఐ నాయకుల ముందస్తు అరెస్ట్.



**మీడియా టుడే అచ్చంపేట (జూలై 6):**
అచ్చంపేటలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్డీఓ కార్యాలయం ముట్టడి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకుడు ఎండి.సయ్యదు పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని సయ్యద్ అన్నారు.

# ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి
## రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి.




**మీడియా టుడే నిర్మల్ జూలై 06, 2026**
ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ, డిజిటలైజేషన్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గడువులోగా ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఇప్పటివరకు పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ వివరాలు సమీక్షించారు. బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓలు) తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి ఫాం లు అందివ్వాలని అన్నారు. బిఎల్ఓ లు మాత్రమే ఫాంలు పంపిణీ చేయాలని, బిఎల్ఎ లు గానీ, ఇతర రాజకీయ పార్టీల వారికి గానీ ఎన్యుమరేషన్ ఫాం లు పంపిణీ చేసే అధికారం లేదని స్పష్టం చేశారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సందేహాలు నివృత్తి చేయడానికి అవసరమైతే అదనపు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎప్పటికప్పుడు వివిధ మీడియా మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. వీసీలో భాగంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ ప్రక్రియ పూర్తయిందన్నారు. అన్ని నియమాలు పాటిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహిస్తామని వివరించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన నాల్గవ విడత మెగా సర్జికల్ క్యాంపు

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 6):**
అచ్చంపేట నియోజకవర్గాన్ని విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిరంతరం చేస్తున్న కృషిలో భాగంగా అచ్చంపేట ఏరియా హాస్పిటల్ కు త్వరలోనే అన్ని వసతులు సమకూరుస్తున్నాంమని ప్రముఖ సీనియర్ వైద్యులు, అచ్చంపేట ఏమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.అచ్చంపేట ఏరియా హాస్పిటల్లో నిర్వహించిన నాల్గవ విడత మెగా సర్జికల్ క్యాంపు విజయవంతంగా పూర్తైందని,ఈ క్యాంపు ద్వారా ఇప్పటివరకు 300 మంది రోగులకు ఉచిత శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని తెలిపారు.ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్న మిగిలిన వారికి కూడా త్వరలో ప్రత్యేకంగా మరో రోజు మెగా సర్జికల్ క్యాంపు నిర్వహించి ఉచిత ఆపరేషన్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.అచ్చంపేటతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ మెగా సర్జికల్ క్యాంపును పెద్దఎత్తున వినియోగించుకొని నాణ్యమైన వైద్య సేవలు పొందారని,అచ్చంపేట నియోజకవర్గాన్ని విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ శ్రీనివాసులు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ తార సింగ్, డా. ప్రభు, డాక్టర్ మహేష్, ప్రతిప్ రాజ్, బాల్ సింగ్, ఇతర మహిళ డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నార.



## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి
### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా (మీడియా టుడే): జూలై 06, 2026**
ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగులందరూ తప్పనిసరిగా ప్రతి రోజూ ముఖ గుర్తింపు హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదవ రోజుకు చేరిన అధికారుల రిలే నిరాహార దీక్షలు
### - యాజమాన్యం స్పందించాలని డిమాండ్




**మణుగూరు,జూలై 6( మీడియా టుడే):**
కోల్ ఇండియాలో అమలవుతున్న పే అప్గ్రేడేషన్ను సింగరేణి అధికారులకు కూడా వర్తింపజేయాలని, గత రెండేళ్లుగా పెండింగ్లో ఉన్న పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి అధికారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి.కోల్ ఇండియాలో ఇప్పటికే పే అప్గ్రేడేషన్, పీఆర్పీ అమలు చేసినప్పటికీ, సింగరేణి అధికారులకు అదే ప్రయోజనాలు అందకపోవడం అన్యాయమని అధికారులు పేర్కొన్నారు. పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతోనే ఉద్యమం చేపట్టాల్సి వచ్చిందని తెలిపారు.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని అధికారుల సంఘం ప్రతినిధులతో చర్చలు జరిపి పే అప్గ్రేడేషన్, పీఆర్పీ బకాయిల సమస్యలను పరిష్కరించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఎనిమిదో రోజు రిలే నిరాహార దీక్షలో మల్లయ్య,వివేకానంద,విజయ్ పాల్,నరేష్,చంద్రకిరణ్,భాస్కర్ తదితర అధికారులు పాల్గొన్నారు. మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్, పర్సనల్, మెడికల్ తదితర విభాగాలకు చెందిన అధికారులు దీక్షకు సంఘీభావం తెలిపారు.

## వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును ను శాలువాతో ఘనంగా సత్కారం
### బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు పంగ మహేందర్రెడ్డి



**ఉప్పల్ జులై 6(మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ నియోజకవర్గం లోని మల్లాపూర్ వీఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ ను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంగ మహేందర్రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు, అలాగే ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు అనంతరం సివిల్ సప్లై హమాలీ సంఘం నాయకుల కు 18 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు, హమాలి సంఘం నాయకులతో కార్యకర్తలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న పంగ మహేందర్రెడ్డి, హమాలీ కార్మికుల సేవలను కొనియాడారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారుఈ కార్యక్రమంలో హమాలీ సంఘం ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ను వేగవంతం చేయాలి

**రేపటిలోగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ**
**100 శాతం పూర్తి చేయాలి**
**పంపిణీ చేసిన ప్రతి ఎన్యుమరేషన్ ఫారాన్ని బీఎల్వోలు తిరిగి సేకరించి ఆన్లైన్లో నమోదు చేయాలి**
**ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్వోలు మాత్రమే పంపిణీ చేయాలి**
**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి**




**ములుగు కలెక్టరేట్ జూలై06 (మీడియా టుడే)**
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి,వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ దాదాపు పూర్తయిందని, రాష్ట్రవ్యాప్తంగా రేపటిలోగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.ఇళ్లకు వెళ్లిన సమయంలో తాళం వేసి ఉంటే వాటిని 'అబ్సెంట్'గా నమోదు చేయాలని, అవసరమైతే తర్వాత మరోసారి సందర్శించి ఫారాలను అందజేయాలని సూచించారుపంపిణీ చేసిన ప్రతి ఎన్యుమరేషన్ ఫారాన్ని బూత్ లెవల్ అధికారులు తిరిగి సేకరించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసేలా డిజిటలైజేషన్ ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. తప్పుడు సమాచారం అందిస్తే ఆర్.పి.ఐ యాక్ట్ సెక్షన్ 31 ప్రకారం చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాన్ని ఎలా పూరించాలో వివరించడంలో ఇబ్బంది పడుతున్న బీఎల్వోలకు సూపర్వైజర్లు సహకరించాలని, ఎన్నికల నమోదు అధికారులు ,సూపర్వైజర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైన చోట అనుభవం ఉన్న వాలంటీర్లను నియమించి బీఎల్వోలకు సహకారం అందించాలని తెలిపారు.ప్రతి ఓటరికి ఒక ఎన్యుమరేషన్ ఫారాన్ని అందజేసి, పూరించిన ఫారాన్ని మాత్రమే తిరిగి తీసుకోవాలని, రెండు ఫారాలను ఒకేసారి తిరిగి తీసుకుంటున్నారనే వార్తలు వస్తున్నాయని, అలాంటి విధానం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుసరించరాదని స్పష్టం చేశారు. పూరించిన ఎన్యుమరేషన్ ఫారాలపై తప్పనిసరిగా ఓటర్ల సంతకాలు ఉండేలా చూడాలని ఆదేశించారు.ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్వోలు మాత్రమే పంపిణీ చేయాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు లేదా బూత్ లెవల్ ఏజెంట్లు ఫారాలను పంపిణీ చేయరాదని స్పష్టం చేశారు. ఓటర్ల చిరునామాలను గుర్తించడంలో మాత్రమే బీఎల్ఏలు బీఎల్వోలకు సహకరించవచ్చని తెలిపారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 98 శాతం పూర్తయిందని,మంగళవారం నాటికి 100 శాతం పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.
జిల్లాలో ఇప్పటివరకు 13.88 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని, ఫారాల పంపిణీ పూర్తవుతున్న నేపథ్యంలో డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పనితీరు తక్కువగా ఉన్న బూత్ లెవల్ అధికారులకు బీఎల్వోలు సూపర్వైజర్లు, వాలంటీర్ల సహకారాన్ని అందిస్తూ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, వారి సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియను కొనసాగిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికలనమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి, ఏఈఆర్ఓ తహసిల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల సూపరిండెంట్ సలీం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్లో భారీ చేరికలు

**బీరప్పగడ్డలో పలువురికి పార్టీ కండువాలు**
**- చెరువుల అభివృద్ధికి రూ.150 కోట్ల నిధులు**
**- అభివృద్ధితో ప్రజల్లో కాంగ్రెస్కు ఆదరణ**



**ఉప్పల్, జూలై 6 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రజా పాలన, అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఉప్పల్ కాంగ్రెస్ ఇన్చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షుడు ఆకిటి ఆగంరెడ్డి ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉపాధ్యాయురాలు కొల్లూరి ఉషారాణి, గవ్వల సంతోష్ కుమార్తో పాటు ఛత్రపతి శివాజీ యువజన సంఘం ప్రతినిధులు, పలువురు యువకులు కాంగ్రెస్లో చేరారు. వారికి పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఉప్పల్, కాప్రా చెరువుల అభివృద్ధి గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.150 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసి సుందరీకరణ పనులు చేపట్టిందని ఆయన తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ప్రజలను కాంగ్రెస్ వైపు ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో చెన్రెడ్డి రఘుపతి రెడ్డి, బజారు జగన్నాథ్ గౌడ్, నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, కంది శ్రవణ్ రెడ్డి, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, అమరేశ్వరి, ములకలపల్లి రాజేష్ ముదిరాజ్, పస్తం శ్రీరాములు, బొట్టు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# లాభల భాటలో పాలమూరు కోపరేటివ్ అర్బన్ బ్యాంకు.

**మహబూబ్‌నగర్, జూలై06, మీడియా టుడే ప్రతినిధి.**



మహబూబ్‌నగర్ నడిబొడ్డున 1998 లో ఏర్పడ్డ పాలమూరు కోపరేటివ్ అర్బన్ ఈ బ్యాంక్ 28 సంవత్సరాల్లోనే ఘననీయమయినా లాభల్లో నడుస్తుందని బ్యాంక్ చైర్మన్ కండె కుమారస్వామి తెలిపారు..ఈ ఆర్థిక సంవత్సరములో ఒక కోటి 29 లక్షలు నికర లాభం తో పాటు 55 కోట్ల రూపాయలు లోన్ గా సభ్యులకు ఇవ్వడం జరిగింది.. అంతే కాకుండా దాదాపు 60 కోట్ల డిపాజిట్ లు ఈ సంఘం సభ్యులతో సేకరించి.. దాదాపు 3.5 కోట్ల కు పైగా వాటాలు కలిగి సంఘం సభ్యుల కు 25% డివిడెంట్ ను ఇవ్వడం జరిగింది.. రాబోయే సంవత్సరాలల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ లోని జోగులాంబ గద్వాల్, వనపర్తి, నారాయణ పేట లో త్వరలోనే బ్రాంచ్ లు ఏర్పాటు చేస్తామని బ్యాంక్ చైర్మన్ శ్రీ కండె కుమారస్వామి తెలిపారు..ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా సహకార అధికారి కృష్ణ మాట్లాడుతూ లాభాల బాటలో ఉన్న ఈ పాలమూరు అర్బన్ బ్యాంక్ త్వరలో నే మల్టీస్టేట్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ గా ఆవిష్కరణ కావాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమం లో ఆడిట్ అధికారి కే టైటస్ పాల్, బ్యాంక్ సీఈఓ రాజేంద్ర కుమార్ సహకార శాఖ ఉద్యోగులు కల్పనా, దివ్య మరియు బ్యాంక్ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు..

# జూలై 10న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్

మీడియా టుడే అచ్చంపేట (జూలై 6):



ఈ నెల 10న 10న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు రోజు రోజుకూ తీవ్రమవుతున్నాయని, వాటి పరిష్కారం కోసం విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున జూలై 10న జరిగే బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలను వ్యతిరేకిస్తూ ఈ బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు.వామపక్ష విద్యార్థి సంఘాల ప్రధాన డిమాండ్లు:విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని,ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని,విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకురావాలి.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి.నాణ్యమైన, ఉచిత విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలి.జూలై 10న జరిగే విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు మరియు ప్రజాస్వామ్యవాదులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు మధు, ఆసిఫ్, లక్ష్మణ్ ప్రవీణ్ ప్రవళిక అనూష మరియు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డలో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

**- ఏడీఈకి వినతిపత్రం సమర్పించిన ఇర్షాద్ ఖాన్**

**- చిన్నారులు, పాదచారులకు ప్రమాదమని ఆందోళన**

**- వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్**



**ఉప్పల్, జూలై 6 (మీడియా టుడే ప్రతినిధి):** బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ ప్రధాన రహదారిలో బిగ్ బాస్కెట్ హబ్ సమీపంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా కిందకు వేలాడుతూ ప్రజలకు ప్రాణాపాయంగా మారాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ తెలిపారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎం. పరమేశ్వర్ రెడ్డి సహకారంతో హబ్సిగూడ సర్కిల్ ఏడీఈకి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ, విద్యుత్ తీగలు కిందకు వేలాడుతుండడంతో చిన్నారులు, వృద్ధులు, పాదచారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. విద్యుత్ స్తంభాలు, తీగలపై చెట్ల కొమ్మలు, తీగజాతి మొక్కలు పెరగడంతో వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్‌లు, విద్యుత్ అంతరాయాలు, అగ్నిప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత దృష్ట్యా అధికారులు వెంటనే ఘటనాస్థలిని పరిశీలించి వేలాడుతున్న విద్యుత్ తీగలను సురక్షితంగా పైకి ఎత్తడంతో పాటు చెట్ల కొమ్మలను తొలగించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఇర్షాద్ ఖాన్ తెలిపారు.

# సిరో ఫార్మా కంపెనీని ప్రారంభించిన మంత్రులు

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు

**మర్కూక్ జులై 06(మీడియా టు డే )**



మర్కుక్ మండల కేంద్రంలోని కర్కపట్ల గ్రామ సమీపంలో బయోటెక్ పార్క్ ఫేజ్- లో సిరో ఫార్మా ఆధ్వర్యంలో నిర్మితమైన అంకాలజీ మెడిసిన్ తయారీ కేంద్రాన్ని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు కలిసి ప్రారంభించారు. ముందుగా సిరో కంపెనీని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, ఆన్ కాలేజీ బ్లాక్ సందర్శించిన అనంతరం స్టేజి మీద జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇరువురు మంత్రులు మాట్లాడుతూ ఫార్మా రంగంలో భారతదేశానికి ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చింది హైదరాబాదు అని, హైదరాబాదుకు ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. దాన్ని కొనసాగించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి క్యాన్సర్ వ్యాధికి విరుగుడు కోసం రీసెర్చ్ మరియు మెడిసిన్ ల తయారీ చేపట్టడం గొప్ప విషయమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి భరోసానిచ్చే ఇలాంటి ప్రత్యేక ఫార్మా రీసెర్చ్ మరియు ఉత్పత్తుల కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రోత్సాహం కలిగిస్తుందని మాట్లాడారు. క్యాన్సర్ అనేది ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న అతి పెద్ద సమస్య అని, గ్రామీణ పట్టణ ప్రాంతాలనే తేడా లేకుండా ప్రజల్లో క్యాన్సర్ వ్యాధి విస్తరిస్తుందని అన్నారు. ఎంతోమంది ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మందులను కొనుగోలు చేయలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇలాంటి సమయంలో క్యాన్సర్ నివారణకు కొత్త మెడిసిన్ కనుక్కోవడం ఎంతో ఆనందకరమైన విషయమని, అది మన రాష్ట్ర హైదరాబాద్ వేదికగా అందించడం గొప్ప పరిణామం అని కొనియాడారు. క్యాన్సర్ నిరోధక మెడిసిన్ ను ప్రజలకు అందుబాటు ధరలో అందించాలని సిరో ఫార్మా కంపెనీ యాజమాన్యాలకు ఇరువురు మంత్రులు సూచించారు. భవిష్యత్తులో ఫార్మా రంగంలో సిరో కంపెనీ మరిన్ని విజయాలను అందుకొని రాష్ట్రానికి దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షిస్తూ యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.సిపి రష్మీ పెరుమాళ్ ఆర్డీవో చంద్రకళ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయమోహన్, ములుగు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ తాండ కనకయ్య గౌడ్ ఎంపీడీవో విక్రమ్ ఎమ్మార్వో సరిత మండల వ్యవసాయ అధికారి రాము మిషన్ భగీరథ ఎఈ భానుప్రియ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల రాములు, కర్కపట్ల గ్రామ సర్పంచ్ కవిత నర్సింలు, దామరకుంట సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్, చేబర్తి సర్పంచ్ రాకం యాదగిరి, ఇప్పలగూడెం సర్పంచ్ నాగిరెడ్డి,ఉపసర్పంచ్ అన్వర్, గ్రామ పాలకవర్గ సభ్యులు, నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా జరిగినట్టు నిరూపిస్తే దేనికైనా సిద్ధం

**భూపాలపల్లి గడ్డ రక్షకుడు ఎమ్మెల్యే గండ్ర సత్తన్న**

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్**

**అక్రమ ఇసుక రవాణాకు కేరాఫ్ అడ్రస్ గండ్ర వెంకటరమణారెడ్డి**

**గత పది సంవత్సరాలు భూపాలపల్లి నియోజకవర్గాన్ని దోచుక తిన్నది బిఆర్ఎస్ పార్టీ నాయకులు.**

**మాజీ ఎమ్మెల్యేగండ్ర వెంకటరమణారెడ్డి కుటుంబం**



**భూపాలపల్లి/టేకుమట్ల మీడియా టుడే జూలై 6** టేకుమట్ల మండలంలో ని బోర్నపల్లి వాగులో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అడ్డుకున్నట్టు వాళ్లు చేసుకుంటున్న ప్రచారం తప్పు. మండల కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం.కోటంచ గుడి నిర్మాణం కోసం అనుమతులతో ఇసుక తీసుకెళ్తా ఉంటే. అభివృద్ధిని చూసి ఓర్వలేక అడ్డుకొని రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూడడం దుర్మార్గం అని సతీష్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఈరోజు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్. సర్పంచ్ లు.నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గండ్ర వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వెంకట్రావుపల్లి (బి).కాల్వపల్లి లో కమిషన్లకు కక్కుతి పడి ఇసుక క్వారీలు ఏర్పాటు చేసి ఈ ప్రాంతని ఎడారిగా మార్చే ప్రయత్నం చేస్తే.అడ్డుకున్న నాయకుడు గండ్ర సత్తన్న. కాంగ్రెస్ పార్టీ నాయకులం అని ఈ సందర్భంగా గుర్తు చేసున్నం. అక్రమ ఇసుక రవాణా.అక్రమ పెట్రోల్.రవాణా అక్రమ కలప రవాణాకు కేరాఫ్ అడ్రస్ గండ్ర వెంకటరమణారెడ్డి అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పెరమండ్ల మొగిలి.నేరెళ్ల రామకృష్ణ.నాంపల్లి వీరేశం.తోట సాగర్.పొన్నం సాంబయ్య. అంబాల కిరణ్.కుర్రె మల్లయ్య. మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య.మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్.మాజీ సర్పంచులు చింతలపల్లి స్వామి రావు.అరకొండ రాజయ్య.గ్రామ శాఖ అధ్యక్షులు ఈసంపల్లి పోశాలు.డ్యాగర మల్లేష్. నాయకులు నేరెళ్ళ కుమార్.దేవేందర్.రాజేందర్. తదితరులు పాల్గొన్నారు

# యువత డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



**నిజామాబాదు జులై 06 (మీడియా టుడే ప్రతినిధి):** జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి , పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మారెడ్డి వనిత అధ్యక్షతన శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో "విద్యార్థుల సమ్మేళనం" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్ కులాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.అఖండ భారత నిర్మాణానికి పునాదులు వేసిన గొప్ప దేశభక్తుడు, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ని స్మరించుకోవడం మనందరి బాధ్యత. వారి జీవితం నేటి యువతకు ఆదర్శం.డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వ్యక్తిత్వం అసాధారణమైనది. కేవలం 33 ఏళ్ల అతి చిన్న వయసులోనే విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ కావడమే ఆయన మేధస్సుకు నిదర్శనం. వయసు చిన్నదైనా, ఆలోచన గొప్పగా ఉంటే ఏ శిఖరాన్నైనా అధిరోహించవచ్చని ఆయన మనకు నిరూపించారు.'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ చలేంగే' అని గర్జించిన ధీశాలి ఆయన. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఒకే దేశం - ఒకే రాజ్యాంగం - ఒకే ప్రధాని అన్న ఆయన ఆశయం, నేడు ఆర్టికల్ 370 రద్దుతో సాకారమైంది. ఇది ఆయనకు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి.దేశ విభజనను, పాకిస్తాన్ ఏర్పాటును గట్టిగా వ్యతిరేకించిన ఏకైక గొంతుక ఆయనది. బెంగాల్ విభజన జరిగినప్పుడు, పశ్చిమ బెంగాల్‌ను భారత్‌లో భాగంగా ఉంచడంలో ఆయన చూపిన పట్టుదల, పోరాటపటిమ మరువలేనివి. అలాగే, దేశం మొత్తానికి ఒకే విధమైన పౌర స్మృతి (Uniform Civil Code) ఉండాలని ఆయన బలంగా వాదించారు.స్త్రీ విద్యపై ఆయనకు అపారమైన నమ్మకం ఉండేది. ఒక మహిళ విద్యావంతురాలైతే, ఆ కుటుంబమే కాదు, సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందని ఆయన నమ్మేవారు.నేడు మనం టెక్నాలజీ యుగంలో ఉన్నాం. ~×~ , డిజిటల్ టూల్స్‌ను ఉపయోగించుకుని మీరంతా గ్లోబల్ సిటిజన్స్‌గా ఎదగాలి. ముఖర్జీ గారు చెప్పిన 'స్వదేశీ' స్ఫూర్తిని తీసుకుందాం. స్థానిక వనరులను వాడుకుంటూ, కొత్త ఆవిష్కరణలు చేద్దాం. ఆయన కలలుగన్న స్వదేశీ ఆర్థిక విధానానికి నేడు 'మేక్ ఇన్ ఇండియా' తోడై, భారత్ 'ఆత్మనిర్భర్ భారత్'గా దూసుకుపోతోంది.క్రమశిక్షణ, దేశభక్తి, నిరంతర అభ్యాసం - ఇవే మీ ఆయుధాలు. మీరు కేవలం విద్యార్థులు మాత్రమే కాదు, రేపటి భారతదేశాన్ని నిర్మించే శిల్పులు" అని ఆయన పేర్కొన్నారు.డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, విద్యార్థులంతా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గద్దె భూమన్న, పోతన్ కార్ లక్ష్మీనారాయణ, నగ్గోల్ల లక్ష్మీనారాయణ, ప్రమోద్ కుమార్, నిమ్మల శ్రీనివాస్, రాంచందర్, జ్యోతి, సవిత ఉప్పు, వర లక్ష్మి, వైష్ణవి , బిలోజి నాయక్, బొబ్బిలి వేణు, ఓం సింగ్, పురుషోత్తం, చింత శ్రీనివాస్ రెడ్డి, పుట్ట వీరేందర్, పిల్లి శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# కల్వకుర్తిలోని ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న భోజన వంట సిబ్బంది ఇష్టారాజ్యం

**మెనూ పాటించకుండా విద్యార్థుల ఆరోగ్యంతో వంట సిబ్బంది చెలగాటం.**

**వంట సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఫిర్యాదు.**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జులై 06** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ఆరోపించారు.. సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డులోని ప్రాథమిక పాఠశాలను మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,స్థానిక వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసే సిబ్బంది విధుల పట్ల తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కల్వకుర్తి మండల విద్యాశాఖ అధికారి శంకర్ నాయక్ ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం వంట చేయకుండా మధ్యాహ్న భోజన వంట సిబ్బంది తమ ఇష్టం వచ్చినట్లుగా ఆహారం తయారు చేసి విద్యార్థులకు వడ్డిస్తున్నారని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన వంట సిబ్బంది ఇష్టారాజ్యం వల్ల నిరుపేద విద్యార్థులకు సరైన భోజనం అందక ఆకలితో ఇబ్బంది పడుతున్నారని నాణ్యత లేని ఆహారం వల్ల వారి ఆరోగ్యంపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో, ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న మధ్యాహ్న భోజన వంట సిబ్బందిపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోని మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించేలా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు.

**కల్వకుర్తి మండల విద్యాధికారి స్పందన...**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట సిబ్బంది ఇష్టారాజ్య వ్యవహారంపై కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ చేసిన ఫిర్యాదును స్వీకరించిన మండల విద్యాధికారి శంకర్ నాయక్ స్పందిస్తూ తక్షణమే ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల భోజన విషయంలో ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న మధ్యాహ్న భోజన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి,నాయకులు సోఫీ,దున్న సురేష్,పడకంటి వెంకటేష్,మహేష్,తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ సాయంతో పేదల కుటుంబాలకు ఊరట

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 06** : ఆపత్కాలంలో ఆరోగ్యం బాగాలేక ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఊరటనిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో ఆయన 26వ విడుత సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆపత్కాలంలో ఎంతో ఊరటనిచ్చే పథకమని అన్నారు. వైద్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా అర్హులైన వారికి ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు ఇల్లంతకుంట మండలానికి సీఎంఆర్ఎఫ్ 26వ విడతలో 91 మందికి 26,17,000 రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో అందజేస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావాలంటే నెలల తరబడి వేచి చూడాల్సి వచ్చేదని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారదర్శకంగా, సత్వరంగా చెక్కులు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు, ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. బాధితులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ సురేష్ కుమార్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, కె.అంతగిరి, మామిడి రాజు, నేరెళ్ల విజయ్ గౌడ్, నవీన్ కుమార్, బొలవేణి రమేశ్, కాత మల్లేశం, మాధవరెడ్డి,వంచ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బాలికల పాఠశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆయన తరగతి గదిలో బాలికల ప్రతిభను పరీక్షించారు. పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను గురించి బాలికలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజన పథకం కింద అందిస్తున్న భోజనాలు, వంటల రుచుల గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలికలతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు.

## డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, అమీన్ పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 6 :**



డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బసవ లక్ష్మీనారాయణతో కలిసి అమీన్ పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ పాల్గొని డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమీన్ పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, "డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి త్యాగం, జాతీయవాద భావజాలం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం. దేశ సమగ్రత కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన ఆశయాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలి." అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ఈర్ల నిఖిల్ ముదిరాజ్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో 'నేను సైతం' సీసీటీవీ కెమెరాల ప్రారంభం

**- మీ సురక్ష కార్యక్రమంలో భాగంగా 16 సీసీటీవీల ఏర్పాటు**

**- అన్నపూర్ణ కాలనీలో ప్రారంభించిన ఏసీపీ వెంకట్ రెడ్డి**

**- ప్రజల భాగస్వామ్యంతో భద్రత మరింత బలోపేతం**

**ఉప్పల్, జూలై 6 (మీడియా టుడే ప్రతినిధి):**




మీ సురక్ష కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్‌లోని అన్నపూర్ణ కాలనీలో ఏర్పాటు చేసిన 16 'నేను సైతం' సీసీటీవీ కెమెరాలను ఉప్పల్ ఏసీపీ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ ధనంజయ్, ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల భాగస్వామ్యంతో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పాటు లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి కాలనీలో ప్రజలు ముందుకు వచ్చి సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. స్థానికులు కార్యక్రమంలో పాల్గొని పోలీసు శాఖ చేపడుతున్న మీ సురక్ష కార్యక్రమాన్ని అభినందించారు.

## ప్రజావాణి పిర్యాదులను సత్వరం పరిష్కరించాలి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.

**-ప్రజావానికి 132 ఫిర్యాదుల స్వీకరణ.**

**ప్రజావాణిలో అర్జిదారుల నుండి వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని.**

**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులకు ఆదేశించారు.**

**మహబూబ్‌నగర్. జూలై06 మీడియా టుడే ప్రతినిధి:-**



సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టో మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను సావధానంగా విన్నారు. ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అర్జిదారులకు ఆమె వారికి భరోసా ఇచ్చారు. ఈ ప్రజావాణిలో మున్సిపల్, పంచాయతీరాజ్, జిల్లా సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి శాఖ, ప్రణాళిక శాఖ, విద్యుత్ శాఖ, విద్య, వైద్య ఆరోగ్యం , అటవీ, గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 132 వినతులను అధికారులు స్వీకరించారు.

## అడవి పంది వేట కేసులో ఇద్దరికి రిమాండ్

**వరంగల్ జిల్లా బ్యూరో , జూలై 06,మీడియా టుడే.**




అడవి పంది వేట కేసులో అరెస్టు చేసిన ఇద్దరు నిందితులను ఆదివారం నర్సంపేట న్యాయస్థానంలో అధికారులు హాజరుపరిచారు. కేసును పరిశీలించిన న్యాయస్థానం నిందితులు అంబి సారంగం, రాయపురం స్వామిలను జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపుతూ ఆదేశాలు జారీ చేసింది. నిందితులు ఖానాపూర్ మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన వారని అధికారులు తెలిపారు. ఘటనపై వన్యప్రాణి సంరక్షణ చట్టం--1972 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

## ఆలేరు హ్యాండ్‌లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నిక ఏకగ్రీవం



**మీడియా టుడే, జూలై06/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు హ్యాండ్‌లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నిక ఏకగ్రీవంగా తొమ్మిది మంది ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి అర లక్ష్మి ప్రకటించారు. మొత్తం తొమ్మిది డైరెక్టర్ పదవులకుగాను 11నామినేషన్లు రాగా సోమవారం రోజు ఇద్దరు బింగి రవి, ఎలగందుల వెంకటేశ్వర్లు విత్ డ్రా చేసుకోవడంతో 9 మంది మిగలడం వలన ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్టు ఆమె తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన డైరెక్టర్లు:(1)దాసి శంకర్,(2)అందె రాములు,(3)యెల గందుల ఉమా రుషి,(4)గాడిపల్లి రమేష్,(5)బింగి నర్సింలు,(6)అంకం మల్లేశం,(7)చింతకింది రంగ,(8)యెలగంధుల పద్మ (మహిళా కేటగిరీ),(9)భేతి భాగ్య (మహిళా కేటగిరీ),ఎన్నికైనట్లు తెలిపారు.

# జునోసిస్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.**



**మహబూబ్‌నగర్. జూలై06(మీడియా టుడే ప్రతినిధి):-**

జునోసిస్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, దీనిపై ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపునిచ్చారు. ప్రపంచ జునోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే జునోసిస్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా అనేక ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, స్థానిక సంస్థలు, రెవెన్యూ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జునోసిస్ వ్యాధుల నివారణలో ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని ఆమె అన్నారు. జంతువుల నుంచి మనుషులకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంక్రమించే వ్యాధులను జునోసిస్ వ్యాధులు అంటారని కలెక్టర్ వివరించారు. వైరస్‌లు, బ్యాక్టీరియా, పరాన్నజీవులు, శిలీంధ్రాల ద్వారా ఈ వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. వ్యాధిగ్రస్త జంతువులతో ప్రత్యక్ష సంబంధం, జంతువుల కాట్లు లేదా గీతలు, కలుషితమైన పాలు, మాంసం, గుడ్లు వంటి ఆహార పదార్థాల వినియోగం, జంతువుల విసర్జనలు, మూత్రం, రక్తంతో సంబంధం, అలాగే దోమలు, పేలు, ఈగలు వంటి వాహకాల ద్వారా ఈ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని చెప్పారు. రేబీస్, బ్రూసెల్లోసిస్, లెప్టోస్పిరోసిస్, ఆంథ్రాక్స్, బర్డ్ ఫ్లూ, స్వైన్ ఫ్లూ వంటి వ్యాధులు ప్రధాన జునోసిస్ వ్యాధులుగా గుర్తించబడినట్లు ఆమె తెలిపారు. ప్రజలు తమ పెంపుడు జంతువులకు సకాలంలో టీకాలు వేయించాలని, జంతువులను తాకిన తర్వాత తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. పాలను బాగా మరిగించిన తరువాతనే వినియోగించాలని, మాంసం, గుడ్లను పూర్తిగా ఉడికించి తీసుకోవాలని తెలిపారు. అనారోగ్యంతో ఉన్న లేదా చనిపోయిన జంతువులను నేరుగా తాకకుండా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పశువుల షెడ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు దోమలు, ఈగలు, పేలు వంటి వాహకాల నియంత్రణ చర్యలు చేపట్టాలని, పెంపుడు జంతువుల ఆరోగ్యాన్ని పశు వైద్యుల ద్వారా ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని కోరారు. జునోసిస్ వ్యాధులను నిరోధించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రజలలో విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. శివానంద స్వామి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# బాల్ నగర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**జిల్లా విద్యాశాఖ అధికారి ఐ విజయ కుమారి**

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి**

బాలానగర్ మండలము లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్నిఆకస్మికంగా సందర్శించారు. జిల్లా విద్యాశాఖ అధికారి బాలికలకు అందుతున్న వసతి సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పుస్తకములు, నోటు పుస్తకములు అందినాయ లేదా తెలుసుకున్నారు. వంటవారిని మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ ను పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించినారు. ఈగలు దోమలు రాకుండా చెత్తను ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ వాళ్లకు అందించాలని కోరినారు. నైట్ డ్యూటీ సి ఆర్ టి మరియు పిజిసిఆర్టి ద్వారా స్టడీ అవర్స్ గురించి తెలుసుకున్నారు జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, అందరూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ప్రభుత్వము కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలకు గాను అన్ని వసతులు సౌకర్యాలు కల్పిస్తుంది. అర్హత కలిగిన విషయ నిపుణులైన ఉపాధ్యాయులచే బోధన ఇస్తున్నాము. భయము లేని, సేఫ్టీ సెక్యూరిటీ కలిగిన మంచి వాతావరణంలో విద్యను అందిస్తున్నాం. కావున విద్యార్థులందరూ బాగా చదువుకొని పాఠశాలకు జిల్లాకు



రాష్ట్రానికి మంచి పేరు తేవాలని సూచించారు.

# ఆత్మీయ వీడ్కోలు



**రాయికల్-మీడియా టుడే-జూలై 6:**

రాయికల్ మండలం వడ్డెరకాలనీ గ్రామ పంచాయతీ కార్యదర్శి వెల్ది దివ్యజ్యోతి బదిలీపై వెళ్తున్న సందర్భంగా సోమవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, పాలకవర్గం, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యదర్శి మహమ్మద్ అమీర్‌కు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దివ్యజ్యోతి గ్రామ అభివృద్ధికి చేసిన కృషి ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోదాసు రాజేష్, వార్డు సభ్యులు బోదాసు లక్ష్మి, వెంకటి, సూర మాధురి, మురళి, పల్లపు అశోక్, బోదాసు రాజేశ్వరి, రాజారెడ్డి, పల్లపు వెంకట్, బోదాసు వెంకవ్వ, రాజయ్య, బోదాసు లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ మన్నెగుండ్ల వెంకమ్మ-నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు బేతి మోహన్, ఉపాధ్యాయులు నవ్యశ్రీ, కారోబార్ జలంధర్, అంగన్వాడీ బియ్యని సుజాత, ఆశవర్కర్ సుమలత, గ్రామ పెద్దలు అల్లెపు గంగాధర్, దేవల్ల నర్సయ్య, వివోఏ రోజా తదితరులు పాల్గొన్నారు.

## డీఎల్‌హెచ్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రూడావత్ రఘునాయక్ జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, టిఫిన్ పంపిణీ**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**

డీఎల్‌హెచ్‌ఎస్‌ఎస్ (డాడీ లంబాడి హక్కుల సాధన సమితి) వ్యవస్థాపక అధ్యక్షులు రూడావత్ రఘునాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు, క్యాన్సర్ మరియు క్షయ (టీబీ) వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, టిఫిన్, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవత్ కాళీదాస్, జిల్లా కార్యదర్శి రత్నావత్ దినేష్, జిల్లా కోశాధికారి రత్నావత్ ఉపేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాడ్పోడ్ శేఖర్, దుంగ్రోత్ విక్కీ, రాష్ట్ర కార్యదర్శి దుంగ్రోత్ శేఖర్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ధోణవాన్ శ్రీనివాస్, తాజ్ నోత్ వెంకట్ తదితరులు సహకరించారు.



## ఇనుప గిల్లల ట్రాక్టర్లతో తార్ రోడ్లకు ముప్పు రైతు బాధ్యతాయుత చర్య ఆదర్శం

**మీడియా టుడే, జూలై06/ఆలేరు ఆర్సీ:**



వ్యవసాయ అవసరాలు ఒకవైపు,కోట్ల రూపాయల ప్రజాధనం మరోవైపు. అవగాహనతోనే సమస్యకు పరిష్కారం. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఏడాది కోట్ల రూపాయల ప్రజాధనంతో తార్ రోడ్లను నిర్మిస్తున్నప్పటికీ, అవి పూర్తిస్థాయిలో ప్రజలకు ఉపయోగపడక ముందే దెబ్బతింటున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటల సాగు సమయంలో బురద నేలల్లో పని చేసేందుకు ట్రాక్టర్లకు అమర్చే ఇనుప గిల్లలు (×తీశీఅ ాబస్త్రం) తార్ రోడ్లపై నడవడం వల్ల రోడ్డు ఉపరితలం చీలిపోవడం, గాట్లు పడటం, కంకర బయటకు రావడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఫలితంగా కొత్తగా వేసిన రహదారులు కొద్ది రోజుల్లోనే పాడైపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. అయితే ఈ పరిస్థితికి రైతులను మాత్రమే బాధ్యులుగా చేయడం కూడా సమంజసం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ పనులు పూర్తిచేయడానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడం, ట్రాక్టర్‌ను పొలం నుంచి మరో ప్రాంతానికి తరలించాల్సిన అవసరం ఉండటం వల్ల రైతులు తప్పనిసరి పరిస్థితుల్లోనే ఇనుప గిల్లలతో తార్ రోడ్లపై ప్రయాణిస్తున్నారు. రైతుల జీవనాధారం వ్యవసాయమే కావడంతో వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం కూడా ఆచరణ సాధ్యం కాని అంశంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ చర్యలతో పాటు రైతుల స్వచ్ఛంద బాధ్యత కూడా ఎంతో కీలకం. ఈ నేపథ్యంలో ఈ ఫోటోలో కనిపించిన రైతు తన ట్రాక్టర్ వల్ల రోడ్డుకు నష్టం జరగకుండా తీసుకున్న జాగ్రత్తలు స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నాయి. వ్యక్తిగత అవసరాల కంటే ప్రజా ఆస్తి పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చిన ఆయన చర్య ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. రోడ్లు పాడవడం వల్ల మళ్లీ మరమ్మతుల కోసం ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడటమే కాకుండా, ప్రజలకు రవాణా ఇబ్బందులు, ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోంది. గ్రామీణాభివృద్ధికి రహదారులు కీలకమైన నేపథ్యంలో వాటి సంరక్షణ ప్రభుత్వంతో పాటు ప్రజలందరి బాధ్యత అనే అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. వ్యవసాయ అవసరాలు, ప్రజా ఆస్తి సంరక్షణ రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ, ఇనుప గిల్లలను తాత్కాలికంగా తొలగించడం, రబ్బరు ప్యాడ్లు వినియోగించడం లేదా సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించడం వంటి చర్యలు అమలు చేస్తే ఈ సమస్యకు గణనీయమైన పరిష్కారం లభించే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజా ధనంతో నిర్మించిన రహదారులను కాపాడటం ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదు,వాటిని వినియోగించే ప్రతి పౌరుడి బాధ్యత కూడా.

## సర్పంచ్ భూక్య సంతోష్ ఆహ్వానం మేరకు హాజరైన మాజీ మంత్రి,మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్

**మీడియా టుడే, జూలై06/ ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం జ్యోతిరామ్ తండ గ్రామ పంచాయతీకీ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ భూక్య సంతోష్ ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్లిన మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులుని మరియు మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణిని సర్పంచ్ సన్మానించడం జరిగింది. అనంతరం వారిరువురూ సర్పంచిని కూడా సన్మానించడం జరిగింది. సర్పంచి ఆతిథ్యం స్వీకరించడం జరిగింది.

# మహబూబ్ నగర్‌లో ట్రిబుల్ ఐటీ క్యాంపస్ నిర్మాణానికి రూపకల్పన సిద్ధం

## -ప్రభుత్వ విప్, యేన్నం శ్రీనివాస్ రెడ్డి.



**మహబూబ్‌నగర్. జూలై06( మీడియా టుడే)**
మహబూబ్ నగర్ నగరంలో ప్రతిపాదిత ట్రిబుల్ ఐటీ కళాశాల క్యాంపస్ నిర్మాణానికి సంబంధించి రూపొందించిన సైట్ లేఅవుట్ ప్లాన్‌ను ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. టీజీ ఈ డబ్లు ఐ డి సి మేనేజింగ్ డైరెక్టర్ ఘనపతి రెడ్డి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షఫీ మరియు అధికారులతో కలిసి పరిశీలించారు. తెలంగాణ ఎడ్యుకేషన్ ‌ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ టీజీ ఈ డబ్లు ఐ డి సి ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్ట్‌ను సమగ్రంగా రూపకల్పన చేశారు. ట్రిబుల్ ఐటీ కళాశాల క్యాంపస్ "ప్రైడ్ ఆఫ్ మహబూబ్ నగర్" గా ఉండనున్నదని , సుమారు 6 వేల మంది విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం 40 ఎకరాల విస్తీర్ణంలో , 3.50 లక్షల స్కార్పిట్ తో నిర్మించనున్న ఈ ట్రిబుల్ ఐటీ క్యాంపస్, బెంగళూరు--హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌ఎచ్-44) సమీపంలో ఏర్పాటు చేయనుండటంతో రవాణా సౌకర్యం సులభంగా అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రాజెక్ట్‌లో భాగంగా అడ్మినిస్ట్రేషన్ బ్లాక్, అకాడమిక్ బ్లాక్స్ పియుసి భవనాలు నిర్మించనున్నారు. విద్యార్థుల వసతి కోసం బాలురు, బాలికలకై వేర్వేరు హాస్టల్ భవనాలు ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా కిచెన్ ‌ డైనింగ్ హాళ్లు, సూపర్ మార్కెట్, హెల్త్ కేర్ సెంటర్, సెక్యూరిటీ బ్లాక్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని లైబ్రరీ, ఆధునిక ల్యాబొరేటరీలు, ఆడిటోరియం, ఓపెన్ థియేటర్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్లు, గెస్ట్ హౌస్, ఫ్యాకల్టీ క్వార్టర్స్ వంటి సదుపాయాలను కూడా ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థుల క్రీడా అభివృద్ధి కోసం విస్తృతమైన క్రీడా మైదానాలు, బాస్కెట్‌బాల్ మరియు వాలీబాల్ కోర్టులు కూడా ప్రణాళికలో భాగంగా ఉన్నాయి. క్యాంపస్ అంతటా విశాలమైన అంతర్గత రోడ్లు నిర్మించనున్నారు. తాగునీటి సదుపాయం కోసం బోర్‌వెల్స్, వాటర్ ట్యాంకులు, అలాగే పారిశుధ్యానికి సంబంధించిన సెప్టిక్ ట్యాంకులు వంటి మౌలిక వసతులను సమగ్రంగా కల్పించనున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత మహబూబ్ నగర్ జిల్లాలో విద్యా రంగానికి కొత్త దిశానిర్దేశం అవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. పేర్కొన్నారు. ఐ. ఐ. ఐ. టి క్యాంపస్ స్థాపనతో స్థానిక విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి రావడంతో పాటు, జిల్లాకు విద్యా కేంద్రంగా గుర్తింపు పెరగనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎస్ఐఆర్ లో డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్: మీడియా టుడే,జూలై 06:**
రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్ ) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లతో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) పురోగతిపై సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 25వ తేదీ నుంచి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు వివరాలు నమోదు చేసిన తర్వాత తిరిగి తీసుకొని సంబంధిత బిఎల్ఓ యాప్ లో డిజిటలైజేషన్ చేపట్టాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలలో ఓటర్ల వివరాల నమోదుకు వాలంటీర్లను ఉపయోగించుకొని ఓటర్లకు సహాయ పడాలని తెలిపారు. డిజిటలైజేషన్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఈ నెల 20 వ తేదీ నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. డిజిటలైజేషన్ పూర్తయిన తర్వాత పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని, సూచించారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా తప్పుడు సమాచారం సమర్పిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లు, వాలంటీర్లు సహాయం అందించాలని తెలిపారు.




**ఆదేశాలకు అనుగుణంగా పూర్తి చేస్తాం**

భారత ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ఎస్ ఐ ఆర్ లక్ష్యం పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ 99.3 శాతం పూర్తి చేశామని వెల్లడించారు. బీ ఎల్ ఓ లకు ఇప్పటికే శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయించామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖితారెడ్డి, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బైక్‌తో ఢీకొట్టి వ్యక్తిపై దాడి నిందితుడికి రిమాండ్




**వరంగల్ జిల్లా ప్రతినిధి, జూలై06, మీడియా టుడే**

రోడ్డు ప్రమాదానికి కారణమై, బాధితుడు ప్రశ్నించాడనే ఆగ్రహంతో అతనిపై దాడికి పాల్పడిన వ్యక్తిని గీసుగొండ పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది. గీసుగొండ మండలం మచ్చాపురం గ్రామానికి చెందిన బాల్తా బుచ్చిబాబు గత మే 21న సాయంత్రం కిరాణా దుకాణానికి వెళ్లి తిరిగి వస్తుండగా, మచ్చాపురం--ఎలుకుర్తి రహదారిపై అదే గ్రామానికి చెందిన కంబాల వెంకటేష్ తన ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ బుచ్చిబాబును ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంపై బుచ్చిబాబు ప్రశ్నించగా, వెంకటేష్ ఆగ్రహంతో దుర్భాషలాడి చేతులతో వెన్ను, భుజాలపై దాడి చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం సమీపంలో ఉన్న రాయితో ఎడమ కాలి పాదంపై కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని వివరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన గీసుగొండ పోలీసులు నిందితుడు కంబాల వెంకటేష్‌ను అరెస్ట్ చేశారు. సోమవారం న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించడంతో అతడిని జైలుకు తరలించినట్లు సీఐ డి. విశ్వేశ్వర్ తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలి

**రాయికల్-మీడియా టుడే-జూలై 5:**
రాయికల్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో ఆదివారం సఖి సంకల్ప మహిళా కమ్యూనిటీ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. మొత్తం 15 వ్యాపార స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు సంస్థ వ్యవస్థాపకురాలు సుకన్య సిద్ధార్థ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమలోని ప్రతిభను వెలికితీసుకుని స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. స్టాల్స్‌లో మహిళల చేత తయారైన వస్తువులు, హ్యాండీక్రాఫ్ట్స్, జూట్ ఉత్పత్తులు, గృహోపయోగ వస్తువులు, ఫ్యాషన్ ఉత్పత్తులు తదితర వాటిని ప్రదర్శనతో పాటు విక్రయానికి ఉంచినట్లు పేర్కొన్నారు. సఖి సంకల్ప సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు డిజిటల్ స్కిల్స్, కంప్యూటర్ కోర్సులు, బ్యూటీషియన్, టైలరింగ్, జూట్ బ్యాగ్ తయారీ, సోషల్ మీడియా ప్రమోషన్, ఈ-కామర్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్క్ ఫ్రం హోమ్ అవకాశాలు వంటి పలు రంగాల్లో శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా త్వరలో రాయికల్‌లో సఖి సంకల్ప ఆధ్వర్యంలో జూట్ బ్యాగ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు సుకన్య సిద్ధార్థ్ వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పర్యావరణ హిత ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా పారిశ్రామికవేత్తలు,



స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొనిస్టాల్స్‌ను సందర్శించి నిర్వాహకులను అభినందించారు.

# మౌలిక వసతులు కరువు





**రాయికల్-మీడియా టుడే-జూలై 6:**
రాయికల్ గ్రామ పంచాయతీ నుంచి మున్సిపల్ గా మారి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి కొన్ని వార్డులలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి మౌలిక వసతులు లేవు. పట్టణంలోని మూడో వార్డులో సిసి రోడ్లు లెకపోవడంతో చిన్న పాటి వర్షానికే రోడ్లు బురదగా మారి నడవడం కూడా కష్టంగా మారుతుంది. డ్రైనేజీ లేకపోవడంతో మురుగు నీరు నిల్వతో దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడే ప్రమాదం ఉందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీకి చెల్లించే పన్నులు సకాలంలో చెల్లిస్తున్న కనీస వసతులు మాత్రం పాలకవర్గం కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# సిపిఎస్ జన జాగరణ యాత్రను విజయవంతం చేద్దాం

**టీఎస్ సిపిఎస్ఈయు ఆఆఆఆఆ జిల్లా అధ్యక్షులు రేగుల సంజీవ్**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్: మీడియా టుడే, జూలై 06:**
టీ ఏస్ సి పి ఏస్ ఈ యు (ఆఆఆఆఆ) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రేగుల సంజీవ్ ఆధ్వర్యంలో సోమవారం రోజు కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయనైనది ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో ఈ నెల 27 వ తేదీన నిర్వహించనున్న సిపిఎస్ జన జాగరణ యాత్రను అత్యంత విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మా నించనైనది ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కత్తి రమేష్, జిల్లా నాయకులు కవిత, ప్రత్యూష రెడ్డి, కవిత, భవాని, తిరుపతి మహేష్, భాస్కర్ రెడ్డి తదితర జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# ఎస్సీ బాలికల హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలి

**మంత్రి శ్రీధర్‌బాబుకు ఎస్ఎఫ్ఐ వినతి**

**విద్యార్థినుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**



**చేవెళ్ల, జూలై 6 (మీడియా టుడే)**
చేవెళ్లలోని ఎస్సీ బాలికల హాస్టల్‌కు వెంటనే సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్‌కుమార్ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. 2018లో మంజూరైన ఎస్సీ బాలికల హాస్టల్ ఇప్పటికీ అద్దె భవనంలోనే కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత భవనం లేకపోవడంతో విద్యార్థినులకు కనీస వసతి, మౌలిక సదుపాయాలు అందడం లేదని, దీంతో వారి విద్యాభ్యాసం దెబ్బతింటోందని అన్నారు. కొందరు విద్యార్థినులు ఇబ్బందుల కారణంగా చదువుకు దూరమవుతున్న పరిస్థితి నెలకొందని తెలిపారు. విద్యార్థినుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే హాస్టల్‌కు నూతన భవనం మంజూరు చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. సామాజిక సంక్షేమ శాఖ అధికారులు కూడా ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పచ్చని భవిష్యత్తుకు బాటలు వేయాలి

**-చినుకని యువరాజు**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 6:**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని గుడిమల్కాపురం గ్రామ శివారులోని శ్రీ గాయత్రి పాఠశాల ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భారత్ వికాస్ పరిషత్ కొమురంభీమ్ శాఖ కార్యదర్శి చినుకని యువరాజు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగ్యస్వామి కావాలి అని పిలుపునిచ్చారు. మొక్కలు మనకు ప్రాణవాయువు, స్వచ్ఛమైన వాతావరణం, నీడ, వర్షపాతం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తాయని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆయన, ఉపాధ్యాయులతో కలిసి మొక్కను నీరు పోశారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేసి, నాటిన మొక్కలను చెట్లుగా పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి నరేంద్ర కృష్ణ, పాఠశాల ఇంచార్జి ఆనంద్ అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు డా. బాబు జగ్జీవన్ రామ్ (బాబుజీ) వర్ధంతి వేడుకలు



**ములుగు,జులై6(మీడియా టుడే):**
ములుగు జిల్లా వాజేడు మండలంలోని అయ్యవారిపేట గ్రామ పంచాయతీలో ధర్మవరం గ్రామంలో వాజీడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ములకల ప్రశాంత్ ఆధ్వర్యంలో దేశ మాజీ ఉప ప్రధాని,స్వాతంత్ర్య సమరయోధుడు డా. బాబు జగ్జీవన్ రామ్ (బాబుజీ) వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన 40వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ రాజకీయ పార్టీల నాయకులు, దళితసంఘాల ప్రతినిధులు,ప్రజాప్రతినిధులు ఆయన చిత్రపటాలకు,విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి సల్లూరి సతీష్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను,ముఖ్యంగా 1971 యుద్ధంలో ఆయన పోషించిన పాత్రను,అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని తెలిపారు.